




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 03 శనివారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 229
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## అణిచి వేయండి

- మీ వెనుక మేమున్నాం..ప్రధాని మోదీకి చంద్రబాబు భరోసా
- ప్రధాని తీసుకొనే ఏ నిర్ణయానికైనా రాష్ట్రం తరఫున అండగా ఉంటా
- 'మోదీ జీ హమ్ ఆప్ కే సాత్ హై! ఆంధ్రప్రదేశ్ కే పాంచ్ కరోర్ లోగ్ ఆప్ కే సాత్ హై..! పూరా దేశ్ ఆప్ కే సాత్ హై!
- ఉగ్ర దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న ఆవేదన మోదీలో కనిపించిందన్న చంద్రబాబునాయుడు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**
అమరావతి పున:ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రసంగం చేసారు. పహల్గాం దాడి అంశాన్ని ప్రస్తావించారు. పహల్గాం దాడి బాధను తాను మోదీలో చూసానని చెప్పుకొచ్చారు. అమరావతి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తున్న రోజు చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఉగ్రవాదం అణిచివేసేందుకు తీసుకునే ఏ చర్యకైనా ఏపీకి చెందిన అయిదు కోట్ల మంది మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. అమరావతి భవిష్యత్ కు ప్రధాని మోదీ మద్దతు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. హిందీలో చంద్రబాబు అమరావతి పనుల రీ లాంఛ్ సభలో చంద్రబాబు హిందీలో ప్రసంగించారు. గతంలో మోదీతో భేటీ ఆహ్లాదకరంగా ఉండేదని, ఇటీవల అమరావతికి రావాలని పిలవడానికి వెళ్లినప్పుడు ఆయన గంభీరంగా ఉన్నారని తెలిపారు. దానికి కారణం పహల్గామ్ ఉగ్రదాడి అని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటానికి ప్రధాని తీసుకొనే ఏ నిర్ణయానికైనా రాష్ట్రం తరఫున అండగా ఉంటామన్నారు. ఉగ్ర దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న ఆవేదన మోదీలో కనిపించిందన్నారు. మోదీ తీసుకునే ప్రతి చర్యకు మేం మద్దతుగా ఉంటామని చెప్పారు..."మోదీ జీ హమ్ ఆప్ కే సాత్ హై! ఆంధ్రప్రదేశ్ కే పాంచ్ కరోర్ లోగ్ ఆప్ కే సాత్ హై..! పూరా దేశ్ ఆప్ కే సాత్ హై! అంటూ చంద్రబాబు చెప్పుకొచ్చారు. సభికులతో వందేమాతరం అని నినాదాలు ఇప్పించి మోదీకి మద్దతు తెలిపారు. వందేమాతరం నినాదాలతో ముఖ్యమంత్రి స్పీచ్ కు ప్రతిగా స్వయంగా చెయ్యెత్తి వందేమాతరం, భారత్ మాతాకీ జై

## బాబు వల్లే సాధ్యం!

- అమరావతి అభివృద్ధి అంతా చంద్రబాబు చేతుల్లోనే ఉంది..
- భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానం అయినా, పెద్ద ప్రాజెక్టుల్ని నాణ్యంగా చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుంది
- ఎన్టీఆర్ వికసిత ఆంధ్రప్రదేశ్ కల కన్నారు
- తాము ఇప్పుడు దాన్ని సాకారం చేయాల్సి ఉంది
- అమరావతి పునర్నిర్మాణ సభలో ప్రధాని మోదీ

2



**అమరావతి-నవభూమిబ్యూరో**
ఏపీ కలల రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై ప్రశంసల జల్లు కురిపించారు. అమరావతి రాజధాని నిర్మాణం చేయాల్సిన చంద్రబాబు గుర్తించి, ఆయన అనుభవం గురించి ప్రధాని మోడీ గతంలో జరిగిన ఓ ఘటనను గుర్తు చేశారు. అప్పుడు తాను గుజరాత్ సీఎంగా ఉంటే, చంద్రబాబు ఉమ్మడి ఏపీకి ముఖ్య మంత్రిగా ఉన్నారని ప్రధాని మోడీ తెలిపారు. తాను గుజరాత్‌కు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌లో ఐటీ రంగం కోసం తీసుకున్న చర్యల్ని అధ్యయనం చేసే వాడినని ప్రధాని మోడీ ఇవాళ అమరావతి పనుల పునఃప్రారంభం సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వాటిని తాను ఇప్పుడు ఇక్కడ అమల్లో పెడుతున్నట్లు తెలిపారు. నా అనుభవంతో చెబుతున్నా.. భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానం అయినా, పెద్ద ప్రాజెక్టుల్ని నాణ్యంగా చేయాలంటే చంద్రబాబుతోనే అవుతుందని మోడీ ప్రశంసించారు. గతంలో 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి తాను శంఖుస్థాపన చేశానని ప్రధాని మోడీ తెలిపారు. గత పదేళ్లుగా అన్ని విధాలా సహకారం అందించామని, ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం

## తెలంగాణను కేంద్రం ఫాలో అవ్వాలి

- పౌర సమాజం సామాజిక కార్యకర్తలు వివిధ సామాజిక వర్గాల నేతలను ప్రక్రియలో భాగస్వాములు చేశారు
- అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాల సేకరణ
- అందుకే కచ్చితమైన నివేదిక వచ్చింది: డబ్ల్యూసీ

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
ఢిల్లీలో అత్యవసరంగా సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను అభినందించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం చేసిన కులగణన గురించి సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వగా సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మోడల్‌ని ఫాలో కావాలని సూచించింది. పౌర సమాజం సామాజిక కార్యకర్తలు వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియలో భాగస్వాములు చేశారని, అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాలు సేకరించారని సీడబ్ల్యూసీ వివరించింది. తెలంగాణ ప్రభుత్వం

## ఇక దొంగ ఓట్లకు చెక్

- మరణించిన వారి పేర్లతో వేరే వారు దొంగ ఓట్లు వేసే అవకాశానికి చెక్
- ఓటర్ల జాబితాను డైనమిక్‌గా ఉంచే కొత్త విధానానికి రూపకల్పన

2




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తాజా నిర్ణయంతో మరణించిన వారి పేర్లతో వేరే వారు దొంగ ఓట్లు వేసే అవకాశానికి చెక్ పెట్టాలన్నది కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచన. : కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటివరకు అనుసరించిన విధానాలకు భిన్నంగా ఓటర్ల జాబితాను డైనమిక్‌గా ఉంచే కొత్త విధానాన్ని రూపొందించారు. ఇప్పటివరకు ఉన్న విధానాల ప్రకారం మరణించిన ఓటర్లను క్రమపద్ధతిలో తొలగించటం జరిగేది. అందుకు భిన్నంగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. మరణించిన ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు వీలుగా సరికొత్త నిర్ణయాన్ని తీసుకున్నారు ఎవరైనా ఓటరు మరణిస్తే.. వారికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని తమకే నేరుగా వచ్చేలా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా నుంచి మరణ జాబితాను తీసుకొచ్చే విధానానికి శ్రీకారం చుట్టింది. దీంతో..

## రూ.58 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

- అమరావతి పనుల్ని పునఃప్రారంభించిన మోడీ
- రాజధాని, పోలవరానికి సహకరిస్తామని హామీ..!
- వర్చువల్ 18 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన
- అమరావతి కేవలం ఒక నగరం కాదు, ఒక శక్తి
- ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి

2



**అమరావతి-నవభూమిబ్యూరో**
అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని నరేంద్ర మోడీ పునఃప్రారంభించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ఆయన వర్చువల్ 18 ప్రాజెక్టులకు శంస్థాపన చేశారు. ఇందులో పలు మౌలిక సదుపాయాల ప్రాజె క్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా అమరావతితో పాటు ఆంధ్రప్రదేశ్ కు అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అమరావతి రాజధాని పనులు సహా మొత్తం 58 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంఖుస్థాపన చేశారు. ఇందులో 49 వేల కోట్లు రాజధాని అమరావతి పనులకే కేటాయించారు. మరో 8 వేల కోట్ల విలువైన కేంద్ర ప్రాజెక్టులూ ఉన్నాయి. తల్లి దుర్గాభవానీ కొలువైన పుణ్యభూమిపై మిమల్ని కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోడీ తన ప్రసంగం ప్రారంభించారు. అమరావతి పుణ్యభూమిపై నిలబడిన తనకు కేవలం ఒక నగరం కనిపించడం లేదని, ఓ స్వప్నం సాకారమవుతున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓ కొత్త అమరావతి, ఓ కొత్త ఏపీ తనకు కనిపిస్తోందన్నారు. అమరావతి కేవలం కాంక్రీట్ నిర్మాణం కాదని, భారత ఆశల సౌధం కూడా అని మోడీ తెలిపారు. సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు మోడీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ' ఇంద్రలోకపు రాజధాని పేరు అమరావతి అని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని కూడా అమరావతేనన్నారు. ఇది కాకతాళీయం మాత్రమే కాదు స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఆరంభం అన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదు, ఒక శక్తి అని, ఆంధ్రప్రదేశ్ ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ యువకుడి కలల సాకారం చేసే నగరం అవుతుందన్నారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఇండస్ట్రీ వంటివి ఇందులో ఉన్నాయన్నారు. ఈ రంగాల్లో అమరావతి నాయకత్వం వహిస్తుందన్నారు. వీటిని పూర్తి చేయడంలో కేంద్రం రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తుందన్నారు. తాను

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- జోరుగా వడగండ్లు.. తెలంగాణకు అలర్ట్
- నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది
- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షా కోట్, కిస్మత్ పూర్, బండ్లగూడలో వడగండ్లతో వర్షం
- భారీ వర్షంతో రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా.. సాయంత్రం నల్లని మేఘాలు కమ్ముకున్నాయి. ఆ తర్వాత నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. పలు చోట్ల వడగండ్లు కూడా పడటం గమనార్హం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఖైరతాబాద్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, బోరబండ, కూకట్‌పల్లి, మియాపూర్, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, బాచుపల్లి, కొంపల్లి, గాజులరామారం, సూరారం, జీడిమెట్ల, తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షా కోట్, కిస్మత్ పూర్, బండ్లగూడలో వడగండ్లతో వర్షం కురిసింది. మణికొండ, నార్సింగి, పుప్పాలగూడ, హిమాయత్ సాగర్, గండిపేట ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. ' ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్ నుంచి హైటెక్ సిటీ, ఖైరతాబాద్ నుంచి కూకట్ పల్లి, హైటెక్ సిటీ

## నేడో రేపో జగన్ టీం అరెస్టు?

- హైకోర్టు నుంచి లైన్ క్లియర్
- రిమాండ్ రిపోర్టులు ఆధారంగా మరిన్ని అరెస్టులు
- ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తుల తిరస్కరణ
- దాంతో అరెస్టులు తప్పవని అనుమానాలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**
ఏపీ లిక్కర్ స్కాంలో హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ టీం పెట్టుకున్న పిటిషనును హైకోర్టు విచారించింది. అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో గత ప్రభుత్వంలో జగన్ ఓఎస్డీగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, గోవిందప్ప అరెస్టుకు లైన్ క్లియర్ అయినట్లేంది. లిక్కర్ స్కాంలో అరెస్టు అయిన కొందరు నిందితులు తమ పేర్లు చెప్పినందున ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ ముగ్గురు వేర్వేరుగా పిటిషన్ దాఖలు చేశారు. ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డితోపాటు మరికొందరిని అరెస్టు చేసింది. వీరిచ్చిన సమాచారంతో మరికొందరిని అరెస్టు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, నిందితులు తమ పేర్లు చెప్పారని, వారి రిమాండ్ రిపోర్టులు ఆధారంగా తమను అరెస్టు చేసే అవకాశం ఉందని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగిన పలువురు అధికారులు, వైసీపీ నేతలు భయపడుతున్నారు. దీంతో గత

## దగ్గుబాటి సురేశ్‌కు షాక్!

- రామానాయుడు స్టూడియోస్‌పై తేల్చేసిన సుప్రీంకోర్టు..!
- ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు
- స్టూడియో నిర్మాణానికి గత సర్కార్ భూమి కేటాయింపు
- 14 ఎకరాలు ఇతర అవసరాల వినియోగానికి అనుమతి
- భూమి రద్దు చేస్తామంటూ కూటమి ప్రభుత్వం నోటీసులు
- దీనిపై సుప్రీంకు వెళ్లి భంగపడిన సురేశ్ ప్రొడక్షన్స్



**విశాఖపట్నం-నవభూమిబ్యూరో**
ప్రముఖ సినీ నిర్మాత, సురేశ్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేశ్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖలో రామానాయుడు స్టూడియోస్ ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి భూములు తీసుకుని వాటిలో కొంత భాగం ఇతర అవసరాలకు వాడుకున్న వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంతో సాగుతున్న పోరులో సురేశ్ ప్రొడక్షన్స్‌కు షాక్ తప్పలేదు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. విశాఖలోని రామానాయుడు స్టూడియోస్‌కు గతంలో కేటాయించిన భూముల్లో 14 ఎకరాల మేర ఇతర అవసరాలకు వాడుకునేందుకు గత వైసీపీ సర్కార్ అనుమతి ఇచ్చింది. అయితే దీన్ని గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు ఇచ్చింది. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేశ్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం సురేశ్ ప్రొడక్షన్స్ కు విశాఖ రామానాయుడు స్టూడియోస్ భూముల వాడకం విషయంలో జారీ చేసిన నోటీసుల్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణ జరిపింది. సుప్రీంకోర్టులోని జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఈ

## విజయ్ దేవరకొండపై దేశ ద్రోహం కేసు..?

- పహల్గాం ఉగ్రదాడిపైనే అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయ్
- విజయ్ వ్యాఖ్యలను ఖండించిన గిరిజన సంఘాలు
- న్యాయవాది లాల్ చౌహాన్ పోలీసులకు ఫిర్యాదు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**
రౌడీ హీరో విజయ్ దేవరకొండ మరోసారి తన నోటి దురుసుతో ఇబ్బందుల్లో పడ్డారు. ఇప్పటికే చాలాసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి విమర్శలు కొనితెచ్చుకున్న విజయ్ దేవరకొండ మరోసారి అలాంటి కామెంట్స్ చేసి కష్టాల్లో పడ్డారు. ఏకంగా పహల్గాం ఉగ్రదాడిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. విజయ్ దేవరకొండ పహల్గాం ఉగ్రదాడిపై చేసిన వ్యాఖ్యలు తాజాగా వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలను గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు హైదరాబాద్ లోని న్యాయవాది లాల్ చౌహాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయనపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలన్నారు.

## బీజేపీలోకి శశి?

**మోదీతో శశిథరూర్.. కాంగ్రెస్‌లో ప్రకంపనలు?**

2

**తిరువనంతపురం-నవభూమిబ్యూరో**
స్థానిక పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిథరూర్ పాల్గొనడం, ఆ సందర్భంగా ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన పలు రాజకీయ సమీకరణాలకు దారితీసింది. ముఖ్యంగా తిరువనంతపురం సమీపంలో రూ. 8,900 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన ప్రతిష్ఠాత్మక విఝింజమ్ అంతర్జాతీయ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ కీలక కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిథరూర్ పాల్గొనడం, ఆ సందర్భంగా ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. విఝింజమ్ పోర్టు ప్రారంభోత్సవం




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




# గొర్రెల స్కామ్.. దళారి మొయినుద్దీన్ అరెస్ట్..

**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు ఎల్‌వోసీ జారీ చేశారు. మొయినుద్దీన్ కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరి పాస్ పోర్టును అధికారులు ఇన్పౌండ్ చేశారు. ఈ క్రమంలోనే మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.
ప్రధాని మోదీకి మనఃపూర్వకంగా స్వాగతం.
గొర్రెల స్కామ్‌లో కేసు నమోదు అయినప్పటి నుండి మొయినుద్దీన్ ఆయన కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరూ పరరీలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మొయినుద్దీన్ హైదరాబాద్ చేరుకోగానే ఇమ్మిగ్రేషన్ సహకారంతో శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే అదుపులోకి తీసుకున్నారు. గొర్రెల స్కీమును స్కాముగా మర్చి రూ. 1200 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఇప్పటి వరకు గొర్రెల స్కాములో 17 మందిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్, గొర్రెల మేకల పెంపకం సమైక్య మాజీ ఎండీ రామచందర్ నాయక్, పలువురు వెటర్నరీ అధికారులు అరెస్ట్ అయ్యారు. లోలోన ది లైవ్ కంపెని పేరుతో దళారి వ్యాపారానికి మొయినుద్దీన్ అతని కుమారుడు ఈక్రముద్దీన్ తెరలేపారు.



## 13న జరగాల్సిన బీసీఏ పరీక్షలు వాయిదా

**హైదరాబాద్-నవభూమి:** ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 13న నిర్వహించాల్సిన బీసీఏ రెండు, నాలుగో సెమిస్టర్ మెయిన్ పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున పాలీసెట్ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈనెల 29న నిర్వహిస్తామని ప్రకటించారు. పరీక్షా కేంద్రం, సమయంలలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు.

## ఓయూ పరిధిలో వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**హైదరాబాద్-నవభూమి:**ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (ఎండీహెచ్ఎం) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్ లాగ్, ఇంప్రూవ్మెంట్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి, బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ లో బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 15వ తేదీ నుంచి, దూరవిద్య ద్వారా అందించే ఎంసీఏ, పీజీడీసీఏ, అడ్వాన్స్డ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీన పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## దోస్త్ షెడ్యూల్ విడుదల.. రేపట్నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రంలోని అన్ని యూనివ ర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం దోస్త్ షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రూ. 200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. మే 29న ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్‌మెంట్ జరగనుంది. ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు మే 30 నుంచి జూన్ 6వ తేదీలోపు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సెకండ్ ఫేజ్ దరఖాస్తుల ప్రక్రియ మే 30 నుంచి జూన్ 8 వరకు కొనసాగనుంది. సెకండ్ ఫేజ్‌లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వారు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 13న రెండో దశ సీట్లు కేటాయించనున్నారు. జూన్ 13 నుంచి 18వ తేదీ లోపు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. థర్డ్ ఫేజ్ దరఖాస్తుల ప్రక్రియ జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు కొనసాగనుంది. రిజిస్ట్రేషన్‌కు రూ. 400 చెల్లించాలి. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. జూన్ 23న సీట్ల కేటాయింపు జరగనుంది. జూన్ 23 నుంచి 28 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం కల్పించారు. జూన్ 30 నుంచి డిగ్రీ ఫస్టియర్ తరగతులు ప్రారంభం కానున్నాయి.

## బయ్యారంలో వర్ష బీభత్సం.. తడిసిన ధాన్యం, తీవ్రంగా నష్టపోయిన రైతులు

**బయ్యారం-నవభూమి:**ఈదురు గాలులతో కూడిన వర్షం బయ్యారంలో శుక్రవారం తెల్లవారుజామున బీభత్సాన్ని సృష్టించింది. రెండు గంటల పాటు ఈదురు గాలులు, రాళ్లతో కురిసిన వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. గాలుల కారణంగా మండలంలోని కొత్తపేట, బయ్యారం, బాలాజీ పేట, వెంకట్రాంపురం, జగ్గు తండా, బంజర తండా, నామలపాడు, నర్సాతండా ఉప్పలపాడు, మిర్యాల పెంట కంబాలపల్లి, కాచనపల్లివంటి గ్రామాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. పలు గ్రామాల్లో ఇండ్లపై కప్పులు , రేకులు గాలికి కొట్టుకుపోయాయి. ఇల్లందు- మహబూబాబాద్ జాతీయ రహదారి బయ్యారం శివారులో చెట్టు రహదారిపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొత్తపేట, ఉప్పలపాడు, బయ్యారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే నష్టపోయామని రైతులు వాపోయారు. ధాన్యం భద్రపరచుకునేందుకు పట్టాలు కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. విపరీతమైన గాలి కారణంగా మామిడికాయలు రాలిపోవడంతో కౌలు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రంగాపురం ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న 150 ఏళ్ల మర్రి వృక్షం వేర్లతో సహా కూలిపోగా, బయ్యారంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న పురాతన మర్రిచెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. పలుచోట్ల స్తంభాలు, వైర్లు విరిగిపోవడంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. విద్యుత్ పునరుద్ధరణకు ట్రాన్స్‌కో సిబ్బంది మరమ్మతులు ప్రారంభించారు. వర్షం కారణంగా జరిగిన నష్టాన్ని తహసిల్దార్ విజయ, సీఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి పర్యవేక్షించారు.

## ఫిల్మ్ నగర్‌లో భూ ఆక్రమణలు.. కలెక్టర్‌కు ఫిర్యాదు



**హైదరాబాద్-నవభూమి:** షేక్‌పేట్ మండలం ఫిల్మ్‌నగర్‌లో భూ ఆక్రమణలపై హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఇవాళ(శుక్రవారం) ఫిర్యాదు అందింది. దీన్ దయాళ్ నగర్‌లోని 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఫిర్యాదు చేశారు. పలుమార్లు అధికారులను కంపౌండ్ వాల్ నిర్మాణం కోసం కోరినప్పటికీ స్పందించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని చింతల రామచంద్రారెడ్డి కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. ఆక్రమణలు నివారించేందుకు జీహెచ్ఎంసీ ల్యాండ్స్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అనుదీప్ సూచించారు. అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ అనుదీప్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణకు రూ.1500 కోట్ల ప్రాజెక్ట్.. నిరుద్యోగులకు భారీగా కొలువులు..



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణీ యమైన గమ్యస్థానంగా వేగంగా ఎదుగుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరంలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. మరికొన్ని సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతుండగా.. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న కొన్ని సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ రోబోటిక్స్ సంస్థ హెచ్‌సీ రోబోటిక్స్ తన కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమైంది. సెంటిలియన్ నెట్‌వర్క్‌కు చెందిన ఈ సంస్థ, రాష్ట్రంలో అదనంగా రూ. 500 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు.. ఇటీవల మరో మల్టీనేషనల్ కంపెనీ హైదరాబాద్‌లో రూ.227 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఆటోమేషన్ పరికరాలను తయారు చేసే జపాన్ దేశానికి చెందిన కంపెనీ ఇంట్రాలాజిస్టిక్స్ ఇండియా తమ ఉత్పత్తి కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. తాజాగా తెలంగాణ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. దేశానికే ఆదర్శంగా నిలిచేందుకు సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా.. బయోగ్యాస్ ఉత్పత్తి రంగానికి ఊతమిచ్చేందుకు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా విప్లవాత్మకమైన సాంకేతికతను పరిచయం చేస్తూ.. ఏకంగా రూ. 1,500 కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయి. ఈ మేరకు బయోవెస్ట్ హోల్డింగ్స్, స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ మరియు ఏకోమాక్స్ ఎనర్జీ సంస్థలు బయోగ్యాస్ రంగంలో ఒక నూతన శకానికి నాంది పలికేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపాయి. ఈ ఇండో-దక్షిణాఫ్రికా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ఒప్పందంలో భాగంగా.. దక్షిణాఫ్రికాకు చెందిన స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ తమ అత్యాధునిక బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను తెలంగాణకు చెందిన బయోవెస్ట్‌కు అందిస్తుంది. బయోవెస్ట్ తమ ప్రత్యేకమైన హర్బా మాడ్యులర్ డైజెషన్ టెక్నాలజీని స్పెచ్‌టెక్‌కు లైసెన్స్ ద్వారా అందిస్తుంది. ఈ హర్బా సాంకేతికత సాధారణ పద్ధతుల కంటే మూడు రెట్లు అధికంగా బయో మీథేన్‌ను ఉత్పత్తి చేస్తుంది. అంతేకాకుండా.. ఈ సాంకేతికతను హైదరాబాద్‌లో ఉత్పత్తి చేసేందుకు కూడా బయోవెస్ట్ అనుమతులు మంజూరు చేయనుంది. ఈ సందర్భంగా ఏకోమాక్స్ ఎనర్జీ సీఈఓ, ఎండీ ఎం. రిత్విక్ రావు మాట్లాడుతూ.. తెలంగాణను హరిత శక్తి కేంద్రంగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బయోగ్యాస్ ఆధారిత ఇంధన అవసరాల్లో స్వయం సమృద్ధి సాధించడంతో పాటు, వేలాది ఉద్యోగాలను సృష్టించి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించడమే తమ సంస్థల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం యూరోప్ దేశాల నుండి గ్రీన్ ఫండ్స్.. డెవలప్‌మెంట్ బ్యాంకులనుండి పెట్టుబడులను సమీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ భాగస్వామ్యంపై దక్షిణాఫ్రికా రాయబారి హెచ్.ఈ. గిడియన్ స్పందించారు. ఇది కేవలం ఒక వ్యాపార ఒప్పందం మాత్రమే కాదని.. రెండు దేశాల ఉమ్మడి ఆవిష్కరణల ద్వారా బలమైన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకున్న ఒక ధైర్యవంతమైన చర్య అని ఆయన అభివర్ణించారు. హర్బా కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాదని.. ఇది ఒక దృఢ సంకల్పానికి నిదర్శనమని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య టెక్నాలజీ సహకారానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైష్ణవి నీ పట్టుదలకు హ్యాట్సాఫ్.. ఒకేసారి 5 బ్యాంకు కొలువులు



**హైదరాబాద్-నవభూమి:**నేటి కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే మాటలు కాదు. అందునా బ్యాంక్ జాబ్ కొట్టడం అంత తేలిక కాదు. ఎందుకంటే.. ప్రస్తుత కాలంలో.. బ్యాంకు పరీక్షలు.. దాదాపు యూపీఎస్సీ ఎగ్జామ్స్ అంత కఠినంగా ఉంటున్నాయి. రెండుమూడేళ్ల పాటు పూర్తి ఏకాగ్రతతో చదివితే తప్ప బ్యాంకు పరీక్షల్లో విజయం సాధించడం కష్టం. కానీ కొందరు మాత్రం.. కృషి, పట్టువదలని దీక్షలతో కసిగా చదివి.. ఒకే సారి ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవుతున్నారు. ఈ కోవకు చెందిన యువతి గురించే ఇప్పుడు మనం చెప్పుకోబోతున్నాం. ఒక్క బ్యాంక్ జాబ్ సాధించడం కోసమే ఏళ్లకు ఏళ్లు కష్టపడి చదువుతుంటే.. ఈ యువతి మాత్రం.. ఒకేసారి ఏకంగా 5 బ్యాంకు కొలువులు సాధించి.. ఔరా అనిపించింది. ఆమె సాధించిన విజయాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఆమె సంకల్పానికి హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఇంతకు ఆ యువతి ఎవరు.. ఆమె నేపథ్యం ఏంటి అనే వివరాలు మీ కోసం..ఎంతటి దుర్లభమైన లక్ష్యం అయినా సరే.. ఏకాగ్రతతో కష్టపడితే విజయం సొంతమవుతుందని నిరూపించింది జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టే వైష్ణవి. కలలు కనడం కాదు.. వాటిని సాకారం చేసుకోవాలంటే ప్రణాళిక ముఖ్యమని.. సమయం వృథా చేయకుండా చదివితే మొదటి ప్రయత్నంలోనే బ్యాంకు జాబ్ సాధించవచ్చని నిరూపించింది. ఇటీవలే కొండగట్టు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన వైష్ణవి.. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా...బ్యాంకింగ్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడం కోసం కోచింగ్ తీసుకుంది. కష్టపడి చదివి.. ఒకేసారి 5 బ్యాంకు కొలువులు సాధించింది. రీజినల్ రూరల్ బ్యాంక్(ఆర్ఆర్‌బీ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్) సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 5 పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధించింది వైష్ణవి. ఏప్రిల్ రెండో వారంలో వెలువడిన ఫలితాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడాలో స్పెషల్ ఆఫీసర్, కెనరా బ్యాంక్‌లో క్లర్క్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో క్లర్క్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబేషనరీ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యింది. ప్రస్తుతం వైష్ణవి ఆర్మూరులో యూనియన్ బ్యాంక్‌లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరింది. ఇక వైష్ణవి వ్యక్తిగత వివరాల విషయానికి వస్తే.. పదో తరగతి వరకు జగిత్యాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివిన వైష్ణవి.. ఇంటర్‌మీడియట్ కూడా జగిత్యాలలోని ఓ ప్రైవేటు కాలేజీలో పూర్తి చేసింది. ఆ తర్వాత కొండగట్టు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. చిన్న వయసులోనే.. వైష్ణవి 5 బ్యాంకు కొలువులు సాధించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తన ప్రయాణంలో.. తల్లిదండ్రులు విజయలక్ష్మి, వీరేశం ప్రోత్సాహం మరవలేనిదని వైష్ణవి చెబుతోంది. ఇక గతంలో మంచిర్యాలకు చెందిన ఓ యువకుడు 7 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలిచాడు.

# రూ.58 వేల కోట్ల ప్రాజెక్టులకు

**(1వపేజీ తరువాయి)**గుజరాత్‌కు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు చంద్రబాబు హైదరాబాద్ లో ఐటీ రంగం కోసం తీసుకున్న చర్యల్ని అధ్యయనం చేసే వాడినని మోడీ తెలిపారు. వాటిని తాను ఇప్పుడు ఇక్కడ అమల్లో పెడుతున్నట్లు తెలిపారు. నా అనుభవంతో చెబుతున్నా.. భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానం అయినా, పెద్ద ప్రాజెక్టుల్ని నాణ్యంగా చేయాలంటే చంద్రబాబుతోనే అవుతుందని మోడీ ప్రశంసించారు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి తాను శంఖుస్థాపన చేశానని, గత పదేళ్లుగా అన్ని విధాలా సహకారం అందించామని, ఇప్పుడు చంద్రబాబు న్నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక అసెంబ్లీ, హైకోర్టు వంటి నిర్మాణాలకు కూడా కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ఎన్టీఆర్ వికసిత ఆంధ్రప్రదేశ్ కల కన్నారని, తాము ఇప్పుడు దాన్ని సాకారం చేయాల్సి ఉందన్నారు. ఇది మనం చేయాలి, మనమే చేయాలి బ్రదర్ పవన్ కళ్యాణ్ అన్నారు. %=వషీఎవఅవవ ఖీశీ౯శీబ% " అమరావతి సభకు జగన్-కీలక మంత్రాంగం, నిర్ణయం వెనుక..!? " గత పదేళ్లుగా సోషల్, డిజిటల్ మౌలిక సౌకర్యాలపై దేశం దృష్టిసారించిందని, ఇప్పుడు రోడ్డు, రైలు ప్రాజెక్టులకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఏపీలో కనెక్టివిటీ విషయంలో కొత్త అధ్యాయం లిఖిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలతో కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. దీని వల్ల యువత, రైతులు, పర్యాటకులు అందరికీ ఉపయోగం ఉంటుందన్నారు. రేణిగుంట-నాయుడుపేట హైవేతో తిరుమల దర్శనం కూడా వేగంగా చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందిన దేశాలన్నీ రైల్వేపై ఎక్కువగా ఫోకస్ చేశాయన్నారు. ఏపీలోని రైల్వేల అభివృద్ధిపై కేంద్రం దృష్టిపెట్టిందన్నారు. 2009-14 వరకూ ఉమ్మడి ఏపీకి 900 కోట్లు కూడా బడ్జెట్ లేదని, ఇప్పుడు ఏపీకి 9 వేల కోట్లు బడ్జెట్ కేటాయించామన్నారు. గతంలో కంటే ఇది 10 రెట్లు ఎక్కువన్నారు. ఏపీలో 100 శాతం రైల్వేల విద్యుదీకరణ పూర్తయిందన్నారు. 8 కొత్త వందేభారత్ రైళ్లు ఇక్కడ పరుగులు తీస్తున్నాయన్నారు. 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సౌకర్యాల కోసం చేస్తున్న కృషి వల్ల ఎన్నో రంగాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. సివిల్, రవాణా సహా పలు రంగాలపై దీని ప్రభావం ఉంటుందన్నారు. దీని వల్ల ఏపీలో వేలాది మంది యువతకు ప్రయోజనం కలుగుతుందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం పేదలు, మహిళలు, రైతులు, యువకుల వల్లే అవుతుందని తాను ఎర్రకోట నుంచే చెప్పానన్నారు. ఎన్డీయే విధానాల్లో కూడా ఈ నాలుగు స్తంభాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

# బీజేపీలోకి శశి?

**(1వపేజీ తరువాయి)**వేదికపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీతో పాటు శశిథరూర్ కూడా ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాని మోదీ, శశిథరూర్ ఉనికిని ప్రస్తావిస్తూ చేసిన చమత్కార వ్యాఖ్యలు సభికులను, రాజకీయ పరిశీలకులను ఆకట్టుకున్నాయి. "ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయింది" అని మోదీ అన్నారు. ఈ వ్యాఖ్యలు పరోక్షంగా కాంగ్రెస్ అధిష్టానాన్ని ఉద్దేశించినవేనని, థరూర్‌పై వారి అసంతృప్తిని సూచిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుం% - రిటైర్మెంట్‌పై విరాట్ కోహ్లీ కీలక ప్రకటన పోర్టు ప్రారంభోత్సవానికి ముందురోజు కేరళకు చేరుకున్న ప్రధానిని తిరువనంతపురం విమానాశ్రయంలో థరూర్ స్వయంగా వెళ్లి స్వాగతించడం కూడా విశేషం. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా థరూర్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేస్తూ, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ సమయానికి చేరుకోగలిగానని, తన నియోజకవర్గానికి వచ్చిన ప్రధానికి సాదరంగా స్వాగతం పలికినట్లు పేర్కొన్నారు. గత కొంతకాలంగా శశిథరూర్ కాంగ్రెస్ అధినాయకత్వంతో సఖ్యతగా లేరని, పార్టీలో ఆయన పాత్రపై అసంతృప్తితో ఉన్నారని పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో ఆయన సొంత పార్టీపై బహిరంగంగా విమర్శలు చేయడం, కొందరు కేంద్ర మంత్రులతో సన్నిహితంగా మెలగడం, సెల్ఫీలు దిగడం వంటివి ఆయన పార్టీ మారతారనే ప్రచారానికి ఆజ్యం పోశాయి. %ూశ్రీంశీ =ఖుం% - బాబుపై మోదీ ప్రశంసల జల్లులు... 'పవన్ జీ'కి బిగ్ టాస్క్! అలాగే, భారత విదేశాంగ విధానంపై ఆయన చేసిన కొన్ని ప్రశంసాత్మక వ్యాఖ్యలు కూడా పార్టీలో కొందరికి నచ్చలేదని టాక్. ఇలాంటి నేపథ్యంలో, ప్రధాని మోదీతో కలిసి వేదిక పంచుకోవడం, మోదీ ఆయన ఉనికిని ప్రస్తావించడం రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. విఝింజమ్ పోర్టు ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ ప్రాజెక్ట్ కేరళ ఆర్థిక స్థిరత్వానికి బలం చేకూరుస్తుందని ప్రధాని మోదీ అన్నారు. అంతర్జాతీయ వాణిజ్యం.. షిప్పింగ్ రంగంలో భారతదేశం యొక్క పాత్రను ఈ పోర్ట్ గణనీయంగా మార్చగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంమీద, విఝింజమ్ పోర్టు ప్రారంభోత్సవం కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాకుండా, శశిథరూర్ , కాంగ్రెస్ పార్టీ మధ్య సంబంధాలపై నెలకొన్న సందేహాలను, ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలను మరోసారి తెరపైకి తెచ్చి, రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అంతర్గత సమీకరణాలకు దారితీస్తాయో వేచి చూడాలి.

## తెలంగాణను కేంద్రం ఫాలో అవ్వాలి

**(1వపేజీ తరువాయి)**అనుసరించిన పద్ధతిని కేంద్రం ఫాలో అవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గట్టిగా కోరుతోంది.
ఈ నేపథ్యంలోనే పెహల్గాం ఉగ్రదాడి మృతులకు సీడబ్ల్యూసీ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాల బాధ.. మొత్తం దేశం బాధ అని తెలిపింది. ఉగ్రదాడికి దేశం మొత్తం జవాబుదారీతనం అని, న్యాయం కోసం ఎదురు చూస్తోందని తెలిపింది. ఇది రాజకీయాలకు సమయం కాదని, పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పడానికి ఉగ్రవాదాన్ని నిర్ణయాత్మకంగా అరికట్టడానికి ఒక దేశంగా మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించాల్సిన సమయం అని వివరించింది.
ఉగ్ర దాడికి సూత్రధారులు, నేరస్థులు పూర్తి పరిణామాలను ఎదుర్కోవాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌ను ఒంటరిగా చేసి శిక్షించడానికి భారత ప్రభుత్వం దృఢంగా, వ్యూహాత్మక స్పష్టతతో అంతర్జాతీయ సమన్వయంతో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతోంది. బాధితుల కుటుంబాలకు నిరంతర నైతిక, సంస్థాగత మద్దతు ఇవ్వాలని కూడా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. బాధిత కుటుంబాలకు పరిహారం మాత్రమే కాకుండా..దీర్ఘకాలిక పునరావాసం, మానసిక మద్దతు కల్పించాలని డిమాండ్ చేసింది. భద్రత నిఘాలో తీవ్రమైన లోపాలకు కాలపరిమితితో కూడిన జవాబుదారీతనం ఉండాలని కూడా సీడబ్ల్యూసీ సూచించింది.

## బాబు వల్లే సాధ్యం!

**(1వపేజీ తరువాయి)**ఏర్పడ్డాక అసెంబ్లీ, హైకోర్టు వంటి నిర్మాణాలకు కూడా కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ఎన్టీఆర్ వికసిత ఆంధ్రప్రదేశ్ కల కన్నారని, తాము ఇప్పుడు దాన్ని సాకారం చేయాల్సి ఉందన్నారు. ఇది మనం చేయాలి, మనమే చేయాలి బ్రదర్ పవన్ కళ్యాణ్ అన్నారు.

## దగ్గుబాటి సురేశ్‌కు షాక్!

**(1వపేజీ తరువాయి)**కేసులో మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై సంబంధిత కోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. దీంతో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు సురేశ్ ప్రొడక్షన్స్ అనుమతి కోరింది. సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంతో ఈ పిటిషన్ ను సురేశ్ ప్రొడక్షన్స్ వెనక్కి తీసుకుంది. రామనాయుడు స్టూడియోస్ కు గతంలో కేటాయించిన భూముల్లో ఇతర అవసరాలకు వాడుతున్న భూముల్ని రద్దు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు వివరణ ఇవ్వాలని సురేశ్ ప్రొడక్షన్స్ కు నోటీసులు కూడా ఇచ్చింది.. ఇప్పుడు దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఏం చేయబోతోందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## జగన్ టీం అరెస్టు?

**(1వపేజీ తరువాయి)**ప్రభుత్వంలో ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డి, అప్పటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి అరెస్టు చేసే అంశమై ఆందోళన చెందుతున్నారు. ఈ ఇద్దరితోపాటు మద్యం స్కాంలో పాత్రధారిగా అనుమానిస్తున్న బాలాజీ గోవిందప్ప సైతం ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వ అభిప్రాయం చెప్పాల్సిందిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను కోరింది. సిట్ అధికారులతో పిటిషన్ దాఖలు చేస్తామని పీపీ చెప్పడంతో పిటిషనర్లకు ఇప్పటికిప్పుడు బెయిల్ ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయం తర్వాతే బెయిల్‌పై నిర్ణయం వెలువరిస్తామని చెప్పింది. విచారణను మే 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, హైకోర్టు నిర్ణయంతో జగన్ టీంలో కీలక అధికారులుగా పనిచేసిన క్రిష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## విజయ్ దేవరకొండపై దేశ ద్రోహం కేసు..?

**(1వపేజీ తరువాయి)**పహల్గాం ఉగ్రదాడిపై విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. గిరిజనులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆయనపై గిరిజన సంఘాలు తీవ్రమైన ఆరోపనలు చేస్తున్నాయి. కోలీవుడ్ ప్రముఖ నటుడు సూర్య నటించిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో విజయ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్ర దాడి వందల సంవత్సరాల క్రితం గిరిజన వర్గాల మధ్య జరిగిన ఘర్షణలను పోలి ఉన్నాయి. అసలు 500 సంవత్సరాల క్రితం గిరిజనులు కొట్టుకున్నట్లు, వీళ్లు (ఉగ్రవాదులు) బుద్ధి లేకుండా, కామన్ సెన్స్ లేకుండా పనులు చేస్తున్నారు అని విజయ్ దేవరకొండ అన్నారు. తాను ఖుషి సినిమా షూటింగ్ సమయంలో పహల్గాం సందర్శించానని అన్నాడు.
ఇక విజయ్ వ్యాఖ్యలు తమను కించపరిచేలా ఉన్నాయని.. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇక చౌహాన్ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.
ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్న చిత్రం కింగ్ డమ్. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ సరసన యంగ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.

## హరిరామ్‌ను కస్టడీకి తీసుకున్న ఏసీబీ

**హైదరాబాద్-నవభూమి:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసు లో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.
కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు.



## ఐదేళ్లలో 119 మంది వైద్య విద్యార్థుల ఆత్మహత్య.. 1,116 మంది డ్రాపవుట్



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 119 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరిలో 64 మంది ఎంబీబీఎస్ అండర్ గ్రాడ్యుయేట్లు, 55 మంది పీజీ మెడికల్ విద్యార్థులు. అలాగే గత ఐదేళ్లలో 1,116 మంది వైద్య విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలేశారు. వీరిలో 160 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 956 మంది పీజీ విద్యార్థులు. యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ (యూడీఎఫ్) నుంచి సమాచార హక్కు (ఆర్టీఐ) ద్వారా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఈ సమాచారాన్ని సేకరించింది. యువ వైద్య విద్యార్థుల ఆత్మహత్యలు, వైద్య విద్యను మధ్యలోనే వదిలేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.కాగా, 2018 నుంచి 2022 వరకు 64 మంది ఎంబీబీఎస్, 58 మంది పీజీ విద్యార్థులు సూసైడ్ చేసుకున్నట్లు గత ఆర్టీఐ డాటా ద్వారా వెల్లడైంది. అలాగే 2020-2022 మధ్య 531 వైద్య కాలేజీల్లో సుమారు 68 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎన్ఎంసీ గతంలో నివేదించింది.మరోవైపు యువ వైద్యులపై విద్య, పరీక్షల ఒత్తిడి, తగినంత విశ్రాంతి లేకపోవడం, ప్రతికూల పని వాతావరణం, పని భారం, ఎక్కువ అంచనాలు, తీవ్రమైన మానసిక ఒత్తిడి వంటివి ఆత్మహత్యలు, డ్రాపవుట్‌కు ప్రధాన కారణంగా తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో పని గంటలు తగ్గించడం, వైద్య విద్యార్థులను పర్యవేక్షించడం, కౌన్సెలింగ్ ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని సీనియర్ వైద్యులు సూచించారు.

## మహిళా మంత్రికి అసభ్యకరమైన మెసేజ్‌లు, కాల్స్.. వేధింపులకు పాల్పడింది ఎవరంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:**మహిళలను వేధించే ఆకతాయిల పట్ల పోలీసులు కఠిన వైఖరి అనుసరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని చర్యలు చేపట్టినా కొందరు మాత్రం మారడం లేదు. మహిళలపై వేధింపులు, దాడులకు సంబంధించి అనేక కఠిన చట్టాలు తీసుకువచ్చినా.. అలాంటి వైఖరి అనుసరిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహిళలకు అసభ్యకరమైన సందేశాలు పంపించడం.. అశ్లీల ఫోటోలు, వీడియోలు పంపించి వేధింపులకు పాల్పడిన వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చినా మార్పు రావడం లేదు. తాజాగా ఓ వ్యక్తి ఏకంగా మహిళా మంత్రికే అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు, మెసేజ్‌లు చేసి విసిగించాడు. నిత్యం అలాగే చేయడంతో తీవ్రంగా విసిగిపోయిన ఆ మహిళా మంత్రి ఎట్టకేలకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఆ నిందితుడిని పట్టుకుని అరెస్ట్ చేశారు.మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నాయకురాలి పంకజ ముండేకు జరిగిన ఈ ఘటన ఇప్పుడు ఆ రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అసభ్యకరమైన ఫోన్ కాల్స్ చేసి, అనుచిత సందేశాలు పంపుతున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. ముంబైలోని నారిమన్ పాయింట్‌లోని మహారాష్ట్ర బీజేపీ కార్యాలయంలో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ భమ్రే (26) అనే వ్యక్తి.. ఇలా ఒక వ్యక్తి మంత్రి పంకజ ముండేకు మెసేజ్, కాల్స్ చేస్తున్నాడని నోడల్ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పంకజ ముండేకు తెలియని వ్యక్తి అసభ్య పదజాలంతో ఫోన్ చేస్తున్నాడని.. మంత్రి తెలియజేశారని బీజేపీ రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ గాడే.. ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయమని భమ్రేకు గాడే సూచించారు.
దీని ఆధారంగా నిఖిల్ భమ్రే ముంబై నోడల్ సైబర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా.. అతని వాంగ్మూలం ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 78, 79తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఫోన్ కాల్స్ కోసం ఉపయోగించిన మొబైల్ నంబర్ ఆధారంగా నిందితుడి ఆచూకీని గుర్తించినట్లు సైబర్ పోలీసులు తెలిపారు. నిందితుడు పూణేలోని భోసారిలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి స్థానిక పోలీసుల సహాయంతో అతడిని అరెస్ట్ చేశారు. బీడ్ జిల్లాలోని పర్లికి చెందిన అమోల్ కాలే (25) ఇదంతా చేశాడని గుర్తించిన పోలీసులు.. పూణేలో అరెస్ట్ చేశారు. అమోల్ కాలే.. ఒక స్టూడెంట్ అని.. అతడు ఇలా ప్రవర్తించడానికి గల కారణం ఏంటి అనేది ఇంకా దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న మహిళపైకి దూసుకెళ్లిన కారు..



**కేరళ-నవభూమి :**కేరళలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తన కుమారుడితో కలిసి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో సదరు మహిళకు తీవ్రంగా గాయాలయ్యాయి.వివరాల్లోకి వెళితే.. మలప్పురం జిల్లాలోని కొట్టక్కల్ ప్రాంతంలో గత నెల 26న ఈ ఘటన చోటు చేసుకుంది. స్వాగతమాడు గ్రామానికి చెందిన 33 ఏండ్ల బదారియా అనే మహిళ ఓ చిన్నారితో కలిసి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తోంది. అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు మహిళను ఢీ కొట్టింది. అదే వేగంతో కారు ముందుకు దూసుకెళ్లింది.దీంతో మహిళ మూడు మీటర్ల మేర గాల్లో ఎగిరి ఓ గోడను తాకి రోడ్డుపై పడిపోయింది. అయితే, అదృష్టవశాత్తూ మహిళ పక్కన ఉన్న చిన్నారి తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఈ ఘటనలో మహిళ తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు వెంటనే స్పందించి ఆమెను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాధితురాలికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి.

## రోజులో 12 గంటలు పబ్‌జీ ఆడిన యువకుడు.. పాక్షిక పక్షవాతంతో ఆసుపత్రిపాలు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఒక యువకుడు రోజులో 12 గంటలపాటు మొబైల్ ఫోన్‌లో వీడియో గేమ్స్ ఆడాడు. ఒంటరిగా గదికే పరిమితమైన అతడు పబ్‌జీ గేమ్‌కు బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురయ్యాడు. పాక్షిక పక్షవాతం రావడంతో ఆసుపత్రి పాలయ్యాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. నడవలేక, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది పడుతున్న బాలుడ్ని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు.కాగా, మొబైల్ గేమ్స్‌కు బానిసైన ఆ యువకుడు స్కూల్‌కు వెళ్లకుండా ఏడాదిగా ఒంటరిగా రూమ్‌లో ఉంటున్నాడని డాక్టర్లు తెలుసుకున్నారు. రోజులో 12 గంటలపాటు అతడు పబ్‌జీ ఆడుతున్నట్లు తెలిసి షాక్ అయ్యారు. పాక్షికంగా పక్షవాతం వచ్చిన ఆ బాలుడికి అధునాతన నావిగేషన్ టెక్నాలజీతో స్పైన్‌కు సర్జరీ చేసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతమైందని, రోగి బాగా స్పందించాడని డాక్టర్లు వెల్లడించారు.మరోవైపు మితిమీరిన మొబైల్ గేమింగ్ వల్ల కైఫో-స్కోలియోటిక్ వెన్నెముక వైకల్యానికి ఆ బాలుడు గురయ్యాడని ఇండియన్ స్పైనల్ ఇంజూరీస్ సెంటర్ (ఐఎస్ఐసీ) తెలిపింది. వెన్నెముక వైకల్యంతోపాటు మానసిక, సామాజిక ప్రభావం వంటి పలు సవాళ్లతో కూడిన కేసుగా పేర్కొంది.

## కెమికల్ ఫ్యాక్టరీలో ఎగిపడుతున్న అగ్ని కీలలు..

**న్యూఢిల్లీ-నవభూమి:**వేసవి కావడంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయి. తాజాగా గుజరాత్ లోని అహ్మదాబాద్ నగరంలో గల వత్వా GIDC లోని ఓ కెమికల్ ఫ్యాక్టరీ లో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు.ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. భారీగా అగ్ని కీలలు ఎగిసిపడుతుండటంతో మంటలను ఆర్పడం కష్టంగా కొంత కష్టతరంగా మారింది. విద్యుత్ షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## నాకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి.. ఏం చేయాలి..? : సీఎం సిద్ధరామయ్య

**న్యూఢిల్లీ-నవభూమి:** తనకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయని కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య అన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు చెప్పారు. స్పీకర్ యుటి ఖాదర్‌కు బెదిరింపు కాల్ వచ్చిందంటూ విలేకరుల ప్రశ్నకు సీఎం ఈ విధంగా స్పందించారు. నాకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఏం చేయాలి..? పోలీసులకు సమాచారం ఇచ్చాము. బెదిరింపు కాల్స్ చేస్తున్న వారిని కనుగొని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాము' అని సీఎం సిద్ధరామయ్య విలేకరులతో అన్నారు. అంతేకాదు, మంగళూరులో జరిగిన రౌడీషీటర్ సుహాస్ శెట్టి హత్య ఘటన నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.మంగళూరు లో రౌడీ షీటర్ సుహాస్ శెట్టి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఐదుగురు వ్యక్తులు కొడవల్లు, కత్తులతో నడిరోడ్డుపై నరికి చంపేశారు. ఈ ఘటనతో మంగళూరులో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలు గుమిగూడడాన్ని నిషేధించారు. ఊరేగింపులు, నినాదాలు చేయడం, ఆయుధాలను పట్టుకెళ్లడాన్ని నిషేధించారు. సుహాస్‌ను పథకం ప్రకారమే హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అయితే ఆ మర్డర్ వెనుక ఉన్న కారణం ఇంకా తెలియరాలేదు.

## నిద్రలేని రాత్రులు ప్రధాని మోదీకే.. మాకు కాదు : కాంగ్రెస్

**కేరళ-నవభూమి:**కేరళ లోని విఝింజామ్ అంతర్జాతీయ సీపోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర రాజకీయ విమర్శలు చేశారు. చాలా మందికి నిద్ర లేకుండా చేస్తానని హెచ్చరించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ ధీటుగా స్పందించింది. నిద్రలేని రాత్రులు ఇండియా బ్లాక్ నాయకులకు కాదని, ప్రధాని నరేంద్ర మోదీకేనని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అన్నారు.'మేం ప్రశాంతంగా నిద్రపోతాం. నిద్రపోవడం ప్రధాని మోదీకి కష్టతరం కానుంది.' అని వేణుగోపాల్ చెప్పారు. జనగణన అమలు, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగింపు కోసం తాము కేంద్రంపై తీవ్ర ఒత్తిడి పెంచుతామని అన్నారు. 'పీఎం ఏ ఉద్దేశంతో చాలా మందికి నిద్రలేకుండా చేస్తానని అన్నారో నాకు తెలియదు.

## 11 ఏళ్ల బాలుడితో పారిపోయిన టీచర్ కేసులో బిగ్ ట్విస్ట్.. ఇప్పుడా పంతులమ్మ గర్భవతి, ఎవరి వల్లంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:** 23 ఏళ్ల వయసు కల్గిన ఓ పంతులమ్మ తన దగ్గర ట్యూషన్‌కు వచ్చే 11 ఏళ్ల బాలుడితో వారం రోజుల క్రితం పారిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పటికే ఈ కేసులో పోలీసులు వీరిద్దరినీ పట్టుకోగా.. టీచర్‌ను జైలుకు పంపించారు. అలాగే బాలుడిని వారి తల్లిదండ్రుకు అప్పగించారు. అయితే ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా ఈ టీచరమ్మ ప్రస్తుతం గర్భవతి అని పోలీసుల విచారణలో తేలింది. అలాగే ఈ గర్భానికి కారణం ఎవరు, అసలు బాలుడిని తీసుకుని ఈమె ఎందుకు పారిపోయింది వంటి అన్ని విషయాలు తెలిశాయి. గుజరాత్‌లోని సూరత్ నగరానికి చెందిన 23 ఏళ్ల ఉపాధ్యాయురాలు.. తన తల్లిదండ్రులతో కలిసి పునా పోలీస్ స్టేషన్ పరిధిలోని మాగోబ్ ప్రాంతంలోని ఓ హౌసింగ్ సొసైటీలో నివాసం ఉంటోంది. అయితే స్థానికంగా ఉండే పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తూనే.. ఇంటికొచ్చాక కొందరు పిల్లలకు ట్యూషన్లు చెబుతోంది. అయితే ఈమె 3వ అంతస్తులో ఉండగా.. కింది అంతస్తులో ఉండే ఓ 11 ఏళ్ల బాలుడు నాలుగు సంవత్సరాలుగా ఈమె వద్దకు ట్యూషన్‌కు వస్తున్నాడు. అలాగే అతడు చదివే పాఠశాలలో ఈమె టీచర్‌గా పని చేస్తోంది. అయితే వారం రోజుల క్రితమే వీరిద్దరూ ఇళ్లనుంచి పారిపోయారు.ముఖ్యంగా టీచరమ్మే బాలుడిని తీసుకుని నాలుగు రాష్ట్రాలు తిరిగింది. ట్యూషన్‌కు వెళ్లిన కుమారుడు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా రంగంలోకి దిగిన పోలీసులు వీరి సెల్ ఫోన్ ఆధారంగా వారు ఎక్కడున్నది తెలుసుకుని పట్టుకున్నారు. ముఖ్యంగా వీరిద్దరూ బుధవారం రోజు వేకువజామున రాజస్థాన్ సరిహద్దులోని ఓ ప్రైవేటు బస్సులో పట్టుబడింది. దీంతో పోలీసులు వారిద్దరినీ తీసుకుని సూరత్‌కు తరలించారు. ప్రస్తుతం బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు టీచరమ్మను మాత్రం అదుపులోకి తీసుకున్నారు.ఈక్రమంలోనే విచారణ చేపట్గా.. షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. తన వద్దకు ట్యూషన్‌కు వచ్చే బాలుడి వయసు 11 కాదని.. అతడు 13 సంవత్సరాలు ఉంటాడని గుర్తించారు. ముఖ్యంగా సదరు టీచర్‌తో బాలుడికి శారీరక సంబంధం కూడా ఉన్నట్లు.. ఉపాధ్యాయులు ద్వారానే తెలుసుకున్నారు. ఆమె వద్దకు ట్యూషన్‌కు వస్తున్న రోజుల నుంచే తామిద్దరూ శారీరకంగా కలిశామని.. ఫలితంగా తాను గర్భం కూడా దాల్చినట్లు వివరించింది. ఆ విషయం తెలిసే ఇద్దరూ కలిసి పారిపోవాలనుకున్నామని పోలీసులతో చెప్పింది. అలా పారిపోయిన చోట కూడా కొన్ని హోటళ్లలో తాము శారీరకంగా కలిశామని వివరించింది. ఇవన్నీ విన్న పోలీసులు షాక్ అయ్యారు.ఈక్రమంలోనే బాలుడు మైనర్ కావడంతో.. సదరు టీచర్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే బాలుడి వల్లే ఈమె గర్భం దాల్చిందా లేదా అని నిర్ధారించుకునేందుకు ఇద్దరికీ చికిత్సలు చేయబోతున్నారు. అలాగే వారు ఈ నాలుగు రోజులు తిరిగిన హోటల్స్‌కు వెళ్లి వీరి శారీరక సంబంధం గురించి ఆరా తీయబోతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## సూపర్ గుడ్ న్యూస్ చెప్పిన భారతీయ రైల్వే.. ఈ పని చేస్తే చాలు రూ.5 లక్షలు మీవే..!




**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలోనే అతిపెద్ద రవాణా సంస్థ అయిన భారతీయ రైల్వే.. సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత దశాబ్దానికి పైగా కాలంగా దేశంలోని రైల్వేలను మరింత అభివృద్ధి చేసేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే కొత్త కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం.. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, రైలు మార్గాల విస్తరణ చేస్తూ ప్రయాణికులకు మరింత చేరువ అవుతోంది. ఈ క్రమంలోనే తాజాగా రైల్వే శాఖ ఒక వినూత్నమైన పోటీని నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో కొత్త డిజిటల్ క్లాక్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన రైల్వే శాఖ.. ఇందుకోసం నేషనల్ లెవల్‌లో డిజైన్ల పోటీని నిర్వహిస్తోంది. ఈ పోటీలో అందరికంటే వినూత్నంగా తమ అద్భుతమైన డిజైన్లతో ఎవరైతే మంచి డిజిటల్ క్లాక్ డిజైన్‌ను తయారు చేస్తారో వారికి ఏకంగా రూ.5 లక్షల నగదు బహుమతిని గెలుచుకునే అవకాశం కల్పించింది.అయితే ఈ పోటీని 3 కేటగిరీలుగా విభజించారు. ప్రొఫెషనల్స్, కాలేజీ లేదా యూనివర్సిటీ స్టూడెంట్స్, పాఠశాల విద్యార్థులు. రైల్వే ప్లాట్‌ఫారమ్‌లు, రైల్వే స్టేషన్ల లోపల సరిపోయేలా ఒకే విధంగా, ఆకర్షణీయంగా డిజిటల్ గడియారాల డిజైన్‌లను రూపొందించడం కోసం ఈ పోటీని నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక అందరికంటే ఉత్తమమైన డిజైన్‌ను అందించిన విజేతకు రూ.5 లక్షల నగదు బహుమతి లభించనుంది.
అంతేకాకుండా.. ప్రతీ కేటగిరీలోనూ అత్యుత్తమంగా నిలిచిన ఐదుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేయనున్నట్లు రైల్వే శాఖ వర్గాలు తెలిపాయి. దీని వల్ల ఇండియన్ రైల్వే మౌలిక సదుపాయాల్లో సరికొత్త డిజైన్లను ప్రవేశపెట్టడమే కాకుండా.. యువత, నిపుణుల క్రియేటివ్ ఐడియాలోని వెలికితీయడమేనని చెప్పారు.అయితే ఈ పోటీలో పాల్గొనాల్సిన వ్యక్తులు తమ ఒరిజినల్ డిజైన్‌లను, ఏ విధమైన కాపీరైట్ సమస్యలు లేకుండా.. contest.pr@rb.railnet.gov.in అనే ఈ-మెయిల్ అడ్రస్‌కు పంపించాలని సూచించారు. ఈనెల 1వ తేదీన ప్రారంభమైన ఈ కాంపిటీషన్ ఈనెల 31వ తేదీ వరకు కొనసాగనుంది. ఆ పోటీలో పాల్గొనే వారు సమర్పించే అన్ని డిజైన్‌లు ఒరిజినల్‌గా ఉండాలని రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ స్పష్టం చేశారు. స్కూల్, కాలేజీ విద్యార్థులు తమ ఐడీ కార్డులను తమ డిజైన్లతోపాటు పంపించాలని సూచించారు. డిజైన్‌లను ఎలాంటి లోగోలు లేకుండా, హై-క్వాలిటీతో పంపించాల్సి ఉంటుంది. ఒక్కో డిజైన్‌కు దాని ప్రత్యేకతను వివరిస్తూ ఒక చిన్న వివరణను కూడా ఈ-మెయిల్‌లో పంపించాలని తెలిపింది.

## శబరిమలలో అయ్యప్ప భక్తులకు ఇకపై ఆ గంభీరమైన స్వరం వినబడదు



**కేరళ-నవభూమి:** కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు దాదాపు 25 ఏళ్లుగా మార్గదర్శనం చేసిన ఆ గంభీరమైన స్వరం మూగబోయింది. శబరిమలలో అనౌన్సర్‌గా పని చేసిన గోపాలకృష్ణన్ నాయర్ (65) ఏప్రిల్ 30న కన్నుమూశారు. పంబ నుంచి శబరిమల సన్నిధానం వరకూ మండల-మకరు విళక్కు యాత్రా సీజన్, మాసపూజ కాలంలో భక్తులకు వినిపించే గళం గోపాలకృష్ణన్ నాయర్‌దే. ఆయన స్వరం.. విడిపోయిన ఎందరో భక్తులను మళ్లీ కలుసుకునేలా చేసింది.. శబరిమల అయ్యప్పస్వామి మహిమలు, అర్చనలు.. ఆలయంలో ఆచారాలు, జరిగే పూజలు, కైంకర్యాలు గురించి ఆయన ఉదయం నుంచి మొదలుపెట్టి రాత్రి వరకు భక్తులకు తెలియజేస్తుండేవారు. అలాగే, దర్శనాలకు సంబంధించి ఆలయంలో రద్దీ గురించి కూడా ఎప్పటికప్పుడు సమాచారం అందజేసేవారు. భక్తి భావంతో నిండిన ఆయన గంభీర స్వరంతో శబరిగిరులు ప్రతిధ్వనించేవి. ఆయన్ను ప్రత్యక్షంగా చూసి ఉండకపోయినా.. లక్షలాది భక్తులకు ఆయన స్వరం సుపరిచితమే.. గతేడాది మండల-మకరు విళక్కు యాత్రా సీజన్‌లో కూడా ఆయన స్వరం శబరిమలలో ప్రతిధ్వనించింది.అనౌన్సెంట్‌లో భాగంగా' స్వామియే శరణం అయ్యప్ప' శరణు మంత్రం అత్యధికంగా ఉచ్చరించిన పుణ్యం కూడా ఈ 'మహా స్వామికి' లభించింది. అయ్యప్పను దర్శించుకోడానికి వెళ్లే భక్తులు.. పంబ చేరుకునే సమయానికీ ఆ గంభీరమైన స్వరం విని పులకించిపోయేవారు. లక్షలాది భక్తులను ఆధ్యాత్మిక శిఖరానికి తీసుకెళ్లేది ఆయన స్వరం. గోపాలకృష్ణన్ స్వామిగా గుర్తింపు పొందిన ఆయన పూర్తి పేరు.. కోళంచేరి మురిక్కేత్ గోపాలకృష్ణన్ నాయర్. అయ్యప్ప స్వామి ఆలయానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన.. బ్రహ్మచారిగానే ఉండిపోయారు.
శబరిమలలో అనౌన్సర్‌గా చేరడానికి ముందు ఆరు సంవత్సరాల పాటు నాటక వేదిక కళానిలయంలో పనిచేశారు. ఆ సమయంలో ఆయన శ్రావ్యమైన గళం శబరిమల అధికారులు చెవిన పడింది. దీంతో ఆలయంలో అనౌన్సర్‌గా చేరాలని ఆఫర్ ఇచ్చారు. ఆదాయం తక్కువైనా ఆ అయ్యప్పకు దగ్గరగా ఉండటం తన అదృష్టంగా భావిస్తానని ఆయన తరచూ చెప్పేవారు.భక్తులతో కిక్కిరిసిన శబరిగిరులు.. గతేడాది రికార్డు బద్దలు
కళానిలయం నాటక వేదికలో అనౌన్సర్‌గా పని చేసిన ఆయన.. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. కోళంచేరి ప్రాంత రాజకీయ, సామాజిక రంగాల్లో కూడా ఆయన గణనీయమైన పాత్ర వహించారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా కోళంచేరిలోని ఇందిరాగాంధీ స్మారకాన్ని పరిరక్షించడంలో ఆయన పాత్ర ఉంది. కోళంచేరి తాలూకా ఉద్యమంలోనూ.. జిల్లా పంచాయతీ అధ్యక్షుడిగా ఉన్న కే.కే. రాయిసన్‌తో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఇకపై ఆ గంభీర స్వరం జ్ఞాపకంగానే మిగిలిపోతుంది.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోపాలకృష్ణన్ నాయర్‌ను కుటుంబసభ్యులు చికిత్స కోసం అదూరులోని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం విషమించడంతో ఏప్రిల్ 30న బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. శుక్రవారం ఆయన అంత్యక్రియులు జరగనున్నాయి.

## శామ్ ఆల్ట్‌మన్, సత్య నాదెళ్ల జీబ్లీ ఫొటో చూశారా.. వైరలవుతున్న పిక్



**న్యూఢిల్లీ-నవభూమి:** సాంకేతికంగా ఏదైనా కొత్తది వచ్చిందంటే చాలు నెటిజన్లు దాన్ని అంత ఈజీగా వదలరు కద.. మొన్నటి వరకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫొటోలను సృష్టించి వైరల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు జిబ్లీ వంతు వచ్చింది. ప్రస్తుతం ఏ సోషల్ మీడియా ఖాతా ఓపెన్ చేసినా జిబ్లీ స్టైల్ ఇమేజ్‌లే దర్శనమిస్తున్నాయి.చాట్‌జీపీటీలో ఇటీవలే అందుబాటులోకి తీసుకొచ్చిన ఇమేజ్ జెనరేటర్ 'జిబ్లీ' స్టూడియో. దీనికి ప్రపంచవ్యాప్తంగా అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. దీంతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్.. ఇలా దేంట్లో చూసినా జిబ్లీ ఫొటోలే దర్శనమిస్తున్నాయి. యూజర్లు తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, ఇతరుల ఏఐ జనరేటెడ్ చిత్రాలతో సామాజిక మాధ్యమాలను నింపేస్తున్నారు. తాజాగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ కు సంబంధించిన జిబ్లీ ఫొటో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటోను శామ్ ఆల్టమన్ ఎక్స్‌లో పోస్టు చేశారు.ఇటీవలే శామ్ ఆఫీస్‌కు సత్యనాదెళ్ల వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఫొటో దిగారు. ఆ ఫొటోను జిబ్లీ స్టైల్ చేసి ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ పోస్ట్‌కు కొత్త ఆఫీస్‌ను నాదెళ్లకు చూపించినట్లు తెలిపారు. దీనికి సత్యనాదెళ్ల స్పందించారు. కొత్త ఆఫీస్ నచ్చిందంటూ బదులిచ్చారు. ప్రస్తుతం వీరి ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.

## అంబానీ ఇంట్లో పెంపుడు కుక్క మృతి.. సోషల్ మీడియాలో పోస్ట్




**న్యూఢిల్లీ-నవభూమి:**ముకేశ్ అంబానీ కుటుంబం ప్రేమతో పెంచుకున్న పెంపుడు కుక్క 'హ్యాపీ' మృతి చెందింది. ఏప్రిల్ 30న హ్యాపీ మరణంతో దాని యజమాని ఇంట్లో ఒకింత విషాదం నెలకొంది. హ్యాపీ అంబానీ కుటుంబానికి సంబంధించిన ఎన్నో జ్ఞాపకాల్లో భాగంగా ఉంది. ముఖ్యంగా ముకేశ్ అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీ హ్యాపీని అల్లారు ముద్దుగా చూసుకునేవాడు. ఆయన దాన్ని పెంపుడు శునకంలా కాకుండా ఫ్యామిలీ మెంబర్‌గా చూశాడు.అనంత్ అంబానీకి జంతువులంటే ఎంతో ప్రేమ. అందుకే ఆయన జామ్‌నగర్‌లో వంతారా పేరుతో ఓ జంతు సంరక్షణ కేంద్రాన్నే నిర్వహిస్తున్నారు. వంతారాలో ఇతర జీవులతోపాటు అంతరించిపోతున్న జీవ జాతులను కూడా సంరక్షిస్తున్నారు. ఇప్పుడు ఆయన పెంపుడు కుక్క మరణం నేపథ్యంలో వంతారా అధికారిక వెబ్‌సైట్‌లో ఒక సంతాప ప్రకటన చేశారు.'ఈ రోజు మేము ఎంతగానో ప్రేమించే హ్యాపీకి వీడ్కోలు పలుకుతున్నాం. హ్యాపీ మా కుటుంబంలో ఒక మెంబర్‌గా మెలిగింది. హ్యాపీ ఉనికి మా కుటుంబంలో అంతటా వెలుగులు నింపింది. ఇప్పుడు హ్యాపీ లేకపోవడంతో అంతా శూన్యం అయ్యింది. ఆ శూన్యాన్ని ఎవరూ పూడ్చలేరు. ప్రియమైన హ్యాపీ విశ్రాంతి తీసుకో. నువ్వు లేని లోటు మాకు ఎప్పుడూ ఉంటుంది' అని వంతారా హ్యాండిల్‌లో పోస్టు చేశారు. అదేవిధంగా సెలబ్రిటీ ఫొటోగ్రాఫర్ వైరల్‌భయానీ కూడా అంబానీ కుటుంబంతో కలిసి హ్యాపీ దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నాడు.

## శశిథరూర్ ఇక్కడే ఉన్నారు.. ఇక కొందరికి నిద్ర పట్టదు: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ-నవభూమి:** కేరళలో విజిన్‌జమ్ సముద్ర పోర్టును ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి జలక్ ఇచ్చారు. ఇండియా కూటమిలో స్ట్రాంగ్ పిల్లర్ సీఎం విజయన్ అని, ఆయన ఇక్కడే ఉన్నారని, ఇక కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌కు కూడా ఈ మీటింగ్‌లో ఉన్నారని, ఈ ఈవెంట్‌ను చూసిన కొందరికి నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుందని మోదీ ఆరోపించారు. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ మోదీ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టం అవుతున్నది.ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ఆ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పలు మార్లు ప్రధాని మోదీని మెచ్చుకున్నారు. శశిథరూర్ వ్యవహార శైలిని.. ఆ పార్టీ సీనియర్ నేతలు కొందరు ఖండిస్తున్నారు. దీంతో ఆయన ఆ పార్టీలో హాట్ టాపిక్‌గా మారారు. తిరువనంతపురం విమానాశ్రయానికి మోదీ వచ్చిన సమయంలో శశిథరూర్ అక్కడకు వెళ్లి స్వాగతం పలికారు. దీనికి సంబంధించిన ఫోటోను ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు.కరోనా సమయంలో మోదీ నిర్వహించిన వ్యాక్సిన్ డిప్లమసీని థరూర్ మెచ్చుకున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు మోదీ చేసిన ప్రయత్నాలను కూడా కాంగ్రెస్ ఎంపీ ప్రశంసించారు. పదేపదే మోదీని మెచ్చుకుంటున్న శశిథరూర్‌పై కాంగ్రెస్ పార్టీ గుర్రుమంటోంది.



## పెహల్‌గామ్ దాడి వెనుక పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం.. ఎన్ఐఏ వర్గాల సమాచారం



**న్యూఢిల్లీ-నవభూమి:** గత నెల 22న జమ్ము కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. అడవిలో నుంచి వచ్చిన ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) దర్యాప్తు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దర్యాప్తులో కీలక పురోగతి సాధించింది. ఈ పాశవిక దాడి వెనుక పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా, పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. లష్కరే తోయిబా ఉగ్రవాదులే ఈ దాడికి పాల్పడినట్లు తెలిపింది. ఈ దాడికి పాకిస్థాన్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో ప్రణాళిక రచించినట్లు పేర్కొంది. సీనియర్ ఐఎస్ఐ అధికారుల సూచనలతో దాడి జరిపినట్లు తెలిపింది. దాడికి పాల్పడిన ముష్కరుల్లో హష్మి ముసా అలియాస్ సులేమాన్, అలీ భాయ్ అలియాస్ తల్హా భాయ్ పాకిస్థాన్ పౌరులుగా అధికారులు గుర్తించారు. వీరిద్దరూ పాక్‌కుచెందిన హ్యాండ్లర్లతో టచ్‌లో ఉంటూ నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. దాడి అమలుపై వారి సూచనలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దాడికి కొన్ని వారాల ముందు ఉగ్రవాదులు భారత భూభాగంలోకి ప్రవేశించినట్లు చెప్పారు. వారికి ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ నెట్‌వర్క్ సాయంతో దాడికి పాల్పడినట్లు ఎన్ఐఏ వర్గాలు వివరించాయి.

## నీళ్ల నిలుపుదల ఎంత సాధ్యం?

అరువై ఏండ్ల కిందట కుదుర్చుకున్న సింధు నదీజలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపి వేయాలని నరేంద్ర మోదీ నాయక త్వంలోని భారత ప్రభుత్వం నిర్ణయించడం పాక్‌లో కలకలం రేపిం ది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960వ దశకం ఆరంభంలో సింధు నదీజలాల పంపిణీ ఒప్పందం కుదరింది. ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ వాహినులైన సింధు, జీలం, చీనాబ్ నదుల జలాలను పాకిస్థాన్‌కు, తూర్పు దిశగా ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదీజలాలను భారత్‌కు ప్రత్యేకించారు.

గత అరువై ఏండ్ల కాలంలో భారత్, పాకిస్థాన్ మధ్య 1965, 1971 కార్గిల్ వంటి ఎన్నో యుద్ధాలు జరిగినా, ముంబై తాజ్ హోటల్‌పై ఉగ్రవాదులు దారుణ మారణహోమం జరిపి ఎందరో అమాయకులను కాల్చి చంపినా, పాక్ గూఢచారి సంస్థలతో లష్కరే తోయిబా వంటి మతోన్మాద ఉగ్రవాదులు తెగబడి ఎన్నో హిం సా త్మక విధ్వంసక దాడులు జరిపినా, సింధు జలాల ఒప్పందం చెక్కు చెదరలేదు. అయితే పాక్ ప్రేరణతో పహెల్గాంలో ఉగ్రవాదులు జరి పిన మారణకాండతో దేశమంతా ఆగ్రహావేశాలు పెల్లుబుకు తున్నా యి. అందుకే ఉగ్రవాద హింసాకాండపై దృఢమైన వైఖరిని భారత ప్రభుత్వం వ్యక్తం చేసింది. కొత్త ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాల య సిబ్బందిని సగానికి సగం తగ్గించింది. సైనిక సల హాదారులను, భారత్‌లో ఉన్న పాక్ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదే శించింది. సరిహద్దుల్లో భారత సైన్యాన్ని సర్వ సన్నద్ధంగా ఉంచింది.

దేశంలోని కీలక ప్రాంతాల్లో నిఘా పెంచింది. సింధు పరీవాహక ప్రాంతం నుంచి లభించే జలాలు పాక్ 'జీవ నాడి' వంటివి. అందుకే తీవ్రవాదం పెరిగిపోతున్న పాక్‌ను కట్టడి చేసేందుకు పాక్ ఆర్థిక మూలాలను దెబ్బతీసే వ్యూహాన్ని అమలు చేసి గుణపాఠం నేర్పాలని ప్రయత్నిస్తున్నది.

పాకిస్థాన్ నీటి అవసరాల్లో 76 శాతం సింధు, బియాస్, సట్లెజ్ జలాల ద్వారానే తీరుతున్నాయి. 80 శాతం భూములకు ఈ నదులు జీవ జలాలను అందిస్తున్నాయి. పాక్‌లో 90 శాతం ఆహారోత్పత్తి సింధు నదీజలాల ద్వారానే జరుగుతున్నది. కేవలం 244 మి.మీ. వార్షిక వర్షపాతం గల పాకిస్థాన్‌కు సింధు నదీజలాల ద్వారానే తాగునీరు లభిస్తున్నది. పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం శ్రామికులకు ఈ నదీజలాల ద్వారానే ఉపాధి లభిస్తున్నది. పాక్ జాతీయోత్పత్తి జీడీపీలో 24 శాతం సింధు నదీజలాల ఆధారంగా జరిగే ఉత్పత్తి ద్వారానే వస్తున్నది. టర్బేలా, మంగళ వంటి భారీ జలాశయాలు సింధు జలాల ద్వారా నిండుతున్నాయి. సింధు నది కాలువల వ్యవస్థ పాక్‌కు అత్యంత కీలకం. నీటి కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం అధిక నీరు అవసరమయ్యే వరి, గోధుమ వంటి ఆహార పంటలు, పత్తి వంటి వాణిజ్య పంటల సాగువల్ల తరచూ నీటి కొరత ఏర్పడుతున్నది. తీవ్ర నీటి కొరత గల దేశాల్లో పాక్‌ది మూడవ స్థానం అని ఆ సర్వేలో తేలింది. వాతావరణ మార్పుల వల్ల హిమ ఖండాలు కరిగి తొలుత నీటి లభ్యత పెరిగినా తదుపరి కొరత తప్పదు. ఈ పరిస్థితుల్లో సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేయడం వల్ల పాక్‌కు 70 శాతం నీటి సరఫరా తగ్గి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని నిపుణుల అంచనా.

పంజాబ్, సింధు వంటి సస్య శ్యామల రాష్ట్రాలు మరు భూములుగా మారవచ్చు. సింధు నదీ పంట కాలువలకు నీటి సరఫరా నిలిచిపోతే పాక్‌లో ఆహారోత్పత్తి పడిపోయి ధరలు, దారిద్ర్యం పెరిగి ఆకలితో అలమటించే దుస్థితి ఏర్పడవచ్చు. పాక్ జనాభాలో 80 శాతం గ్రామీణ ప్రజలు. వారి జీవనోపాధి వ్యవసాయమే. సింధు జలాలు నిలిపివేస్తే వారు ఉపాధి కోసం లాహోర్, కరాచి, పెషావర్, రావల్పిండి వంటి పట్టణాలకు వలస పోవలసి ఉంటుంది. ఇప్పటికే నీరు, విద్యుత్తు, రహదారులు ఇలా కొరతతో సతమతమవుతున్న ఆ నగరాల ప్రజావసరాలు మరింత దుర్భరంగా మారవచ్చు. సింధు నదీజలాల ద్వారా జరిగే 30 శాతం జలవిద్యుత్తు ఉత్పత్తి బాగా పడిపోయి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మూసివేస్తే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశమున్నది.

ఒక్కసారిగా సింధు జలాలను ఆపివేస్తే ఆ నీటి నిల్వకు అనువైన జలాశయాలు భారత్‌లో లేవు. వానకాలంలో అదనంగా వచ్చే నీటిని నిల్వ చేయడం కష్టం. పడమటి దిశగా వెళ్లే జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించాలంటే ఇంజినీరింగ్ నైపుణ్యాలే గాక సమయం అవసరం. భాక్రానంగల్ తదితర డ్యాంలు తూర్పు దిశగా పారే నీటి నిల్వకే సరిపోతాయి. పల్లపు ప్రాంతాలు ముఖ్యంగా కశ్మీర్‌లో ఎక్కువ భాగం ముంపునకు గురవుతాయి. పాక్‌లో కూడా అత్యవసర పరిస్థితి రావచ్చు.

రక్తపుటేరులు, నీరు ఏకకాలంలో ప్రవహించే వీల్లేదని ప్రధాని మోదీ పాక్ నేతలకు గట్టి హెచ్చరిక చేసినా ఫలితం లేకపోయింది. అందుకే సింధు జలాల నిలుపుదల ముందుకు తెచ్చారు. ఉగ్రవాదాన్ని నిరోధిం చకపోతే సింధు జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లిస్తామని కేంద్ర మం త్రి నితిన్ గడ్కరీ కూడా హెచ్చ రించారు. ఇదే జరిగితే పాక్ పొరుగు దేశంగా ఉన్న చైనా సింధు నదికి ఎగువన డ్యామ్‌లు నిర్మించి భారత్‌ను కట్టడిచేసేందుకు ప్రయత్నించవచ్చు. సింధు జలాలను నిరోధిస్తే పాక్‌కు భారీగా నీటి కొరత ఏర్ప డవచ్చు. పాకిస్థాన్ ఇప్పటికైనా మత చాందసవాదులను పైకి ఎగ దోసి, మత మారణకాండను ప్రేరే పించే దుశ్చర్యలకు స్వస్తి చెప్పి వాస్తవ దృష్టితో వ్యవహరించి ప్రజలకు అన్నవస్త్రాలు అందించి, అభివృద్ధి పథంలో పయనిస్తేనే ఉపఖండంలో సుహృద్భావం, శాంతి సాధ్యమవుతుంది.

# కులగణన: ఆవశ్యకత, సవాళ్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు



భారతదేశంలో కులగణన ఎప్పుడూ ఒక వేడి చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో అన్ని కులాల సమగ్ర గణన జరగలేదు. 1951 నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కలలో కేవలం షెడ్యూల్డ్ కులాలు తెగల గణాంకాలను మాత్రమే సేకరించి ప్రచురించారు. ఇతర కులాల సమగ్ర గణన ఇప్పటివరకు జరగలేదు. అయితే 2011లో సామాజిక-ఆర్థిక కులగణన జరిగింది కానీ దాని ఫలితాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. ఇప్పుడు 2025లో జరగబోయే జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది.

**కులగణన ఆవశ్యకత:**

కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్యా ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కుల ఖచ్చితమైన జనాభా సంఖ్య తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతేకాకుండా కులగణన వివిధ కులాల యొక్క సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం యొక్క ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య ఆరోగ్యం ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ



చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది.

కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలక పాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య ఆరోగ్యం ఉపాధి వంటి రంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు. ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు ఆర్థికవేత్తలు ఇతర పరిశోధకులకు కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

**సవాళ్లు - పరిష్కారాలు:**

భారతదేశం విశాల జనాభా భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్ద సవాలు. దేశంలో వేల సంఖ్యలో కులాలు ఉపకులాలు ఉన్నాయి. వాటిని ఖచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. దీనికి స్పష్టమైన ప్రామాణికమైన వర్గీకరణ మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం అవసరం. భాషా ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే సాంకేతికతను ఉపయోగించి డేటాను విశ్లేషించాలి నిపుణుల సలహాలు తీసుకోవాలి. కాలక్రమేణా వ్యక్తులు సమూహాలు తమ కుల గుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోసం లేదా సామాజిక ఉన్నతి కోసం ఇలా జరగవచ్చు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రజల నుండి నేరుగా వారి కుల వివరాలను అడగడం స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం ఉత్తమం. డేటా సేకరణలో పక్షపాతం కూడా ఒక ముఖ్యమైన సవాలు. గణన సిబ్బంది వారి వ్యక్తిగత నమ్మకాలు లేదా అంచనాల ఆధారంగా తప్పుగా డేటా నమోదు చేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి సిబ్బందికి కులం యొక్క సున్నితత్వాన్ని ఖచ్చితమైన డేటా సేకరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలి. కులగణన రాజకీయంగా సున్నితమైన అంశం కాబట్టి తప్పుడు సమాచారం ఇవ్వడానికి లేదా డేటాను తారుమారు చేయడానికి ఒత్తిడులు ఉండవచ్చు. డేటా సేకరణ ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం డేటా భద్రత గోప్యతను నిర్ధారించడం చాలా ముఖ్యం. రాజకీయ జోక్యాన్ని నివారించడానికి స్వతంత్ర సంస్థల పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనిని అధిగమించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం దశలవారీగా గణన నిర్వహించడం వనరులను తెలివిగా కేటాయించడం అవసరం. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ముఖ్యమైనది. కులగణన ఉద్దేశ్యం దాని సంభావ్య ఉపయోగాల గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు తప్పు సమాచారం ఇవ్వవచ్చు లేదా సహకరించకపోవచ్చు. దీనిని అధిగమించడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. మీడియా ప్రజా నాయకుల సహకారం తీసుకోవడం కూడా ఉపయోగపడుతుంది. చివరగా సేకరించిన కులాల డేటా యొక్క గోప్యత భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. డేటా లీక్ కావడం లేదా దుర్వినియోగం కావడం జరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు. డేటా నిల్వ నిర్వహణ కోసం కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లను అనుసరించాలి అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి.

**సమగ్రమైన ప్రణాళిక వ్యూహం అవసరం !**

కులగణన సఫలం కావాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. స్పష్టమైన లక్ష్యాలు పరిధిని నిర్దేశించడం సమగ్రమైన ప్రణాళిక వ్యూహం రూపొందించడం ఖచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం పారదర్శకత పాటించడం డేటా గోప్యతను నిర్ధారించడం ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం రాజకీయ జోక్యాన్ని నివారించడం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కులగణన మరింత విజయవంతం కాగలదు సామాజిక న్యాయం సమానత్వం సాధనలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# కృత్రిమ మేధ కాలంలో ' రణక్షేత్రం నుంచి డిజిటల్ సవాళ్ల ' వరకు పత్రికా స్వేచ్ఛ



ప్రజాస్వామ్యానికి ప్రాణ వాయువు లాంటిది పాత్రికేయుల సేవ. దేశానికి అన్నదాతలు వెన్నెముక అయితే వార్తా సమాచారాన్ని ప్రజలకు అందించే పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి ఊపిరి పోస్తారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు ప్రజాస్వామ్యానికి మూడు మూల స్తంభాలు కాగా నాలుగో స్తంభంగా ప్రసార మాధ్యమాలు నిర్వర్తించే పాత్ర అత్యంత ప్రధానమైనది. ప్రభుత్వానికి ప్రజలకు నడుమ వారధిగా నిలుస్తూ పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేయడంలో పత్రికలు, ప్రసార మాధ్యమాలు కీలక భూమిక పోషిస్తాయి. మారుతున్న ప్రపంచంలో నిరంతరం జరిగే సంఘటనలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తేవడంలో పాత్రికేయుల కృషి అమూల్యమైనది.

**ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం- నేపథ్యం:**

ప్రతి ఏటా మే 3వ తేదీన జరుపుకునే ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం, పత్రికా స్వేచ్ఛ ఆవశ్యకతను ప్రపంచానికి గుర్తుచేస్తుంది. 1991లో ఆఫ్రికన్ పాత్రికేయులు నమీబియాలోని విండ్ హాక్‌లో చేసిన తీర్మానాలకు గుర్తుగా 1993లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం, దాని పరిరక్షణకు చర్యలు చేపట్టడం, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు నివాళులర్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యాలు. ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట అంశంపై దృష్టి సారిస్తూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది అంటే 2025 ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ ఇతివృత్తం 'పాత్రికేయం, ప్రసార మాధ్యమాలు, మానవ హక్కులపై కృత్రిమ మేధ చూపే ప్రభావం'. ఇది నేటి డిజిటల్ ప్రపంచంలో పాత్రికేయం ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లు, అవకాశాలను ప్రతిబింబిస్తుంది. కృత్రిమ మేధ ఒకవైపు వార్తల సేకరణ, విశ్లేషణ, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వార్తల పంపిణీలో విప్లవాత్మక మార్పులు





తెస్తున్నప్పటికీ, మరోవైపు అనేక కొత్త ప్రమాదాలను కూడా సృష్టిస్తోందన్న వాస్తవాన్ని ఈ ఇతివృత్తం నొక్కి చెబుతోంది.

**యుద్ధ క్షేత్రంలో యోధులు - అసామాన్య ధైర్యానికి అభివందనం !**

యుద్ధాలు, అంతర్యుద్ధాలు, ఘర్షణలు జరిగే ప్రాంతాలలో పనిచేయడం పాత్రికేయులకు నిత్యం ప్రాణాలతో చెలగాటం లాంటిది. బాంబు దాడులు, కాల్పులు, అపహరణలు, నిర్బంధాలు వంటి ప్రమాదాలు వారిని వెన్నాడుతూనే ఉంటాయి. సిరియా, యెమెన్, ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, ఇటీవల ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ జరిగిన పాలస్తీనా వంటి చోట్ల వందలాది పాత్రికేయులు ప్రాణాలు కోల్పోయారు లేదా తీవ్రంగా గాయపడ్డారు. ఈ భయానక పరిస్థితులలోనూ, మహిళా పాత్రికేయులు అసాధారణ ధైర్యంతో పనిచేస్తున్నారు. పురుష సహోద్యోగులతో పాటు సమానంగా ప్రమాదాలను ఎదుర్కొంటూనే, వారు లైంగిక వేధింపుల భయం, భద్రతాపరమైన ఆందోళనలు, సాంస్కృతిక కట్టుబాట్లు, కుటుంబ బాధ్యతలు వంటి అదనపు సవాళ్లను కూడా అధిగమించాల్సి వస్తోంది. వారి తెగువ, నిబద్ధత, బాధితుల గళాన్ని వినిపించాలనే తపన స్వేచ్ఛా పాత్రికేయానికి నిలువెత్తు నిదర్శనం.

కృత్రిమ మేధ: అవకాశాలు -ఆపదలు: ఈ ఏడాది ఇతివృత్తానికి అనుగుణంగా కృత్రిమ మేధ పాత్రను పరిశీలిస్తే, ఇది వేగవంతమైన సమాచార విశ్లేషణకు, సుదూర సంవేదన ద్వారా యుద్ధ ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు, తప్పుడు సమాచారాన్ని గుర్తించడానికి ఉపయోగపడే వీలుంది. అయితే, ఇదే సాంకేతికత కృత్రిమ నకిలీ దృశ్యాల (డీప్‌ఫేక్స్) తయారీకి, అసత్య వార్తల సృష్టికి, ప్రచార యుద్ధాలకు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఇది క్షేత్రస్థాయిలో పనిచేసే పాత్రికేయుల విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. ముఖ గుర్తింపు వంటి నిఘా సాంకేతికతలు విలేకర్ల భద్రతకు పెను ముప్పుగా పరిణమించవచ్చు. కృత్రిమ మేధ అల్గారిథమ్‌ల పక్షపాతం, పారదర్శకత లోపం, మానవీయ కోణం కొరవడటం వంటివి కూడా ప్రతికూల ప్రభావాలే. మానవ హక్కుల పరిరక్షణకు కృత్రిమ మేధ ఉపయోగపడే అవకాశం ఉన్నట్లే, గోప్యతా హక్కు ఉల్లంఘన, వివక్షకు దారితీసే ప్రమాదాలూ ఉన్నాయి. కాబట్టి, మానవ విలువలు, ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తూ, నైతిక, చట్టపరమైన చట్రాల నడుమ కృత్రిమ మేధను ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**క్షీణిస్తున్న స్వేచ్ఛ - భారతదేశ పరిస్థితి:**

రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ అనే అంతర్జాతీయ సంస్థ ఏటా విడుదల చేసే ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక, ఆయా దేశాలలో పాత్రికేయుల స్వేచ్ఛా స్థాయిని వెల్లడిస్తుంది. 2024 సంవత్సరం సూచికలో 180 దేశాలలో భారతదేశం 159వ స్థానంలో నిలిచింది. 2023 నాటి 161వ స్థానంతో పోలిస్తే స్వల్ప మెరుగుదల కనిపించినా, పొరుగు దేశాలైన పాకిస్తాన్ (152), శ్రీలంక (150) కంటే వెనుకబడి ఉండటం ఆందోళనకరం. రాజకీయ, చట్టపరమైన, ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక పరిస్థితుల పరంగా స్కోరు తగ్గడం గమనార్హం. పాత్రికేయులపై దాడులు, నిర్బంధాలు, చట్టపరమైన వేధింపులు పెరగడం పత్రికా స్వేచ్ఛకు అవరోధంగా మారుతున్నాయి. ఆసియా-పసిఫిక్ ప్రాంతం విలేకర్లకు రెండవ అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంగా నిలవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తుంది.

**వారసత్వం - బాధ్యత:**

భారతదేశంలో స్వతంత్ర పాత్రికేయానికి పునాది వేసిన 'భారతీయ పాత్రికేయ పితామహుడు' జేమ్స్ అగస్టస్ హికీ స్ఫూర్తిని మనం గుర్తుంచుకోవాలి. 1780లో 'బెంగాల్ గెజెట్' పత్రికతో ఆయన ప్రారంభించిన నిర్భయ, నిష్పాక్షిక వార్తా సంస్కృతి నేటికీ ఆదర్శం. భారత రాజ్యాంగపు 19(1)(ఎ) అధికరణం వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛల ద్వారా పత్రికా స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. అయితే, అధికరణ 19(2) కింద కొన్ని పరిమితులూ ఉన్నాయి. ఈ స్వేచ్ఛను కాపాడుకుంటూ, సంక్షోభ సమయాలలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడం విలేకర్ల కర్తవ్యం. ఖచ్చితమైన సమాచారం అందించడం, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం, బాధితుల పక్షాన నిలవడం అత్యవసరం.

**స్వేచ్ఛకు రక్షణ - భద్రతకు భరోసా:**

ప్రాణాలకు తెగించి, ప్రతికూల పరిస్థితులలోనూ నిజాలను నిగ్గు తేల్చేందుకు పోరాడుతున్న ప్రతి పాత్రికేయుడికి, ముఖ్యంగా యుద్ధ క్షేత్రాలలోని ధీర వనితలకు వందనాలు. విధి నిర్వహణలో అమరులైన పాత్రికేయుల త్యాగాలను స్మరించుకుందాం. ఈ ఏడాది ఇతివృత్తం నొక్కిచెప్పినట్లు, కృత్రిమ మేధ వంటి సాంకేతిక సవాళ్లను నైతికంగా అధిగమిస్తూ, విలేకర్ల భద్రతకు భరోసా కల్పించడం, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడం మనందరి సామాజిక బాధ్యత. విశ్వసనీయమైన, నైతిక విలువలతో కూడిన పాత్రికేయం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయగలమని, సమాజానికి సరైన సమాచారం అందించగలమని గుర్తించుకుందాం.

-కింజరాపు అమరావతి
82472 86357

## సమతా స్ఫూర్తి

భక్తి



"జ్ఞానం అందరిదీ. అది రహస్యం కాకూడదు. దాన్ని పొందడానికి ఎలాంటి ఆంక్షలు, నిషేధాలు ఉండకూడదు" అని నినదించడమే కాదు, గురువు ఆదేశాన్ని ధిక్కరించి, లోకానికి అష్టాక్షరీ మంత్రాన్ని ఎలుగెత్తి ప్రకటించిన ఆధ్యాత్మిక విప్లవకారుడు శ్రీమద్రామానుజాచార్యులు. అచంచలమైన భక్తితో ఆరాధిస్తే ఎవరైనా ఆ భగవంతుడి అనుగ్రహాన్ని అందుకోవచ్చని స్పష్టం చేసిన శ్రీరామానుజులు... శ్రీవైష్ణవ ధర్మాన్ని కుల, లింగ భేదాలకు అతీతంగా రూపుదిద్దారు. "సకల జగత్తుకు కారకుడు భగవంతుడైన ఆ శ్రీమన్నారాయణుడు. ఆయన పట్ల భక్తిప్రపత్తులను కలిగి ఉండాలి. అప్పుడే పూర్వ, ప్రస్తుత కర్మల వల్ల కలిగిన సుఖదుఃఖాల నుంచి విముక్తి పొందగలం. దీనికి వైష్ణవ ధర్మానుసరణ దోహదం చేస్తుంది" అని ప్రవచించిన శ్రీమద్రామానుజాచార్యులది విశ్వమానవ సిద్ధాంతం. సమతను, మానవతను చాటిచెప్పిన ఆయన వెయ్యేళ్ళ క్రితమే కులమతాలకు అతీతంగా సహపంక్తి భోజనాలను ప్రోత్సహించారు. అతి గోప్యమైన తిరుమంత్రాన్ని సామాన్య ప్రజానీకానికి వెల్లడి చేశారు. ఎన్నో గ్రంథాలు రచించి, శ్రీ భాష్యకారులుగా ప్రసిద్ధి చెందారు.

త్రిమతాచార్యుల్లో ముఖ్యుడైన శ్రీమద్రామానుజులు... కేశవాచార్యులు, కాంతిమతి దంపతులకు తమిళనాడులోని శ్రీపెరంబుదూరులో జన్మించారు. చిన్న వయసులోనే జ్ఞానం కోసం అన్వేషించారు. తనకు తగిన గురువు తిరుగోష్ఠియూరులో ఉన్నారని తెలుసుకొని అక్కడికి చేరుకున్నారు. కానీ గురువు పదే పదే ఆయనకు పరీక్షలు పెట్టారు. కాలినడకన శ్రీరంగం నుంచి పద్దెనిమిదిసార్లు తిరుగుతూనే ఉన్నారు. చివరకు గురువు ఆయనకు అష్టాక్షరీ మంత్రాన్ని బోధించి, దాని రహస్యాలను వెల్లడించారు. వేరే ప్రాంతం నుంచి వచ్చి... ఉపదేశం పొందిన శ్రీరామానుజుల గురించి ప్రజలకు తెలిసింది. "మాలాంటి వారి పరిస్థితి ఏమిటి? మాకు ముక్తి ఎలా లభిస్తుంది? అని వారు ఆయనను అడిగారు. 'దేవుడికి మానవులందరూ సమానమైనప్పుడు, అందరూ ఆ దేవదేవుణ్ణి ఆరాధిస్తున్నప్పుడు... తిరుమంత్రం రహస్యంగా ఎందుకు ఉండాలి?' అనే అంతర్మథనానికి రామానుజులు గురయ్యారు. వెంటనే అక్కడ ఉన్న ఆలయ గోపురాన్ని ఎక్కి, ప్రజలందరినీ పిలిచి... 'ఓం నమో నారాయణాయ' అనే ఆ మంత్రాన్ని ప్రకటించారు. దీనివల్ల గురువు ఆగ్రహానికి గురైనా లెక్క చేయలేదు. ఆ తరువాత ఆయన ప్రముఖ వైష్ణవ ఆలయాలను సందర్శించారు. జీర్ణస్థితిలో ఉన్నవాటిని పునరుద్ధరించారు.

బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, ఉపనిషత్తులకు భాష్యాలు రాశారు. వాటితోపాటు ఆయన రాసిన గద్యాలు, ఇతర వేదాంత రచనలు శ్రీరామానుజ నవరత్నాలుగా ప్రఖ్యాతి చెందాయి. నూట ఇరవయ్యేళ్ళ పాటు పరిపూర్ణంగా జీవించిన ఆయన కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ పర్యటించి, వైష్ణవ సంప్రదాయానికి, తన విశిష్టాద్వైత సిద్ధాంతానికి ప్రాచుర్యం కల్పించారు.

**ఏం చెప్పారు?**

"ఆత్మ, పరమాత్మ వేరు వేరు. దేని స్వభావం దానిదే. కానీ ఆ రెండిటికీ విడదీయలేని సంబంధం ఉంది" అని శ్రీమద్రామానుజులు ప్రవచించారు. ఈ సిద్ధాంతమే విశిష్టాద్వైతంగా ప్రాచుర్యం పొందింది. "ప్రపంచం అనేది భ్రమ కాదు, ఆ పరమాత్ముడి సృష్టి. మోక్షాన్ని పొందడానికి భగవద్భక్తే ప్రధాన మార్గం. ఇది కేవలం ఉన్నతవర్గాలవారికో, పండితులకో పరిమితమైనది కాదు, కాకూడదు. అది అందరిదీ.

# నవతార



## విరేచనాలు అవుతూ ఉంటే

వాతావరణ మార్పులు, తినే ఆహార పదార్థాలు కలుషితం కావడం, జీర్ణ సమస్యల వల్ల విరేచనాలు అవుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు చిన్న చిట్కాలు పాటించి ఉపశమనం పొందవచ్చు.

నీళ్ల విరేచనాలు అవుతుంటే కొబ్బరి నీళ్లు తాగడం ఉత్తమం. దీనివల్ల శరీరం కోల్పోయిన నీటి శాతం భర్తీ అవుతుంది. కొబ్బరి నీళ్లలోని మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ శరీరానికి సత్తువను అందిస్తాయి.

ఒక గ్లాసు మంచినీళ్లలో చిటికెడు ఉప్పు, ఒక చెంచా పంచదార



కలుపుకుని తాగితే... విరేచనాల వల్ల కలిగే అలసట, నీరసం తగ్గుతాయి.అల్లం రసం లేదా అల్లం టీ తాగడం వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. అల్లంలోని యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ సమస్యలను నివారిస్తాయి.పెరుగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాలు ఉంటాయి. ఇవి ప్రేవులను శుభ్రం చేస్తాయి. అర గ్లాసు పెరుగులో ఒక చెంచా మెంతులు కలుపుకుని తీసుకుంటే వెంటనే విరేచనాలు తగ్గుతాయి.

ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా జీలకర్ర వేసి బాగా మరగించి గోరువెచ్చగా చల్లార్చి తాగితే కడుపులో సమస్యలు తగ్గి విరేచనాలు ఆగుతాయి.నాలుగు పుదీనా ఆకులను నమిలినా... పుదీనా టీ తాగినా... సమస్య తీరుతుంది. ఒక చెంచా గ్రీక్ యోగర్ట్ తింటే వెంటనే ఫలితం కనిపిస్తుంది.

# మగవారికి దీటుగా 'టీమ్ శివంగి'

## ఆడపిల్లలు కాదు.. ఆడ పులులు



కొద్ది రోజుల కిందట... అడవిలో తప్పిపోయిన నిర్మల్ జిల్లా కప్పనపల్లి మహిళా కూలీలను వెతికి పట్టుకువచ్చింది 'టీమ్ శివంగి'. చిమ్మచీకటిలో... దట్టమైన అరణ్యంలో... కూంబింగ్ నిర్వహించిన ఆ కమాండో బృందం అంతటా ప్రశంసలు అందుకుంది. ఇరవై మంది మహిళా కానిస్టేబుళ్లతో ఏర్పాటైన 'టీమ్ శివంగి'... నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల మానస పుత్రిక. పోలీసు వ్యవస్థలో మహిళలను శివంగుల్లా తీర్చిదిద్దడానికి... మగవారికి దీటుగా నిలబెట్టడానికి... తీసుకువచ్చిన ఈ 'టీమ్' విశేషాలు 'నవ్య' పాఠకుల కోసం.

"మహిళా పోలీసులు ఎందులోనూ తక్కువకాదు. అవకాశం కల్పిస్తే మగ పోలీసులతో సమానంగా సేవలు అందించగలరు. అది నిరూపించడానికే 'టీమ్ శివంగి' ఫోర్స్‌ను ఏర్పాటు చేశాను. ఇప్పటికే జిల్లాలో మహిళా పోలీసులకు అనేక కీలక బాధ్యతలు అప్పగించాం. వారిలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం. అంతేకాదు... వారిలో మనోధైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా 'టీమ్ శివంగి' పేరుతో కమాండో బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ బృందం సభ్యులు నిర్మల్ జిల్లా కప్పనపల్లి గ్రామంలోని దట్టమైన అడవుల్లో తప్పిపోయిన నలుగురు మహిళా కూలీలను వెతికి తేవడం అందరూ చూశారు. ఎంతో సాహసంతో రాత్రింబవళ్లూ కూంబింగ్ చేసి వారిని సురక్షితంగా ఇళ్లకు చేర్చారు"... అంటారు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల. రాబోయే రోజుల్లో ఈ కమాండోసకు ఆమె మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించబోతున్నట్టు ఆమె చెప్పారు.

**ఇలాంటివెన్నో...**

ప్రయోగాత్మకంగా జానకి చేపట్టిన అనేక ప్రాజెక్టుల్లో 'టీమ్ శివంగి' ఒకటి. మహిళా సమస్యల పరిష్కారానికి, సైబర్ నేరాల అదుపునకు శాఖలోని చురుకైన మహిళా కానిస్టేబుళ్లను గుర్తించి, పురుష పోలీసులతో సమానంగా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇప్పటికే పెట్రోలింగ్, వెహికిల్ చెకింగ్ వంటి క్లిష్టమైన పనులను వారికి కేటాయిస్తున్నారు. 'కేజీబీవీ'ల్లో చదువుతున్న విద్యార్థినులకు అండగా 'పోలీసు అక్క' పేరిట చేపట్టిన కార్యక్రమానికి అంతటా ప్రశంసలు అందుతున్నాయి. ఇలా ఎన్నో. ఈ క్రమంలోనే 'టీమ్ శివంగి' రూపుదాల్చింది.

**ఎందులోనూ తక్కువ కాదు...**



జిల్లా పోలీసు శాఖలోని 20 మంది మహిళా కానిస్టేబుళ్లతో ఏర్పాటైన 'టీమ్ శివంగి'కి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా వీరందరూ 45 రోజులపాటు హైదరాబాద్‌లో కమాండోస్ శిక్షణ తీసుకున్నారు. శివంగి అంటే ఆడ పులి. మహిళలను అంత శౌర్యవంతులుగా తయారుచేయడమే ఈ 'టీమ్' ఏర్పాటు లక్ష్యం. జాతీయ స్థాయిలో ఎన్ఎస్‌జీ, రాష్ట్ర స్థాయిలో గ్రేహౌండ్స్ దళాలకు దీటుగా 'శివంగి' కమాండోస్ అన్నింటా తర్ఫీదు పొందారు.

శారీరక దారుఢ్యం, పరుగు పందేలు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో శిక్షణ, ఆధునిక ఆయుధాల వినియోగం, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నేవిగేషన్, శత్రువుల కదలికలు, అడవిలో సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడి, ఎదురుదాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం వంటి అంశాలతో కూడిన కఠినమైన శిక్షణ కార్యక్రమంతో వీళ్లు రాటుదేలారు.

**సాహసోపేతంగా...**

ఆ మధ్య నిర్మల్ జిల్లాలోని మామడ మండలం కప్పనపల్లి గ్రామానికి చెందిన నలుగురు తునికాకు మహిళ కూలీలు దట్టమైన అడవుల్లో తప్పిపోయారు. గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందుకున్న ఎస్పీ జానకీ షర్మిల... వెంటనే 'టీమ్ శివంగి' కమాండోలను రంగంలోకి దింపారు. ఎస్పీ నేతృత్వంలోని ఈ టీమ్... దట్టమైన అడవిలో రాత్రంతా కూంబింగ్ నిర్వహించింది. ఎంతో ధైర్యసాహసాలతో అడవిని వడపోసి... తప్పిపోయిన నలుగురు మహిళా కూలీలనూ సురక్షితంగా తీసుకువచ్చింది. తమ సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పింది. పురుష కమాండోసకు దీటుగా... దట్టమైన అడవిలో, చిమ్మ చీకటిని లెక్క చేయకుండా కూంబింగ్ నిర్వహించిన తీరు ప్రశంసలు అందుకుంది.

# నెల రోజుల పాటు రెగ్యులర్ గా అల్లం తింటే ఏమవుతుంది?



మన వంటగదిలో సులభంగా లభించే అల్లం కేవలం వంటకాలకు రుచిని అందించడమే కాదు, ఆరోగ్యానికి ఓ దివ్యౌషధంలా పనిచేస్తుందని మీకు తెలుసా? నెల రోజుల పాటు రోజూ చిన్న అల్లం ముక్కను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అల్లంలో దాగి ఉన్న ఆ అద్భుత గుణాలేంటో తెలుసుకుందాం.

అల్లం ఘాటైన రుచిని కలిగి ఉండటమే కాకుండా, ఎన్నో ఔషధ గుణాలను తనలో నింపుకుంది. ఇందులో జింజెరాల్, షోగావోల్, జింజిబెరీన్ వంటి శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలతో పాటు విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. శతాబ్దాలుగా అనేక రకాల అనారోగ్యాలను నయం చేయడానికి అల్లాన్ని సంప్రదాయ వైద్యంలో విరివిగా ఉపయోగిస్తున్నారు.

అల్లంలో ఉండే 'జింజెరాల్' అనే పదార్థం వికారం, వాంతులు వంటి లక్షణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కీళ్ల వాపులను తగ్గించడానికి కూడా ఇది సహాయపడుతుంది. అలాగే, 'షోగావోల్' అనే సమ్మేళనానికి నొప్పిని నివారించే గుణం ఉంది. ఇది క్యాన్సర్, గుండె జబ్బుల నివారణలోనూ తోడ్పడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇక అల్లంలోని 'జింజిబెరీన్' జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో ముఖ్య భూమిక పోషిస్తుంది.

ఇవే కాకుండా, అల్లానికి యాంటీ-డయాబెటిక్ గుణాలు ఉన్నాయని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. రోజూ దాదాపు 1.5 సెంటీమీటర్ల అల్లం ముక్కను చిన్న చిన్న ముక్కలుగా చేసి టీ, స్మూతీ లేదా కూరల్లో కలుపుకుని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు.

**అల్లం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు**

వాపు తగ్గింపు: శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించే యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు అల్లంలో ఉన్నాయి.

వికారం దూరం: ముఖ్యంగా ఉదయం వేళల్లో వికారం, గర్భవతులు, కీమోథెరపీ తీసుకునే వారిలో వికారపు లక్షణాలను తగ్గించడంలో అల్లం సమర్థవంతంగా పనిచేస్తుంది.

కండరాల నొప్పి నివారణ: క్రమం తప్పకుండా అల్లం తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

జీర్ణక్రియ: మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడేవారికి అల్లం మంచి మిత్రుడు. ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది.

రుతుక్రమ నొప్పి: నెలసరి సమయంలో వచ్చే కడుపు నొప్పిని తగ్గించడంలో అల్లం నొప్పి నివారణ మందుల వలే పనిచేస్తుందని చెప్పవచ్చు.

కొలెస్ట్రాల్ నియంత్రణ: నెలరోజుల పాటు రోజూ అల్లం తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయని తేలింది.

రోగనిరోధక శక్తి: అల్లంలోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి త్వరగా కోలుకోవడానికి ఇది సహాయపడుతుంది.

# ఫ్రిజ్‌ను ఇలా వాడాలి..



వేసవికాలంలో ఎక్కువగా ఫ్రిజ్‌ను వాడుతూ ఉంటాం. మంచినీళ్ల బాటిల్స్, పండ్లు, కూరగాయలు, వండిన పదార్థాలు..... ఇలా అన్నింటినీ ఫ్రిజ్‌లో పెడుతుంటాం. కానీ దాన్ని శుభ్రం చేయడానికి మాత్రం బద్ధకిస్తాం. ఇలా ఎక్కువగా వాడుతూ శుభ్రత విషయంలో అశ్రద్ధ వహిస్తే ఫ్రిజ్ పాడవడమే కాదు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ఫ్రిజ్‌ను వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం...

ఫ్రిజ్‌లో చల్లదనం పెరిగితే ఫ్రీజర్‌లో పెద్ద మొత్తంలో ఐస్ పేరుకుంటుంది. అలాంటప్పుడు ఫ్రిజ్‌లోని థర్మోస్టాట్‌ను ఆపివేస్తే ఐస్ మెల్లగా కరుగుతుంది. అంతేగానీ చాకు, స్క్రూడ్రైవర్, చెంచాలతో ఐస్‌ను తొలగించే ప్రయత్నం చేయకూడదు. దీనివల్ల ఫ్రీజర్‌లోని అల్యూమినియం పైప్‌లు పగలడం, గ్యాస్ లీక్ అవడం లాంటి సమస్యలు ఏర్పడతాయి.

ఫ్రిజ్ వెనక భాగంలో ఉండే కాయిల్స్ మీద బూజు, దుమ్ము చేరకుండా చూసుకోవాలి. తరచూ వాటిని శుభ్రం చేస్తూ ఉండాలి. లేదంటే కంప్రెసర్ మీద భారం పడి ఫ్రిజ్ పనితీరు దెబ్బతింటుంది.

ఫ్రిజ్‌ను గోడకు ఆనించి కాకుండా కాస్త ఎడంగా ఉండేలా చూసుకోవాలి. వెనక భాగానికి గాలి తగిలితే వేడెక్కకుండా ఉంటుంది.

ఫ్రిజ్ ఆన్‌లో ఉన్నప్పుడు దాన్ని కదపకూడదు. కంప్రెసర్ కింద ఉన్న బాక్సులో ఎప్పుడూ నీళ్లు ఉండేలా చూసుకోవాలి. లేదంటే కంప్రెసర్ వేడెక్కి కాలిపోవచ్చు.

ఫ్రిజ్‌లో నుంచి పదార్థాలను బయటికి తీసుకువచ్చినప్పుడు వాటి మీద బ్యాక్టీరియా పెరుగుతుంది. వాటిని మళ్లీ ఫ్రిజ్‌లో పెడితే ఆ బ్యాక్టీరియా పెరిగి అనారోగ్య సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి మనకు అవసరమైనంత వరకు మాత్రమే ఫ్రిజ్ నుంచి తీసుకోవాలి.

ఫ్రిజ్ అరల్లో ముందు కంటే వెనక భాగంలో ఎక్కువ చల్లదనం ఉంటుంది. ఎక్కువ రోజులు నిల్వ ఉండాలి అనుకున్నవాటిని వెనక పెట్టాలి. అరల మీద ప్లాస్టిక్ షీట్లు వేస్తే వాటిని శుభ్రం చేయడం తేలికగా ఉంటుంది.

ఒక్కోసారి ఫ్రిజ్ నుంచి దుర్వాసన వస్తూ ఉంటుంది. అలాంటప్పుడు ఫ్రిజ్‌లో పాడైన కూరగాయలు లేదా పండ్లు ఏవైనా ఉన్నాయేమో చూసి వాటిని వెంటనే తొలగించాలి. ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉన్న పదార్థాలను తీసివేయాలి.

### బరువు తగ్గడానికి చెమటలు చిందించనక్కర్లేదు

# రోజూ ఉదయం ఫ్రూట్ వాటర్ తాగితే చాలు



వేసవిలో పైనాపిల్ వాటర్ తాగడం వల్ల బాడీ హైడ్రేట్ అవుతుంది. పైనాపిల్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి సులువుగా జీర్ణమైపోతుంది. అయితే..ఈ పైనాపిల్ వాటర్ ని తయారు చేయడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం కూడా లేదు. కేవలం ఓ పది నిముషాలు కేటాయిస్తే చాలు. చాలా సులువుగా దీన్ని తయారు చేసుకోవచ్చు.

బరువు తగ్గడానికి చెమటలు చిందించనక్కర్లేదు, రోజూ ఉదయం ఫ్రూట్ వాటర్ తాగితే చాలు

పైనాపిల్. ఈ పండు పేరు చెబుతుంటూనే నోరూరిపోతుంది. కట్ చేయడానికి కాస్త ఇబ్బందిగానే అనిపించినా టేస్ట్ మాత్రం అందరికీ నచ్చేస్తుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. సులువుగా జీర్ణమవడంతో పాటు శక్తినీ అందిస్తుంది. అయితే ఇలా ముక్కలు తింటేనే కాదు. పైనాపిల్ తో తయారు చేసుకోగలిగే ఓ డ్రింక్ తోనూ ఎన్నో ప్రయోజనాలుంటాయి. న్యూట్రిషనిస్ట్ లు దీన్ని రీఫ్రెషింగ్ డ్రింక్ అని చెబుతుంటారు. అంతగా శరీరానికి ఎనర్జీని ఇస్తాయి పైనాపిల్ వాటర్. జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడం



నుంచి మొత్తంగా రోగ నిరోధక శక్తి పెంచడం వరకూ ఎన్నో లాభాలున్నాయి.

ఫిట్ నెస్ కోసం, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వాళ్లు క్రమం తప్పకుండా తాగితే ఆరోగ్యంతో పాటు చర్మం కూడా అందంగా మెరిసిపోతుంది. వేసవిలో ఈ పైనాపిల్ వాటర్ తాగడం వల్ల బాడీ హైడ్రేట్ అవుతుంది. పైనాపిల్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి కాబట్టి సులువుగా జీర్ణమైపోతుంది. అయితే..ఈ పైనాపిల్ వాటర్ ని తయారు చేయడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం కూడా లేదు. కేవలం ఓ పది నిముషాలు కేటాయిస్తే చాలు. చాలా సులువుగా దీన్ని తయారు చేసుకోవచ్చు.

వేసవి కాబట్టి ఎక్కువ నీళ్లు తీసుకోక తప్పదు. బాడీ హైడ్రేటెడ్ గా ఉండాలంటే నీళ్లు తాగాల్సిందే. అయితే ఇలా ఊరికే రుచీ పచీ లేని నీళ్లు ఏం తాగుతాం అనుకునే వాళ్లకి ఈ పైనాపిల్ వాటర్ మంచి ఆప్షన్. నిజానికి మన శరీరంలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. సరైన మోతాదులో నీళ్లు తీసుకుంటేనే మెటబాలిజం సరిగ్గా ఉంటుంది. ఇక కేలరీలు,



షుగర్ తక్కువగా ఉన్న పైనాపిల్ వాటర్ తీసుకుంటే ఇంకా మంచిది. చక్కెర ఎక్కువగా వేసిన జ్యూస్ లు, కూల్ డ్రింక్స్, సోడాలు తాగే బదులు ఈ వాటర్ తాగితే ఎంతో ఆరోగ్యకరం. ఫిట్ నెస్ రొటీన్ లో భాగంగా పైనాపిల్ వాటర్ తాగితే చాలా తొందరగా ఫలితాలు చూడొచ్చు.

**ఎలా తయారు చేసుకోవాలి**

పైనాపిల్ వాటర్ తయారీకి రెండు పద్ధతులున్నాయి. అందులో మొదటిది చెప్పుకుందాం. ముందుగా తాజా పైనాపిల్ తీసుకోవాలి. పైన పొట్టు కట్ చేసి పండుని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. అయితే పైనాపిల్ పై ఉండే ఆకులను ముందుగా తుంచి చూడాలి. అవి సులువుగా విడిపోయాయంటే ఆ పండు తినేందుకు రెడీగా ఉందని అర్థం. అలాంటి పండునే సెలెక్ట్ చేసుకుని కట్ చేయాలి. ఓ పెద్ద గ్లాస్ లో నీళ్లు పోసి అందులో ఈ ముక్కలు వేయాలి. చాలా సేపటి వరకూ వాటిని అందులోనే ఉంచాలి. ఎంత ఎక్కువ సేపు నీళ్లలో ఉంటే అంత ప్రయోజనాలుంటాయి. పైగా ఇలా ఎక్కువ సమయం ఉంచడం వల్ల పైనాపిల్ లోని ఫ్లేవర్ అంతా నీళ్లకు బాగా పడుతుంది.

**ఎలా తాగాలి**


ఇలా ముక్కలు నానబెట్టిన ఈ నీళ్లను నేరుగా తాగొచ్చు. అయితే..కాస్తంత చల్లగా ఉండాలనుకుంటే ఐస్ యాడ్ చేసుకోవచ్చు. రోజూ పరిగడుపునే ఈ నీళ్లు తాగితే చాలా మంచిది. వీటిలో కార్బొహైడ్రేట్స్, సోడియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. సోడియం ఉండడం వల్ల ఎక్కువ సమయం పాటు ఈ నీళ్లు శరీరంలోనే ఉంటాయి. అంత త్వరగా చెమ లేదా యూరిన్ ద్వారా బయటకు వెళ్లిపోవు. ఫలితంగా ఎక్కువ మొత్తంలో పోషకాలు అందేందుకు అవకాశముంటుంది.

**ఇలా కూడా చేసుకోవచ్చు**

పైనాపిల్ వాటర్ ని తయారు చేసుకోడానికి మరో పద్ధతి కూడా ఉంది. ఊరికే ముక్కలు కోసి నీళ్లలో వేయడం అనేది ఓ విధానం. అలా కాకుండా పైనాపిల్ ముక్కల్ని మిక్సీ పట్టాలి. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల పిప్పి వస్తుంది. ఆ పిప్పిని పూర్తిగా ఫిల్టర్ చేయాలి. అయితే..పండు ముక్కలతో పాటు నీళ్లు కూడా పోసి మిక్సీ పట్టాలి. మరీ జ్యూస్ లా కాకుండా కాస్తంత పల్చగా ఉండేలా చూసుకోవాలి. పిప్పిని వడబోసి ఈ నీళ్లను రోజూ తాగాలి. అయితే ఐస్ లేకుండా తాగితేనే మంచిది. ఒకవేళ చల్లగా కావాలనుకుంటే కుండలో ఉండే నీళ్లతో ఈ పైనాపిల్ వాటర్ తయారు చేసుకోవాలి.

**ఎన్ని లాభాలంటే**

పైనాపిల్ లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. గాయాలు త్వరగా మానిపోతాయి. పైగా ఈ విటమిన్ సి కారణంగా శరీరంలోని కణాలు డ్యామేజ్ కాకుండా ఉంటాయి. ఇక ఇందులోని మాంగనీస్ ఎముకలను బలంగా ఉంచుతుంది. ఫ్రాక్చర్స్ లాంటి ఇబ్బందులను తగ్గిస్తుంది. యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలుండడం వల్ల కీళ్ల నొప్పులు చాలా వరకూ తగ్గిపోతాయి.



పైనాపిల్ వాటర్ రెగ్యులర్ గా తాగడం వల్ల పొట్టలో డైజెస్టివ్ ఎంజైమ్స్ ఎక్కువగా విడుదలవుతాయి. ఇవి ఆహారాన్ని సులువుగా జీర్ణం చేస్తాయి. బాడీని హైడ్రేటెడ్ గా ఉంచడంతో పాటు బరువు తగ్గడంలోనూ తోడ్పడుతుంది. బాడీకి ఇది నేచురల్ డిటాక్స్ లా పని చేస్తుంది. లోపలి టాక్సిన్స్ ని బయటకు పంపేస్తుంది. ఎప్పుడైనా కడుపు నిండా భోజనం చేసినప్పుడు ఈ పైనాపిల్ వాటర్ తాగితే చాలా సులువుగా జీర్ణం అవుతుంది.

# అనారోగ్యానికి ఆహారంతో చెక్



మనకు చిన్నచిన్న అనారోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. ప్రతిదానికీ మందు బిళ్లలు మింగకుండా అందుబాటులో ఉండే ఆహారపదార్థాలు తీసుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చంటున్నారు నిపుణులు.

అనుకోకుండా జ్వరం వస్తే వెంటనే కొబ్బరినీళ్లు తాగాలి. దీనివల్ల ఒంటి వేడి తగ్గుతుంది.

కడుపులో వికారంగా అనిపిస్తే అల్లం రసం తీసుకోవాలి. మైకం వచ్చినట్లు అనిపిస్తే పుచ్చకాయ ముక్కలు తినాలి.

ముఖం మీద మొటిమలు ఎక్కువగా వస్తూ ఉంటే రోజుకు అయిదు బాదం పప్పులు తినాలి.

నీరసంగా అనిపిస్తే ఖర్జూరం, నిద్ర సరిగా పట్టకపోతే కివి పండ్లు తినడం వల్ల మంచి ప్రయోజనం కనిపిస్తుంది.

రక్తహీనతతో బాధపడేటప్పుడు పాలకూర తింటే ఫలితం లభిస్తుంది

కీళ్ల నొప్పులకు వాల్నట్, కంటి సమస్యలకు కేరట్, శ్వాసకోశ సమస్యలకు వెల్లుల్లి తినాలి.


పొడి చర్మానికి అవకాడో, నోటి దుర్వాసన తగ్గేందుకు యాపిల్ తినాలి.

జీర్ణాశయంలో అరుగుదలకు మిరియాల టీ, కొలెస్ట్రాల్ తగ్గడానికి ఓట్స్ తీసుకోవాలి.

కాలేయం ఆరోగ్యంగా ఉండేందుకు దుంపలు, కడుపు నొప్పిగా ఉంటే పండిన బొప్పాయి తినాలి. కండరాల వాపును నిరోధించేందుకు పసుపు ఔషధంలా పని చేస్తుంది.




# ప్రపంచ కుబేరుడు బిల్‌గేట్స్‌కు అరుదైన వ్యాధి



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రపంచ కుబేరుడు, మైక్రో సాఫ్ట్ కో ఫౌండర్ బిల్‌గేట్స్ అరుదైన వ్యాధితో బాధపడుతున్నారట. ఆ వ్యాధి కారణంగా ఆయన జనాలతో సరిగా కలవలేకపోతున్నారట. ఈ విషయాన్ని బిల్‌గేట్స్ కూతురు ఫోబీ గేట్స్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ' కాల్ హర్ డాడీ' ఇంటర్వ్యూలో 22 ఏళ్ల ఫోబీ గేట్స్ మాట్లాడుతూ.. ' నేను నా బాయ్ ఫ్రెండ్స్‌ను నాన్న దగ్గరకు తీసుకెళ్లే దాన్ని. ఆయన వారిని కలవడానికి చాలా ఇబ్బందిగా ఫీలయ్యే వాడు. నాకది తమాషాగా అనిపించేది. తనకు ఆస్పర్జర్ సిండ్రోమ్ ఉందని నాన్నచెప్పాడు. దాని గురించి విని నాకు నవ్వొచ్చింది' అని అంది. 69 ఏళ్ల బిల్‌గేట్స్ ఓ జాతీయ మీడియాకు తన వ్యాధిపై క్లారిటీ ఇచ్చారు. సదరు జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ' ఇప్పటి పరిస్థితుల్లో గనుక నేను పెరిగి ఉంటే.. కచ్చితంగా నాకు ఆటిజం ఉందని తేలేది. నేను ఆటిజం ఉందా.. లేదా.. అని టెస్టులు చేయించుకోలేదు. డాక్టర్లు నాకు ఆటిజం ఉందని టెస్టులు చేసి చెప్పలేదు. నా ప్రవర్తన ఎందుకలా ఉందో మా అమ్మానాన్నలకు అర్థం అయ్యేది కాదు. అది ఓ వ్యాధి అని తెలుసుకోవడానికి అప్పుడు అంత టెక్నాలజీ కూడా లేదు. చిన్నప్పుడు నా ప్రవర్తనతో వారు చాలా ఇబ్బందిపడేవారు.ఓ సారి మా అమ్మానాన్న నన్ను థెరపిస్ట్ దగ్గరకు తీసుకెళ్లారు. ఆయన నా ప్రవర్తనను మార్చడానికి చాలా ప్రయత్నించారు. నా లోపాన్ని పాజిటివ్‌గా చూపించడంలో విజయం సాధించాడు' అని అన్నారు. ఇక, ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ విషయానికి వస్తే.. ఈ వ్యాధి ఉన్న వారు చేసిన పనినే మళ్లీ మళ్లీ చేస్తూ ఉంటారు. ఇతరులతో మాట్లాడాలన్నా.. ఇతరులతో కలవాలన్నా ఇబ్బంది పడుతూ ఉంటారు. కొన్ని విషయాలపై వీరికి అమితమైన ఆసక్తి ఉంటుంది.

## దిగొస్తున్న బంగారం ధర
## హైదరాబాద్‌లో తులం రూ.2,180 డౌన్



**న్యూఢిల్లీ-నవభూమి:** నిన్నమొన్నటిదాకా ఆకాశమే హద్దుగా పరుగులు పెట్టిన బంగారం ధరలు.. ఇప్పుడు అంతే వేగంగా దిగొస్తున్నాయి. గురువారం ఒక్కరోజే హైదరాబాద్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు రూ.2,180 తగ్గి రూ.95,730 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం విలువ కూడా రూ.2,000 పడిపోయి రూ.87,750 వద్ద నిలిచింది. నిజానికి గత వారం రోజులుగా గోల్డ్ రేట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. అంతకుముందు తులం రేటు తొలిసారి లక్ష రూపాయల మార్కును దాటిపోయిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు, వివిధ కారణాలతో పతనమైన స్టాక్ మార్కెట్ల వల్ల దేశీయ మార్కెట్‌లో పుత్తడి ధరలు వరుసగా పెరుగుతూపోయాయి. అయితే అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వస్తున్న బలహీన సంకేతాల నడుమ ధరలు దిగువముఖం పడుతున్నాయి.

## కుప్పకూలుతున్న స్టాక్.. వరుసగా 16వ రోజూ లోయర్ సర్క్యూట్.. పాపం ఇన్వెస్టర్లు..!




**న్యూఢిల్లీ-నవభూమి:** సరైన స్టాక్ ఎంచుకోకపోతే పెట్టుబడిదారులకు ఎలాంటి నష్టాలు వస్తాయో చెప్పడానికి జెన్‌సోల్ ఇంజినీరింగ్ షేర్లు ఒక ఉదాహరణగా నిలుస్తున్నాయి. గత 16 ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్లు ప్రతి రోజూ పతనమవుతూ అది కూడా 5 శాతం చొప్పున లోయర్ సర్క్యూట్ కొడుతూ వచ్చాయి. ఇప్పుడు శుక్రవారం (మే 2) కూడా 5 శాతం క్షీణించి కొత్త కనిష్ట స్థాయిని తాకాయి. దీంతో ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. ఈ షేరు 5.01 శాతం పతనమై రూ. 73.42 వద్ద స్థిరపడింది. ఇదే ఈ స్టాక్ 52 వారాల కనిష్ట ధర కావడం గమనార్హం.

గత 16 సెషన్లుగా ఈ స్టాక్ వరుసగా పతనమవుతూ వస్తోంది. ఈ సమయంలోనే ఏకంగా 54.60 శాతం నష్టపోయింది. ఒకప్పుడు ఉవ్వెత్తున ఎగిసిన ఈ షేరు, తన 52 వారాల గరిష్ట స్థాయి రూ. 1,124.90 నుంచి ఏకంగా 93 శాతానికిపైగా కుప్పకూలింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఈ స్టాక్ 90 శాతానికి పైగా నష్టపోగా, గత ఆరు నెలల్లో 91 శాతం పతనమైంది. గురువారం 'మహారాష్ట్ర దినోత్సవం' సందర్భంగా ఈక్విటీ మార్కెట్లు మూతపడ్డాయి. అయితే, శుక్రవారం తిరిగి ప్రారంభమైన వెంటనే అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.

జెన్‌సోల్, బ్లూస్మార్ట్ ప్రమోటర్లు అయిన సోదరులు అన్మోల్ సింగ్ జగ్గీ, పునీత్ సింగ్ జగ్గీలు సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) చర్యలు ఎదుర్కొంటున్నారు. ఈవీ కొనుగోలు కోసం తీసుకున్న రుణ నిధులను మళ్లించారనే ఆరోపణలపై సెబీ వీరిపై దృష్టి సారించింది. సెబీ ఇప్పటికే ఈ ఇద్దరినీ మూలధన మార్కెట్ నుంచి నిషేధించింది. లిస్టెడ్ కంపెనీలలో ఎలాంటి పదవులు చేపట్టకుండా వారిపై నిషేధం విధించింది. జెన్‌సోల్ ఇంజినీరింగ్ ప్రధానంగా సోలార్ కన్సల్టింగ్ సేవలు, ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ సేవలు, ఎలక్ట్రిక్ వాహనాల లీజింగ్ వంటి వ్యాపారాల్లో ఉంది. జెన్‌సోల్, బ్లూస్మార్ట్ నిధుల మళ్లింపు, షేర్ల ధరల తారుమారుకు సంబంధించి సెబీకి జూన్ 2024లో ఫిర్యాదు అందింది. అప్పటి నుంచి సెబీ ఈ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. దీనికి తోడు, జెన్‌సోల్ ఇంజినీరింగ్ ప్రకటించిన 1:10 స్టాక్ స్ప్లిట్‌ను కూడా సెబీ నిలిపివేయాలని ఆదేశించింది.ఒక్క చిన్న ప్రకటన, ఒక ఆరోపణ ఒక కంపెనీ షేర్లను ఎంతలా కుప్పకూల్చగలదో ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది. సరైన పరిశీలన లేకుండా, కేవలం ఊహాగానాలపై ఆధారపడి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే ఇన్వెస్టర్లు ఎంత భారీగా నష్టపోతారో జెన్‌సోల్ షేర్ల పతనం కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది. సెబీ తీసుకున్న చర్యలు కంపెనీ భవిష్యత్తుపై మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. దీంతో ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారికి దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

## కాగ్నిజెంట్‌లో 25,000 మంది ఫ్రెషర్ల హైరింగ్




**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ ఏడాది ప్రాంగణ నియామకాల ద్వారా 20,000 మంది ఫ్రెషర్లను చేర్చుకోనున్నట్లు అమెరికాలోని న్యూజెర్సీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో ఫ్రెషర్లకు ఉద్యోగాలివ్వనున్నట్లు కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ ఎస్ వెల్లడించారు. బలమైన మానవ వనరుల వ్యవస్థ నిర్మాణంతో పాటు గడిచిన రెండేళ్లలో పెరిగిన మేనేజ్డ్ సర్వీసెస్ ప్రాజెక్టులు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్‌కు మద్దతుగా ఫ్రెషర్ల నియామకాలను పెంచాలనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కంపెనీ ఫ్రెషర్ల నియామకాలతో పాటు ఏఐ ద్వారా ఉత్పాదకత పెంపు, మానవ వనరులను మరింత మెరుగ్గా వినియోగించుకోవడంపై దృష్టి సారించిందన్నారు. ఈ మార్చి 31 నాటికి కాగ్నిజెంట్‌లో మొత్తం 3,36,300 మంది ఉద్యోగులున్నారు. అందులో 85 శాతానికి పైగా కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో పనిచేస్తున్నారు.

త్రైమాసిక ఆదాయం 510 కోట్ల డాలర్లు: మార్చితో ముగిసిన త్రైమాసికంలో కాగ్నిజెంట్ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.45 శాతం పెరిగి 510 కోట్ల డాలర్లకు చేరింది. ఈ ఏడాది మొత్తానికి ఆదాయ వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 2.6-5.1 శాతం నుంచి 3.9-6.4 శాతానికి పెంచింది. 2025లో మొత్తం 2050-2,100 కోట్ల డాలర్ల రాబడి నమోదు కావచ్చని సంస్థ అంచనా వేసింది.

# డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్‌ను విడుదల చేసిన ఐటీసీ డెర్మాఫిక్ .. ఇండియన్ స్కిన్




**న్యూఢిల్లీ-నవభూమి:**పలు సంవత్సరాలుగా, భారతీయ మహిళలు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన చర్మ సంరక్షణ పరిష్కారాలపైనే ఆధారపడుతూ వచ్చారు- అవి ఎప్పుడూ తమ ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఉండవు. నేడు, ఐటీసీ డెర్మాఫిక్ డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించడం ద్వారా చర్మ సంరక్షణ విధానాన్ని పూర్తిగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఇది భారతీయ చర్మ ఆరోగ్యం ప్రత్యేకత, దాని సంరక్షణను పరిష్కరించేందుకు అనుకూలీకరించిన పరిష్కారాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించేందుకు, తెలియజేసేందుకు మరియు అవగాహనను పెంపొందించేందుకు అంకితమై ఉంటుంది. ఇందులో భాగంగా...తన ప్రయత్నంగా, ఇండియన్ స్కిన్ ప్రత్యేకతను అధ్యయనం చేసేందుకు బ్రాండ్ వినూత్నమైన డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్‌ను కాంటార్ సహకారంతో ఒక సమీక్షను నిర్వహించింది.భారతీయ చర్మం ప్రత్యేకమైనది. ఇతర జాతుల ప్రజలతో పోల్చితే విభిన్నంగా ఉంటుంది- డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్ భారతీయ చర్మానికి సంబంధించిన వాస్తవాలను వెలికితీసింది. భారతీయ చర్మానికి సంబంధించిన ప్రత్యేక ఆందోళనలకు ప్రత్యేకమైన పరిష్కారాలు, ఆవిష్కరణలు ఎలా అవసరమో విలువైన అభిప్రాయాలను, సూచనలను అందిస్తుంది. నాలెడ్జ్ సెంటర్, ఇండియన్ స్కిన్ హెల్త్ నివేదిక కలిసి భారతదేశ చర్మ సంరక్షణ ప్రయాణంలో ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి- భారతీయుల చర్మాన్ని శాస్త్రీయ పరిశోధన, వినియోగదారుల దృష్టి కేంద్రానికి తీసుకువచ్చే లక్ష్యాన్ని ఇది కలిగి ఉంది.

ఐటీసీ లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి మాట్లాడుతూ, "భారతీయుల చర్మం ప్రత్యేకమైనది. వాటికి అనుకూలీకరించిన పరిష్కారాలు అవసరం. డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించడం ద్వారా, భారతీయుల చర్మం విభిన్న లక్షణాలపై అవగాహనను, జాగృతికి పెంపొందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ చొరవ ద్వారా, ఐటీసీ డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్ భారతీయ వినియోగదారుల నుంచి విలువైన అభిప్రాయాలను తీసుకుంటుంది. ఇది భారతీయుల చర్మం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన చర్మ సంరక్షణ పరిష్కారాల అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఐటీసీ డెర్మాఫిక్ ఎల్లప్పుడూ అధునాతన ఆవిష్కరణలపై దృష్టి సారిస్తోంది. భారతీయుల చర్మంపై పరీక్షించిన విభిన్న ఉత్పత్తులను అందిస్తోంది. ఈ ప్రయత్నం భారతీయ వినియోగదారులకు వారి చర్మం కోసం సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకునేందుకు, జ్ఞానం మరియు పరిష్కారాలతో సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు" అని వివరించారు. భారతీయ చర్మాన్ని బాగా అర్థం చేసుకోవడానికి వీలు కల్పించే కొన్ని నిరూపిత ఫలితాలను ఈ నివేదిక ఆవిష్కరించింది.ముడతలను తరచుగా వృద్ధాప్యానికి మొదటి సంకేతంగా పరిగణిస్తారు. అలాగే, అర్థం చేసుకుంటారు. కానీ, నివేదిక ప్రకారం దాదాపు 50% మంది భారతీయ మహిళలు పిగ్మెంటేషన్ సమస్యను ఎదుర్కొంటారు. సమీక్షకు స్పందించిన వారిలో 74% మంది 30 ఏళ్లకు ముందే ఈ సమస్యను ఎదుర్కొన్నారు- సాధారణంగా ముడతలు రావడానికి చాలా కాలం ముందే ఈ సమస్య కనిపించింది. ఎందుకంటే, భారతీయ చర్మంలో ఎక్కువ కొల్లాజెన్‌లి ఉంటుంది. ఇది ముడతలను ఆలస్యం చేస్తుంది. కానీ, కాకేసియన్ల కన్నా భారతీయ చర్మంలో 50% ఎక్కువ మెలనిన్ ఉండటం వల్ల భారతీయులు పిగ్మెంటేషన్‌కు గురవుతారు."గ్లాస్ స్కిన్" వంటి పోకడల విషయానికి వస్తే ఈ అధ్యయనం ఆకాంక్ష, వాస్తవికత మధ్య ఆసక్తికరమైన అంతరాన్ని కూడా వెల్లడిస్తుంది. సమీక్షకు స్పందించిన వారిలో 98% మంది భారతీయ మహిళలు గ్లాస్ స్కిన్ కలిగి ఉండాలని కోరుకుంటున్నప్పటికీ, వాస్తవికత చాలా భిన్నంగా ఉంటుంది. స్వతంత్ర పరిశోధన పత్రాల ప్రకారం, చైనీయులతో పోల్చితే భారతీయ చర్మం పరిమాణం దాదాపు 4 రెట్లు పెద్దదిగా, రంధ్రాల 5 రెట్లు ఎక్కువ సాంద్రతను కలిగి ఉంటాయి. పెద్ద మరియు ఎక్కువ సంఖ్యలో రంధ్రాలు భారతీయ చర్మం అసమాన ఆకృతి మరియు రూపాన్ని కలిగిస్తాయి. ఇది గ్లాస్ స్కిన్ సాధనను పటిష్టం చేస్తుంది. అయితే, వినియోగదారులకు ఈ ప్రత్యేకమైన ఇండియన్ స్కిన్ లక్షణాల గురించి తెలియదు. ఎందుకంటే, డెర్మాఫిక్ ఇండియన్ స్కిన్ హెల్త్ రిపోర్ట్ ప్రకారం కేవలం 7% మంది మాత్రమే పెద్ద రంధ్రాలను ఒక ముఖ్యమైన ఆందోళనగా భావిస్తున్నారు. భారతీయుల చర్మం కాకేసియన్ల కన్నా ఎక్కువ కొల్లాజెన్‌లి కలిగి ఉన్నప్పటికీ, మనకు బలహీనమైన చర్మ అవరోధాలు, తేమను తక్కువగా నిలుపుకోగలగడంలి తదితర సమస్యలు ఉన్నాయి. దీనితో చర్మం ఎక్కువగా పొడిబారుతుంది. సహజ మాయిశ్చరైజింగ్ కారకం తక్కువగా ఉండటం వల్ల కాకేసియన్ చర్మంతో పోలిస్తే భారతీయుల చర్మం పొడిబారడం గురించి ఎక్కువగా ఆందోళన చెందుతుందిలి - 80% మంది మహిళలు పర్యావరణ కారకాల వల్ల పొడిబారడం అనుభవిస్తారు మరియు 87% మంది మాయిశ్చరైజింగ్ తర్వాత కూడా కళ్ల కింద పొడిబారడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇది సమతుల్య హైడ్రేషన్ అవసరాన్ని వెల్లడిస్తుంది.

ఈ కీలక ఫలితాలకు మించి, నివేదిక అనేక ఇతర ఇన్‌సైట్లను వెల్లడిస్తుంది:

సూర్యుడు, టాన్ మరియు సున్నితత్వం: కాకేసియన్ చర్మంతో పోలిస్తే భారతీయుల చర్మంలో 50% ఎక్కువ మెలనిన్ ఉంటుంది. దానితో భారతీయ చర్మంలో టానింగ్ ఎక్కువగా ఉంటుంది. కాకేసియన్ చర్మం తరచుగా సూర్యరశ్మిని ఎదుర్కొంటుంది. అలాగే, 81% మంది మహిళలు సన్‌బర్న్ కన్నా టానింగ్ విషయాన్నే ఎక్కువ ప్రస్థావించారు.

మొటిమల ప్రాబల్యం: మొటిమలు కాకేసియన్ల కన్నా మనకు పెద్ద ఆందోళన. మన చర్మంపై రంధ్రాలు పెద్దవిగా ఉంటాయి. ఇవి ఎక్కువ సెబమ్ స్రావం కారణంగా వస్తాయి. ఇది ఎక్కువ మొటిమల వ్యాప్తికి దారితీయవచ్చు. సమీక్షకు స్పందించిన వారిలో 68% మంది మహిళలకు మొటిమలు ఒక ప్రధాన ఆందోళనగా మిగిలిపోయాయి. అలాగే, 20-25 సంవత్సరాల వయస్సు గల వారిలో 94% మంది బ్రేక్‌అవుట్‌లతో పోరాడుతున్నారు. ఇది కేవలం టీనేజ్ సమస్య కాదని హైలైట్ చేస్తుంది.

# త్వరలో రాబోతున్న విండ్సర్




**న్యూఢిల్లీ-నవభూమి:** %MG% విండ్సర్ %PRO% చేరికతో తమ విండ్సర్ పోర్ట్ ఫోలియో యొక్క విస్తరణను %JSW MG% మోటార్ ఇండియా, ఈరోజు ప్రకటించింది. కొత్త మరియు ఆధునిక ఫీచర్ల చేరికతో కస్టమర్లకు మరిన్ని ఎంపికలు అందచేయడం ద్వారా MG విండ్సర్ ప్రాచుర్యాన్ని మెరుగుపరచడానికి ఇది వాగ్ధానం చేసింది.MG విండ్సర్ తమ మొత్తం విలువ ప్రతిపాదన కోసం విస్తృతంగా కస్టమర్ల ఆమోదం పొందింది. మరిన్ని ఫీచర్ల కోసం కస్టమర్ల డిమాండ్ తో కలిసి, ఇది MG విండ్సర్ PROని ప్రారంభించడానికి కారు తయారీ దార్లను ప్రోత్సహించింది. ఇది కస్టమర్లకు మరిన్ని టెక్ ఫీచర్ల శ్రేణిని, మెరుగుపరిచిన భద్రతను, కొత్త కేబిన్ అనుభవం, మెరుగుపరిచిన సౌకర్యం, తాజా స్టైల్ అంశాలను, సరికొత్త బ్యాటరీ ప్యాక్ ను అందిస్తుంది,MG విండ్సర్, భారతదేశపు 1వ ఇంటిలిజెంట్ ఇది SUV యొక్క విలక్షణతతో సిడాన్ విస్తరణను జోడించి, విలువ మరియు స్థాయిని కోరుకునే అర్హులైన వినియోగదారుల కోసం ప్రీమియం ఆఫరింగ్ అందిస్తోంది. ఈ ఇంటిలిజెంట్ CUV EV శ్రేణిలో అంతరాయం కలిగించింది మరియు ఆటోమోటివ్ పరిశ్రమలో ఆధునిక అద్భుతంగా అభివృద్ధి చెందింది, సౌకర్యం, స్టైల్, టెక్నాలజీల సారాంశం గ్రహించింది.

# పాక్ ఆంక్షలు.. ఎయిర్ ఇండియాకు రూ.వేల కోట్ల నష్టం..!




**న్యూఢిల్లీ-నవభూమి:**పెహల్‌గామ్ ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. భారత్‌కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కు భారీ నష్టం వాటిల్లనుంది. ఏడాదికి ఏకంగా 600 మిలియన్ డాలర్లు (రూ.5 వేల కోట్లు) నష్టం వాటిల్లుతుందని అంచనా. ఈ మేరకు జాతీయ మీడియాలో వరుస కథనాలు వెలువడుతున్నాయి.గత నెల 22న పెహల్‌గామ్‌లోని మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ దాడిలో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. దాయాది దేశంపై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం ప్రతీకార చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భారత విమానయాన సంస్థలకు తమ గగనతలాన్ని మూసివేసింది. ఈ నిర్ణయంతో భారత్‌కు చెందిన విమానయాన సంస్థలపై పెను భారం పడనుంది. పాక్ చర్యతో భారత్‌లోని ప్రముఖ ఏవియేషన్ దిగ్గజం ఎయిరిండియాకు వేలకోట్ల నష్టం వాటిల్లింది.పాక్ గగనతలంపై భారత విమానాల రాకపోకలపై నిషేధం కారణంగా విమానాలు వేరే మార్గాల గుండా ప్రయాణిస్తున్నాయి. ఫలితంగా ప్రయాణ సమయం పెరిగింది. ముఖ్యంగా ఇంధనం ఖర్చు భారంగా మారింది. ఏడాది పాటూ ఇదే పరిస్థితి కొనసాగితే తమ సంస్థకు 591 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఎయిర్ ఇండియా అంచనా వేసింది. ఈ నష్టం నుంచి బయటపడేందుకు ప్రభుత్వం రాయితీ ఇవ్వాలని కోరుతూ విమానయాన శాఖకు ఎయిరిండియా యాజమాన్యం లేఖ రాసినట్లు సమాచారం. ఎయిర్ ఇండియా సహా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు కూడా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ తలమునకలవుతోంది.

# హైదరాబాద్ ఆఫీస్ ఖాళీ

**న్యూఢిల్లీ-నవభూమి:** హైదరాబాద్‌లో కార్యాలయ స్థలాలకు పెద్దగా ఆదరణే లేకుండాపోయింది. ఒకప్పుడు దేశంలోని ప్రధాన నగరాలను వెనక్కి నెడుతూ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో దూసుకుపో యిన రాష్ట్ర రాజధాని నగరానికి ఇప్పుడు డిమాండ్ కనిపించడం లేదు. ఏడాదిన్నర క్రితం వరకు హైదరాబాద్‌లో ఆఫీస్‌ను ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం చూపిన కార్పొరేట్లు.. ప్రస్తుతం ఆసక్తి చూపించడం లేదు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. 284 లక్షల చదరపు అడుగుల్లో..దేశంలోని 7 ప్రధాన నగరాల ఆఫీస్ స్పేస్ మార్కెట్‌పై వెస్టియన్ సర్వే చేసింది. దీని వివరాల ప్రకారం హైదరాబాద్‌లోనే గరిష్ఠంగా కార్యాలయ స్థలాలు వృథాగా పడిపోయి ఉన్నట్టు తేలింది. ఏకంగా 284 లక్షల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ ఖాళీగా ఉన్నదని వెస్టియన్ ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ ఏడాది మార్చి నాటికి హైదరాబాద్‌లో మొత్తం అందుబాటులో ఉన్న ఆఫీస్ స్పేస్ 1,620 లక్షల చదరపు అడుగులు. ఇందులో 284 లక్షల చదరపు అడుగులు ఖాళీగానే ఉన్నది. ఇది మొత్తం స్టాక్‌లో 17.5 శాతానికి సమానం. కార్పొరేట్ కంపెనీలు అద్దెకు తీసుకొనేందుకు పెద్దగా ఆసక్తి చూపట్లేదని వెస్టియన్ పేర్కొన్నది. కాగా, గతంలోనూ ఆయా నగరాల్లో ఆఫీస్ స్పేస్ ఖాళీలుండేవి. అయితే హైదరాబాద్‌లో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపించేది. దాంతో ఆఫీస్ స్పేస్ గిరాకీలో నగరం ఎప్పుడూ టాప్‌లో ఉండేది. మిగతా నగరాలతో పోల్చితే లీజింగ్ పెద్ద ఎత్తున జరిగేది మరి. కానీ మారిన పరిస్థితులతో ఇప్పుడు ఖాళీల్లో టాప్‌లో ఉంటున్నది.ఇప్పటికే నిర్మాణం పూర్తయ్యి అందుబాటులో ఉన్న ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉండటంతో కొత్త నిర్మాణాలు దాదాపుగా ఆగిపోయాయి. రియల్టర్లు, ఆఫీస్ స్పేస్ నిర్మాణ కంపెనీలు నూతన ప్రాజెక్టులకు దూరంగా ఉంటున్నాయి. ఫలితంగా సిమెంట్, ఉక్కు, ఇతర నిర్మాణ అనుబంధ రంగాలు కుదేలయ్యాయి. వాటిమీద ఆధారపడుతున్న పరిశ్రమలు, వ్యాపారులు, ఉద్యోగులు, కూలీల భవిష్యత్తు ఆందోళనలో పడింది. నిజానికి హైదరాబాద్‌లో ఖాళీగా ఉన్న కార్యాలయ స్థలాలు మునుపు ఇంకా ఎక్కువ (19 శాతం)గానే ఉండేవి. కానీ కొత్త ప్రాజెక్టులు రాకపోవడంతో ఇవి కాస్త తగ్గాయి. కాగా, హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, పుణె నగరాలపై వెస్టియన్ సర్వే చేసింది.దేశంలోని ప్రధాన నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఆఫీస్ స్పేస్ ఖాళీలు. ఆ తర్వాత ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఉన్నాయి.బెంగళూరు (2,805 లక్షల చదరపు అడుగులు) తర్వాత ఎక్కువగా ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉన్నది హైదరాబాద్ (1,620 లక్షల చదరపు అడుగులు)లోనే.

బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో జోరుగా డిమాండ్-సైప్లై. ఇప్పుడు డిమాండ్ లేకపోవడంతో సైప్లై కూడా ఆగిపోయింది.ఈ ఏడాది జనవరి-మార్చిలో దేశీయంగా ఆఫీస్ స్పేస్ లీజింగ్ 34 శాతం పెరిగి 179.6 లక్షల చదరపు అడుగులకు చేరిక.జీసీసీలు, ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, బ్యాంకింగ్, ఆర్థిక, బీమా రంగాల నుంచి కనిపించిన డిమాండ్.

ఉమ్మడి రాష్ట్రంలో నత్తనడకన సాగిన అభివృద్ధి.. విభజన అనంతరం తెలంగాణలో పరుగులు పెట్టింది. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాలు అన్ని రంగాలను బలపర్చాయి. ఐటీ, ఫార్మా, ఆటో, ఏవియేషన్, డిఫెన్స్ ఇలా కీలక రంగాలు వృద్ధిపథంలో పయనించాయి. ఇది ఇక్కడి నిర్మాణ రంగానికి ఊహించని స్థాయిలో డిమాండ్‌ను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా ఆఫీస్ స్పేస్‌కు గిరాకీని అమాంతం పెంచేసింది. దేశ, విదేశీ సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు భారీగా ముందుకొచ్చాయి. భారత్‌లోకి రావాలంటే హైదరాబాద్‌నే ప్రధాన కేంద్రంగా చేసుకోవాలన్నంతగా డిమాండ్ నెలకొన్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఈ క్రమంలోనే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి అనేక సంస్థలు హైదరాబాద్‌లో బడాబడా ఆఫీసులను తీసుకొచ్చాయి.

## బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయోచ్..ఎంతకు చేరాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే మే 2, 2025న దేశంలో బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా పైపైకి చేరిన వీటి ధరలు ఇప్పుడు కాస్త ఊపిరి పీల్చుకునేలా చేశాయి. ఈ ధరల పతనం వెనుక అంతర్జాతీయ మార్కెట్‌లో జరిగిన మార్పులే కీలకమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి చర్చలకు అవకాశాలు కనిపించడం వంటి అంతర్జాతీయ పరిణామాలు ఈ ధరల తగ్గుదలకు కారణమయ్యాయి. అంతేకాక, అమెరికా డాలర్ బలపడటం వల్ల బంగారం వంటి సురక్షిత పెట్టుబడులపై డిమాండ్ తగ్గింది.

గుడ్ రిటర్న్ వెబ్ సైట్ ప్రకారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు

%హైదరాబాద్: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,720, వెండి కిలో ధర రూ.1,06,900

ఢిల్లీ: 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.87,890, 24 క్యారెట్ల బంగారం రూ.95,870, వెండి కిలో రూ.97,900

ముంబై: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.95,720, వెండి కిలో రూ.97,900

చెన్నై: 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.87,740, 24 క్యారెట్ల బంగారం రూ.95,720, వెండి కిలో రూ.1,06,900

విజయవాడ: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.95,720, వెండి కిలో ధర రూ.1,06,900

ఈ ధరలు స్థానిక పన్నులు, ఎక్సైజ్ సుంకాల ఆధారంగా ఆయా ప్రాంతాలను బట్టి మారుతుంటాయి.


**ధరలు తగ్గడానికి కారణాలు**

ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వాయిదా పడటం, గ్లోబల్ మార్కెట్లో బంగారం ధర ఔన్స్‌కు %వి%2,500 స్థాయికి చేరడం కూడా ఈ ధరల క్షీణతకు దోహదపడ్డాయి. అక్షయ తృతీయ సీజన్‌లో బంగారం కొనుగోళ్లు భారీగా జరిగినప్పటికీ, ధరలు తగ్గడం వల్ల కొనుగోలుదారుల్లో ఉత్సాహం కనిపించింది. ఈ సందర్భంగా జ్యువెలర్స్ వంటి సంస్థలు 25% వరకు తగ్గింపు ఆఫర్లను ప్రకటించడం కూడా మార్కెట్‌లో డిమాండ్‌ను పెంచింది.


**ఇప్పుడు సరైన సమయమా**

ధరలు తగ్గిన ఈ సమయంలో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని చెప్పవచ్చు. కానీ ధరలు మరింత తగ్గే అవకాశం ఉందా లేదా అని పరిశీలించడం కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. అయితే దీర్ఘకాలిక పెట్టుబడిగా బంగారం ఎప్పుడూ సురక్షితంగా ఉంటుందని అంటున్నారు. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు ఈ మార్పుకు దోహదపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, బలహీనపడుతున్న డాలర్ సహా పలు అంశాలు దేశంలో బంగారం ధరలు తగ్గేందుకు సహకరిస్తాయి. దీంతోపాటు బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గింపు, బంగారం నిల్వల పెరుగుదల వంటి అంశాలు కూడా వీటి రేట్ల తగ్గింపు విషయంలో కీలక పాత్ర పోషిస్తాయి.

## వాహన విక్రయాలు అంతంతే



**న్యూఢిల్లీ-నవభూమి:** మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహకరంగా ఉన్నప్పటికీ గడిచిన నెలలో వాహన విక్రయాలు ఆశించిన స్థాయిలో నమోదయ్యాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థలు మారుతి సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా విక్రయాలు పెరగగా.. టాటా మోటర్స్, హ్యుందాయ్ సేల్స్ తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ మహీంద్రా రెండో స్థానానికి, టాటా మోటర్స్ మూడో స్థానానికి ఎగబాకింది. కానీ, రెండో స్థానంలో కొనసాగిన హ్యుందాయ్ ఈసారి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది. మారుతి అమ్మకాలు ఏడు శాతం అధికమయ్యాయి.



## మంగళూరులో హై అలర్ట్.. ఎందుకంటే..





**బెంగళూరు-నవభూమి:**కర్ణాటకలోని మంగళూరులో రౌడీ షీటర్ సుహాస్ శెట్టిని గురువారం కొందరు దుండగులు రద్దీగా ఉన్న రోడ్డుపై ఘోరంగా నరికి చంపారు. ఈ హింసాత్మక ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో అధికారులు సెక్షన్ 163 కింద మంగళూరులో నిషేధాజ్ఞలు విధించారు. మే 2 నుంచి 4 వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి.ముప్పై ఏళ్ల సుహాస్ శెట్టి 2022లో ఫాజిల్ హత్య కేసులో A1 నిందితుడిగా ఉన్నాడు. బీజేపీ కార్యకర్త ప్రవీణ్ నెట్టారు హత్యకు ప్రతీకారంగా సూరత్కల్‌కు చెందిన ఫాజిల్ ను సుహాస్ హత్య చేశాడనే ఆరోపణలున్నాయి. దీంతో సుహాస్ ను అంతమొందించేందుకు కొందరు చాన్నాళ్లుగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గతంలోనూ బాజ్పేలో జరిగిన దాడిలో తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడిన సుహాస్.. ఈ సారి తప్పించుకోలేకపోయాడు. నగరంలోని బాజ్పే కిన్నిపదవు సమీపంలో ఐదుగురు వ్యక్తులు కలిసి సుహాస్ ను దారుణంగా చంపారు. ఆ దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. సుహాస్ హత్య జరిగిన కొన్ని నిముషాల్లోనే Troll_mayadiaka అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 'Finish అనే పోస్ట్ తో పాటు హత్య వీడియోను హంతకులు షేర్ చేశారు. నెక్ట్స్ వికెట్ కూడా త్వరలోనే పడబోతోంది అంటూ పోస్ట్ చేయడంతో మంగళూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## వివాదాస్పద క్రికెటర్‌పై మూడు సంవత్సరాల బ్యాన్..



**న్యూఢిల్లీ-నవభూమి:**మొగుడు కొట్టినందుకు కాదు.. అత్త నవ్వినందుకు ఆవిడ బాధపడిందనే తెలుగు సామెతను గుర్తుచేసేలా కేరళ క్రికెట్ సంఘం (కేసీఏ) ఓ మాజీ క్రికెటర్ పై చర్యలు తీసు కుంది.. అసలు ఆ చర్య తీసుకుంటే ఎంత..? తీసుకోకుంటే ఎంత? అనే పరిస్థితుల్లో కేసీఏ నిర్ణయం వివాదాస్పదం అవుతోంది. శ్రీశాంత్ గుర్తున్నాడా? టీమ్ ఇండియా మాజీ ఆటగాడు. వివాదాస్పద ప్రవర్తనకు తోడు ఫిక్సింగ్ ఆరోపణలతో పలుసార్లు వార్తల్లో నిలిచాడు. బీసీసీఐ నుంచి నిషేధానికి గురయ్యాడు. అలాంటి శ్రీశాంత్.. సిక్స్ కొట్టు.. 6 పేదిళ్లలో దీపం పెట్టు..ఐపీఎల్ టీమ్ వినూత్న నిర్ణయం శ్రీశాంత్ ప్రత్యేకత ఏమంటే అతడు కేరళ నుంచి టీమ్ ఇండియాకు ఆడిన క్రికెటర్. మంచి పేస్ ఉన్న అతడు కొన్ని మ్యాచ్ లను గెలిపించాడు కూడా. పైగా 2007 తొలి టి20 ప్రపంచ కప్ ఫైనల్ లో పాకిస్థాన్ పై శ్రీశాంత్ పట్టిన క్యాచ్ ఎప్పటికీ భారత అభిమానుల గుండెల్లో నిలిచి ఉంటుంది. 2011 వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులోనూ సభ్యుడైన శ్రీశాంత్ అరుదైన ఘనత అందుకున్నడు. అయితే, ఫామ్ కోల్పోయి జట్టుకు దూరమైన అతడు.. ఫిక్సింగ్ తో శాశ్వతంగా దూరమయ్యాడు. చివరకు సినిమాల్లోనూ నటించాడు. తమ రాష్ట్రానికి చెందిన శ్రీశాంత్ ను కేరళ ప్రజలు బాగా ఆరాధిస్తారు. అయితే, తాజాగా అతడిపై కేరళ క్రికెట్ సంఘం (కేసీఏ) చర్యలు తీసుకుంది. మూడేళ్లు సస్పెండ్ చేసింది. కేరళ క్రికెట్ లీగ్ లో కొల్లం ఏరీస్ ఫ్రాంచైజీకి శ్రీశాంత్ కో ఓనర్. కాగా, గత ఏడాది జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కేరళ జట్టు నుంచి శాంసన్ ను తప్పించడంపై శ్రీశాంత్ విమర్శలు చేశాడు. దీంతో సంజూను చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయలేదని ఆరోపించాడు. దీనిపై కేరళ క్రికెట్ సంఘం ఆగ్రహానికి గురైంది. గత నెల 30న జరిగిన సమావేశంలో శ్రీశాంత్ పై సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. తమ గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగించిందుకు శ్రీశాంత్ పై ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని కేసీఏ వివరించింది. సంజూ తండ్రిపై కేసు.. సంజూ శాంసన్ ఎంపికపై నిరాధార ఆరోపణలు చేసినందుకు అతడి తండ్రి శాంసన్ విశ్వనాథన్, మరో ఇద్దరిపై కేసీఏ పరువునష్టం దావా వేయాలని నిర్ణయించింది.

## అక్షరాల రూ.2.37 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు




**న్యూఢిల్లీ-నవభూమి:**ఒక దేశం.. ఒక పన్ను నినాదంతో తెర మీదకు తీసుకొచ్చిన జీఎస్టీ (వస్తుసేవల పన్ను) వసూళ్లు అంతకంతకూ పెరుగుతు న్నాయి. తాజాగా ముగిసిన ఏప్రిల్ జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును క్రియేట్ చేశాయి. గత ఏడాది ఏప్రిల్ తో పోలిస్తే ఏకంగా 12.6 శాతం అధికంగా జీఎస్టీ వసూళ్లు ఉండటం విశేషం. ఈ ఏప్రిల్ లో దేశ వ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు ఏకంగా రూ.2.37 లక్షల కోట్ల భారీ మొత్తం వసూలైంది. ఆసక్తికరమైన అంశం ఏమంటే జీఎస్టీ అమల్లోకి వచ్చిన 2017 జులై ఒకటి నుంచి ఇప్పటివరకు ఒక నెలలో గరిష్ఠంగా వచ్చిన జీఎస్టీ ఆదాయం ఇదే. గత ఏడాది (2024) ఏప్రిల్ లో జీఎస్టీ వసూళు రూ.2.10 లక్షల కోట్లు ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్ లో అదనంగా 27 వేల కోట్ల రూపాయిల పన్ను వసూళ్ల ఆదాయం వచ్చింది. అంతేకాదు.. ఈ ఏప్రిల్ జీఎస్టీ వసూళ్లు.. అంతకు ముందు మార్చితో పోల్చినా భారీగా ఉండటం గమనార్హం. ఈ మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో దేశీయంగా జరిగిన లావాదేవీలపై జీఎస్టీ ఆదాయం 10.7 శాతం పెరిగి రూ.1.9 లక్షల కోట్లు కాగా.. దిగుమతి చేసుకున్న వస్తువులపై జీఎస్టీ 20.8 శాతం పెరుగుదలతో రూ.46,913 కోట్లకు చేరింది. తాజా వసూళ్లపై డెలాయిట్ ఇండియా భాగస్వామి స్పందిస్తూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్లను దాటటం బలమైన ఆర్థిక పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థలోని బలాన్ని జీఎస్టీ వసూళ్లు చాటి చెబుతున్నట్లుగా చెబుతున్నారు.

## పాక్ కు కొత్త స్ట్రోక్: మొన్న సర్జికల్ స్ట్రైక్.. ఇప్పుడు ఫైనాన్షియల్ స్ట్రైక్!

**కరాచీ-నవభూమి:** పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉన్న ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్ లపై నియంత్రణ రేఖను దాటి భారత సైన్యం "సర్జికల్ దాడులు" చేసిన సంగతి తెలిసిందే! ఈ ఘటన 2016 సెప్టెంబర్ 29న జరిగింది! ఉరి ఘటన జరిగినప్పటి నుంచి కసితో రగిలిపోయిన భారత ఆర్మీ.. 2016 సెప్టెంబర్ 28 రాత్రి పీఓకేలో నక్కిన ఉగ్రవాదులపై దాడికి దిగింది! అయితే ఇప్పుడు ఫైనాన్షియల్ స్ట్రైక్ మొదలుపెట్టింది! అవును.. నాడు ఉరి ఘటనకు ప్రతీకారంగా ఇండియన్ ఆర్మీ.. సర్జికల్ స్ట్రైక్ చేసిన సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో తాజాగా పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ ని ప్లాన్ చేస్తోందని అంటున్నారు. దీంతో.. ఏమిటనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే ఆర్థికమాద్యంతో కొట్టుమిట్టాడుతున్న పాక్ ను మరింతగా నలగగొట్టాలని భారత్ భావిస్తోంది. ఈ సమయంలో రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ ని ప్లాన్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్.ఏ.టీ.ఎఫ్) గ్రే లిస్టులోకి పాకిస్థాన్ ను తీసుకొచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎం.ఎఫ్.) నుంచి పాకిస్థాన్ కు అందే 7 బిలియన్ డాలర్ల సహాయంపై ఆందోళనలు వ్యక్తం చేయనుంది. అదే జరిగితే... పాక్ ఇప్పట్లో తేరుకోనట్లే! కారణం... ఈ 7 బిలియన్ డాలర్ల ఐ.ఎం.ఎఫ్. సాయంపైనే పాకిస్థాన్ భవితవ్యం ఆధారపడి ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా జీ-7 దేశాలు కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి. అక్రమ మార్గాల్లో వచ్చే నగదు ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయని.. చాలా వెనుకబడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చే విధంగా ఉంటాయని.. ఇలాంటి పనులను నిరోధించడానికి ఏఫ్.ఏ.టీ.ఎఫ్. ఏర్పాటు చేశారు. పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీన్ని ప్రారంభించాయి. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. అయితే ఈ జీ7 (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, యూ.ఎస్.ఏ.) దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది.

## ఇక శ్రీలంక కొంప 'కొలంబో'నే.. ఇండియాకు గేమ్ ఛేంజర్‌గా ఈ కొత్త ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు..!



**ఆంధ్రప్రదేశ్-నవభూమి:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన రావడానికి ముందు.. ప్రధాని నరేంద్ర మోదీ కేరళ వెళ్లారు. త్రివేంద్రం సమీపంలోని విళింజం పోర్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మన దేశంలో ఇప్పటికే ఎన్నో నౌకాశ్రయాలు ఉన్నాయి. కానీ దేశంలోనే తొలి డీప్ వాటర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్ మాత్రం ఇదే. ఇంటర్నేషనల్ షిప్పింగ్ రూట్‌కు కేవలం 10 నాటికల్ మైళ్ల దూరంలో ఈ పోర్ట్ ఉంది. వాణిజ్య రవాణాలో దుబాయ్, కొలంబో, సింగపూర్ వంటి అంతర్జాతీయ పోర్టులతో పోటీపడే సత్తా దీనికి ఉంది. చైనాకు దగ్గరవుతూ భారత్‌తో సంబంధాలలను శ్రీలంక పక్కనబెడుతోన్న తరుణంలో ఈ పోర్ట్ నిర్మాణం జరగడం గమనార్హం.

**ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు**

మార్గమధ్యంలో సరుకులను ఒక ఓడ నుంచి మరో ఓడలోకి మార్చడానికి ఉపయోగించే పోర్టులను ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టులు అంటారు. ఉదాహరణకు.. ముంబై నుంచి కొన్ని కంటైనర్లను సింగపూర్ చేర్చాలనుకుంటే.. ముంబై నుంచి కార్గో షిప్ కొలంబో దాకా వెళ్తుంది.. అక్కడ ఆ కంటైనర్లను సింగపూర్ వెళ్లే మరో పెద్ద నౌకలోకి ఎక్కిస్తారు. ఇలా దారి మధ్యలో సరుకులు షిప్ మారడాన్ని ట్రాన్షిప్‌మెంట్ అంటారు. %విళింజం పోర్టు భారతదేశానికి వ్యూహాత్మకంగా ఎంతో ముఖ్యమైంది. అంతర్జాతీయ షిప్పింగ్ రూట్‌కు సమీపంలో ఉండటంతో.. భారతదేశం నుంచి రాకపోకలు సాగించే కంటైనర్ షిప్‌లను ఈ పోర్టు ప్రత్యక్షంగా హ్యాండిల్ చేయగలదు. ట్రాన్స్‌షిప్‌మెంట్ కోసం కొలంబో పోర్టుకు వెళ్లాల్సిన అవసరాన్ని ఇది గణనీయంగా తగ్గిస్తుంది.

ఇప్పటివరకు భారత్ నుంచి వచ్చే సుమారు 75 శాతం ట్రాన్స్‌షిప్‌మెంట్ కంటైనర్లు శ్రీలంకలోని కొలంబో పోర్ట్ ద్వారా రవాణా సాగించేవి. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యంతో పాటు మన దేశ ఆదాయానికి గండిపడుతోంది. విళింజం పోర్టు ద్వారా కొలంబోకు వెళ్లే ట్రాఫిక్‌ను చాలా వరకు తగ్గించొచ్చు.

**భారత్‌కు ఏటా రూ.1,850 కోట్లు ఆదా**

30 వేల టన్నుల సామర్థ్యం కలిగిన కార్గో నౌకను 24 గంటలపాటు నిలపడానికి కొలంబో పోర్టులో 21 వేల డాలర్ల వరకు ఛార్జ్ చేస్తుండగా.. విళింజం పోర్టులో 10 వేల డాలర్లు మాత్రమే ఖర్చవుతుంది. విళింజం పోర్టు పరిమిత స్థాయిలో అందుబాటులోకి వచ్చిన దగ్గర్నుంచి కొలంబో పోర్టులో ట్రాన్స్‌షిప్‌మెంట్ తగ్గుతూ వస్తోంది. ఇక ఈ పోర్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. కొలంబో పోర్టుపై తీవ్రంగా ప్రభావం పడే అవకాశం ఉంది. అదే టైంలో భారత్‌కు ఈ పోర్టు ద్వారా భారీ సొమ్ము ఆదా కానుంది దీని వల్ల శ్రీలంక ఆదాయానికి కూడా గండిపడినుంది. భారత్‌కు ఏటా 220 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో దాదాపు రూ.1,850 కోట్లు ఆదా అవుతుంది.శ్రీలంక గత కొంత కాలంగా చైనాకు దగ్గరవుతున్న నేపథ్యంలో.. భారత ప్రభుత్వం కొలంబో పోర్టు మీద ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా కేరళలోఈ విళింజం పోర్టు నిర్మాణాన్ని తెర మీదకు తీసుకొచ్చింది. ఈ పోర్టు నిర్మాణ వ్యయం మొత్తం రూ.20 వేల కోట్లు కాగా.. మొదటి దశలో కేరళ ప్రభుత్వం వాటా 61.5 శాతంగా ఉంది. అదానీ గ్రూప్ 28.9 శాతం నిధులు సమకూరుస్తుండగా.. మిగతా 9.6 శాతం కేంద్రం వాటా.

**రాష్ట్ర ప్రభుత్వ వాటాయే అధికం**

విళింజం పోర్ట్ నిర్మాణ పనులు 2015 డిసెంబర్లో ప్రారంభించి.. 2023 అక్టోబర్ నాటికి తొలి దశ పనులు పూర్తిచేశారు 2024 జూలైలో ట్రయల్ రన్ ప్రారంభమైంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో పోర్ట్‌లో సజావుగా కార్యకలాపాలు సాగించేలా బ్రేక్‌వాటర్‌ను పూర్తిగా కేరళ ప్రభుత్వం నిర్మించింది. విళింజం బ్రేక్‌వాటర్ దేశంలోనే అత్యంత లోతుగా ఉంటుంది. దాదాపు 3 కిలోమీటర్ల పొడవుతో.. 28 మీటర్ల లోతు ఉండే ఈ పోర్టు ఓ గొప్ప ఇంజనీరింగ్ అద్భుతం. శ్రీలంక..అంతర్జాతీయ షిప్పింగ్ మార్గానికి కేవలం 10 నాటికల్ మైళ్ల దూరంలో ఉండటం.. సహజంగానే లోతు ఎక్కువగా ఉండటంతో పెద్ద కార్గో నౌకలను సైతం ఇక్కడ కూడా నిలిపే వీలుంది. భారత్‌కు చేరుకున్న అతిపెద్ద కార్గో నౌక అయిన అతిపెద్ద సరుకు రవాణా నౌకను విళింజం పోర్టులోనే లంగరు వేశారు. ప్రపంచంలోని అతిపెద్ద షిప్పింగ్ కంపెనీ అయిన MSC నిర్వహించే Jade Service రూట్‌లో విళింజం పోర్ట్‌ను చేర్చడం వల్ల ఈ పోర్టు దక్షిణ ఆసియాలో ప్రధాన హబ్‌గా మారుతోంది. 2024 డిసెంబర్లో ట్రయల్ రన్ ప్రారంభమైన నాటి నుంచి 272కు పైగా పెద్ద నౌకలు పోర్టు ద్వారా రాకపోకలు సాగించి.. 5.5 లక్షలకుపైగా కంటైనర్లను తరలించాయి.2025 ప్రారంభంలో విళింజం పోర్ట్.. భారత దక్షిణ, పశ్చిమ తీరాల్లో ఉన్న పోర్టులలో కంటైనర్ కార్గో నిర్వహణలో అగ్రస్థానంలో నిలిచింది. నెలకు 1 లక్ష TEUs (20 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు, 8.5 అడుగుల ఎత్తు ఉండే షిప్పింగ్ కంటైనర్)లకు పైగా నిర్వహించింది.

## 21 ఏళ్లకే 12 మంది భర్తలు..

### ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వరుడు.. చివరికి ఏం జరిగిందంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:**పెళ్లి పేరుతో పదుల సంఖ్యలో మోసాలు.. డబ్బు, నగలతో ఉడాయింపులు.. సినిమాలను తలదన్నే రీతిలో సాగిన ఈ నిత్య పెళ్లికూతురు మోసాల కథ వింటే కళ్లు బైర్లుకమ్మాల్సిందే. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన 21 ఏళ్ల గుల్షానా రియాజ్ ఖాన్ అలియాస్ డాకూ దుల్హన్.. తన గ్యాంగ్‌తో కలిసి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సాగించిన మోసాలు, పెళ్లి తంతులు వెలుగులోకి రావడంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఇక తన మోసాలు వెలుగులోకి వచ్చినా.. ఆమె ఆచూకీ దొరక్కుండా ఉండేందుకు గుల్షానా రకరకాల వేషాలు వేసింది. ఇందు కోసం వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లను ఉపయోగించింది. సినిమా స్టైల్‌లో పెళ్లి చేసుకోవడం ఆ తర్వాత వెంటనే కిడ్నాప్ డ్రామాతో అక్కడి నుంచి డబ్బు, నగలు, ఇతర విలువైన వస్తువులతో పరారీ కావడం ఈ గ్యాంగ్ చేసే పని. అయితే ఇప్పటికి ఆ పాపం పండటంతో పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అయితే తన పేరు, ఊరు, వివరాలు ఏవీ తెలియకుండా ఉండేందుకు.. గుల్షానా రియాజ్ ఖాన్ రకరకాల పేర్లతో పెళ్లిళ్లు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. గుజరాత్‌లో కాజల్‌గా.. హర్యానాలో సీమాగా.. బిహార్‌లో నేహాగా.. ఉత్తర్‌ప్రదేశ్‌లో స్వీటీగా తన పేరు చెప్పుకుంటూ పెళ్లి కోసం వేచి ఉన్న మోస్ట్ వాంటెడ్ బ్యాచ్‌లర్‌లను బుట్టలో వేసుకుని.. పెళ్లి పేరుతో మోసం చేసేది. మరీ ముఖ్యంగా పెళ్లి సంబంధాలు దొరక్క ఇబ్బంది పడుతూ.. ఏజ్ బార్ అయ్యే అమాయక పురుషులే ఈ గుల్షానా టీమ్ టార్గెట్. అలాంటి వారిని లక్ష్యంగా చేసుకుని తన గ్యాంగ్‌తో కలిసి గుల్షానా ఘనంగా పెళ్లి చేసుకుని.. ఆ తర్వాత డబ్బు, బంగారం, విలువైన వస్తువులతో అక్కడి నుంచి ఉడాయించేది.

## అమ్మా.. లేమ్మా.. రోడ్డు ప్రమాదంలో నెత్తురోడిన తల్లితో నాలుగేళ్ల బాలుడు



**న్యూఢిల్లీ-నవభూమి:**బిడ్డ పుట్టినప్పటి నుంచి అల్లారుముద్దుగా పెంచుకుంది. ప్రేమగా గోరు ముద్దలు పెడుతూ.. ప్రతీక్షణం అతడితోనే గడిపింది. నాన్న ఇతర కుటుంబ సభ్యులు కూడా ఎంత ప్రేమ చూపించినా.. ఆ బాలుడు అమ్మ ప్రేమకే దాసుడయ్యాడు. అనుక్షణం ఆమె కొంగు పట్టుకుని తిరుగుతూ.. నడక నేర్చుకున్నాడు. వచ్చీరాని మాటలతోనే అమ్మా అమ్మా అని పిలుస్తుంటే తల్లి కూడా తెగ మురిసిపోయింది. బాబుకు చూస్తుండానే నాలుగేళ్లు రాగా.. అంగన్వాడీలో చేర్పించింది. ప్రతిరోజూ ఆమే దగ్గరుండి బాలుడిని అంగన్వాడీ తీసుకెళ్లడం, మళ్లీ తీసుకురావడం చేస్తోంది.అయితే ఏప్రిల్ 26వ తేదీన శనివారం రోజు కూడా బాలుడిని బడికి తీసుకెళ్లింది. రోడ్డు వైపు నడిపిస్తే బాబుకు ఏమైనా అవుతుందని భయంతో.. తానే రోడ్డు వైపు నడుస్తూ కొడుకుని తీసుకుని వెళ్తోంది. అయితే దురదృష్ట వశాత్తు ఓ కారు ఆమెను ఢీకొట్టగా.. పది అడుగుల దూరంలో ఎగిరి పడింది. ఏమైందో తెలియని బాలుడు అటూ ఇటూ చూడగా.. తల్లి దూరంగా కనిపించింది. దీంతో పరుగున వెళ్లి అమ్మా, అమ్మా అంటూ తల్లిని పిలిచాడు. అప్పటికే తీవ్ర రక్తస్రావమై ఆమె స్పృహ కోల్పోగా.. అది చూసిన బాలుడు మరింత భయపడిపోయాడు. విపరీతంగా ఏడుస్తూ.. లే అమ్మా, లేఅమ్మా అంటూ రోదించాడు. ప్రస్తుం ఈ వీడియో ప్రతీ ఒక్కరి చేత కన్నీళ్లు పెట్టిస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.కేరళలోని మల్లాపురం జిల్లా కొట్టక్కల్‌లోని స్వాగతమాడ్ ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల బదారియాకు నాలుగేళ్లు కుమారుడు ఎమిర్ మహమ్మద్ ఉన్నాడు. ముందు నుంచే కుమారుడు అంటే ఆమెకు అమితమైన ప్రేమ. అతడికి సంబంధించిన ప్రతీ పనిని ఆమే దగ్గరుండి చూసుకునేది. బాలుడు కూడా ప్రతీక్షణం తల్లితోనే ఉంటూ ఆడుకునేవాడు. అయితే ఇటీవలే అతడిని అంగన్వాడీలో చేర్పించింది బదారియా. రోజూ ఆమె దగ్గరుండి బాలుడిని బడికి తీసుకెళ్లడం, తిరిగి తీసుకు రావడం చేస్తోంది. అయితే ఎప్పటిలాగే ఏప్రిల్ 26వ తేదీన కుమారుడిని తీసుకుని బడికి బయలుదేరింది.రోడ్డువైపు తాను నడుస్తూ.. కొడుకును పక్కకు నడిపిస్తూ అంగన్వాడీకి తీసుకెళ్తోంది. బాగా చదువుకోవాలని, అల్లరి చేయకూడదని చెబుతూనే.. వచ్చాకా నీకు అవి చేసిస్తా, ఇవి చేసిస్తానంటూ కుమారుడికి బుద్ధులు నేర్పుతోంది. అయితే క్షణాల్లోనే ఆ రోడ్డుపై ఓ కారు వచ్చి బదారియాను ఢీకొట్టింది. ఆ క్షణంలో ఆమె కుమారుడి చేయిని పట్టుకోకపోవడంతో బాలుడికి ప్రమాదం తప్పినా.. ఆమె మాత్రం 10 అడుగుల దూరంలో ఎగిరిపడింది. ఏం జరిగిందో తెలియని బాలుడుకి పక్కనే ఉండాల్సిన తల్లి ఏమైందో తెలియలేదు. ఈక్రమంలోనే అటూఇటూ చూస్తూ.. తల్లికోసం వెతికాడు. అప్పుడే ఓ పది అడుగుల దూరంలో తల్లి పడిపోవడం కనిపించి పరుగున వెళ్లాడు. అమ్మ దగ్గరకు చేరుకుని అమ్మా.. లే అమ్మా అంటూ పిలిచాడు. కానీ ఆమె ఎంతకూ పలక్కపోవడం, పక్కనే రక్తం కనిపించడంతో బాలుడు మరింత భయపడిపోయాడు. తల్లికి దూరంగా జరిగి గట్టిగా ఏడ్వడం ప్రారంభించాడు. ఆ విషయాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని మహిళను ఆస్పత్రికి తరలించారు. ఆపై పోలీసులకూ సమాచారం అందించగా.. హుటాహుటిన రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకున్నారు. ఆపై సీటీటీవీ ఫుటేజీ సేకరించగా.. ఈ వీడియో వెలుగులోకి వచ్చింది. అయితే దీని ఆధారంగానే పోలీసులు కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడు నిద్రమత్తులో ఉండి కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. ప్రస్తుతం మహిళ పరిస్థితి బాగానే ఉందని.. గాయాలు ఎక్కువే అయినా ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు.

## భారతీయ వ్యక్తిని ఉరితీసిన కువైట్



**న్యూఢిల్లీ-నవభూమి:**కనిపెంచిన తల్లిదండ్రులను బాగా చూసుకోవాలనే ఉద్దేశంతో.. భారత దేశానికి చెందిన ఓ వ్యక్తి కువైట్ వెళ్లాడు. అక్కడే వంట పని చేస్తూ అమ్మా,నాన్నలకు డబ్బులు పంపిస్తున్నాడు. ఇలా చాలా ఏళ్లుగా అక్కడే పని చేస్తుండగా.. తనకు పని ఇచ్చిన యజమానితో గొడవ జరిగింది. దీంతో తీవ్ర కోపోద్రిక్తుడైన అతడు యజమాని భార్యను కత్తితో పొడి చంపాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు కోర్టులో హాజరు పరచగా.. అతడే నిందితుడు అని తేల్చి ఉరిశిక్ష వేశారు. తాజాగా మరణశిక్షను అమలు కూడా చేసి.. మృతదేహాన్ని మాత్రం తల్లిదండ్రుల కోసం ఇండియాకు పంపించారు.గుజరాత్‌లోని కపద్వాంజ్‌కు చెందిన 28 ఏళ్ల ముస్తాకిమ్ భాతియారా.. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లాడు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో వంట పని చేస్తూ.. తల్లిదండ్రులను బాగా చూసుకుంటున్నాడు. మొదట్లో దుబాయ్‌లో ఉద్యోగం చేసిన అతడు ఆ తర్వాత బహ్రెయిన్ వెళ్లాడు. అక్కడ కొన్నేళ్లు పని చేసి గత ఏడేళ్ల కిందట కువైట్ వెళ్లాడు. అయితే రాజస్థాన్‌లోని బన్స్వారాకు చెందిన రెహానా ఖాన్, ముస్తఫా ఖాన్ అనే దంపతులు.. కువైట్‌లోనే సెటిల్ కాగా వారి వద్ద వంట మనిషిగా చేరాడు ముస్తాకిమ్ భాతియారా. అయితే మూడేళ్ల పాటు చక్కగా పని చేస్తూ వారితో కలిసి పోయిన ముస్తాకిమ్ భాతియారాకు.. యజమానితో గొడవలు ప్రారంభం అయ్యాయి.నాలుగేళ్ల క్రితమే ఓ రోజు ఈ గొడవలు మరింత ఎక్కువ కాగా.. యజమాని ముస్తఫా ఖాన్.. వంటవాడైన ముస్తాకిమ్ భాతియారాతో తీవ్రంగా వాదులాడాడు. దీంతో తీవ్ర కోపోద్రిక్తుడు అయిన ముస్తాకిమ్ భాతియారా యజమాని భార్య అయిన రెహానా ఖాన్‌ను కత్తితో పొడిచి హత్య చేశాడు. 2019లో ఈ హత్య జరగ్గా.. అదే రోజు అక్కడి పోలీసులు ముస్తాకిమ్ భాతియారాను అరెస్ట్ చేశారు. 2021లో అతడిని దోషిగా నిర్ధారించిన కోర్టు.. ఉరిశిక్ష వేసింది. అయితే నాలుగేళ్లుగా ఇలా జైల్లోనే మగ్గిపోయిన అతడికి ఏప్రిల్ 28వ తేదీన మరణశిక్ష అమలు చేశారు. ఉరి వేసి చంపిన అనంతరం అతడి మృతదేహాన్ని తల్లిదండ్రుల కోసం స్వగ్రామానికి పంపారు.ఇలా ఏప్రిల్ 28వ తేదీన ఇతడి మృతదేహాన్ని కువైట్ నుంచి ఇండియా పంపగా.. కపద్వాంజ్ చేరుకునే సరికి రెండ్రోజులు పట్టింది. తమను బాగా చూసుకోవాలనే ఉద్దేశంతో ఉపాధి కోసం వెళ్లిన కుమారుడు.. చనిపోయి రావడాన్ని జీర్ణించుకోలేకపోయిన అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అయ్యారు. తమకు తలకొరివి పెట్టాల్సిన సమయంలో అతడికి అంత్యక్రియలు చేయడాన్ని తట్టుకోలేక గుండెలవిసేలా రోదించారు. ఇలా తీవ్ర దుఃఖంతోనే బుధవారం రోజు అతడి అంత్యక్రియలు పూర్తి చేశారు.

## భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు.. ఇక పాక్ పని ఖతమే?



**శ్రీనగర్--నవభూమి:** శ్రీనగర్ లోని పహల్గామ్ సమీపంలో జరిగిన ఇటీవల ఉగ్రదాడుల నేపథ్యంలో భారత్ తీసుకునే చర్యలకు అమెరికా తన పూర్తి మద్దతును పునరు ద్ఘాటించింది. ఉగ్ర వాదంపై పోరులో భారత్‌కు అండగా ఉంటామని ప్రకటించిన అమెరికా, ఈ విషయంలో పాకిస్థాన్ కూడా సహకరిం చాలని సూచించింది. అయితే పరిస్థితి ప్రాంతీయ యుద్ధానికి దారితీయకుండా ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగానే చర్యలుండాలని ఆకాంక్షించింది.అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి బ్రూస్ ఈ మేరకు మాట్లాడుతూ పరిస్థితిని తాము నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. ఇరు దేశాల అధినేతలతో మాట్లాడినట్లు పేర్కొన్న ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అయితే భారత్ ప్రతిస్పందన ఉగ్రవాదులపైనే కేంద్రీకృతమై ఉండాలని, ఇది ప్రాంతీయ స్థాయిలో పెద్ద సంఘర్షణకు దారితీయకూడదని ఆకాంక్షించారు.ఇదే సమయంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా పహల్గామ్ దాడిపై స్పందించారు. దీర్ఘకాల ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయకుండా భారత్ ప్రతిస్పందిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి పాకిస్థాన్ మద్దతు ఇవ్వాలని ఆయన సూచించారు. కొన్నిసార్లు పాకిస్థాన్ భూభాగం నుంచే ఉగ్రదాడులు జరుగుతున్నాయని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ అంశాన్ని పాక్ బాధ్యతగా తీసుకోవాలని వాన్స్ అన్నారు. కాగా పహల్గామ్ దాడి జరిగిన సమయంలో వాన్స్ భారత్ పర్యటనలోనే ఉన్నారు.మొత్తంగా పహల్గామ్ ఉగ్రదాడుల అనంతరం భారత్ వైపు నుంచి వచ్చే ప్రతిస్పందనకు అమెరికా సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అయితే, ఈ చర్యలు కేవలం ఉగ్రవాద నిర్మూలనకు పరిమితం కావాలని, ప్రాంతీయ అస్థిరతకు దారితీయకూడదని ఆకాంక్షించింది. అదే సమయంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో పాకిస్థాన్ తన బాధ్యతను గుర్తించి, భారత్‌కు సహకరించాలని అమెరికా స్పష్టం చేసింది.

**-అమెరికా మద్దతుతో భారత్ పాకిస్తాన్ మీద దాడి చేస్తుందా?**

భారత్ – పాకిస్తాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా సరిహద్దు వివాదాలు .. ఉగ్రవాద సమస్య కారణంగా ఈ రెండు దేశాల మధ్య సైనిక ఘర్షణ ఎప్పుడూ ఒక ఆందోళన కలిగించే విషయమే. ఈ నేపథ్యంలో అమెరికా మద్దతుతో భారత్ పాకిస్తాన్ పై దాడి చేసే అవకాశం ఉందా అనే ప్రశ్న తరచుగా చర్చకు వస్తుంటుంది. ఈ అంశాన్ని అర్థం చేసుకోవడానికి, వివిధ కోణాల నుండి వాస్తవాలను విశ్లేషించాల్సిన అవసరం ఉంది.గత కొన్ని సంవత్సరాలుగా, భారత్ – అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలంగా మారింది. రక్షణ, వాణిజ్యం, సాంకేతికత.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావాన్ని నిరోధించడం వంటి అనేక రంగాలలో రెండు దేశాలు సహకరిస్తున్నాయి. సంయుక్త సైనిక విన్యాసాలు, నిఘా సమాచార పంచుకోవడం, అత్యాధునిక రక్షణ పరికరాల అమ్మకాలు వంటివి ఈ భాగస్వామ్యంలో భాగం. అయితే, ఈ బలమైన సంబంధం అమెరికా భారత్ ను పాకిస్తాన్ పై దాడి చేయడానికి నేరుగా సైనిక మద్దతు ఇస్తుందని అర్థం కాదు. అమెరికా భారత్ ను ఒక ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిగా చూస్తుందే తప్ప, తన సైనిక దళాలను భారత్-పాక్ సంఘర్షణలో నేరుగా పాలుపంచుకునేలా చేయడం అనేది దాని జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండవచ్చు.పాకిస్తాన్ ను అమెరికా పూర్తిగా దూరం చేసుకోదు. అణ్వాయుధాలు కలిగిన దేశం కావడం, ఆఫ్ఘనిస్తాన్ లో స్థిరత్వం, ప్రాంతీయ భద్రత వంటి అంశాలలో పాకిస్తాన్ పాత్ర కీలకమైనది. కాబట్టి, అమెరికా పాకిస్తాన్ ను పూర్తిగా విస్మరించి భారత్ తో కలిసి ఆ దేశంపై దాడికి దిగడం అనేది అసాధ్యమైన విషయం.దక్షిణ ఆసియాలో స్థిరత్వం అమెరికాకు అత్యంత కీలకం. భారత్-పాకిస్తాన్ మధ్య పూర్తిస్థాయి యుద్ధం ఈ ప్రాంతంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. అణు యుద్ధం జరిగితే కలిగే నష్టం ఊహించరానిది. కాబట్టి, అమెరికా ఎప్పుడూ ఈ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి, శాంతి చర్చలకు ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది తప్ప, ఒక దేశం మరొక దేశంపై దాడి చేయడానికి నేరుగా మద్దతు ఇవ్వదు. అమెరికా రక్షణ సహకారం ప్రధానంగా భారత్ స్వీయ-రక్షణ సామర్థ్యాన్ని పెంచడానికి.. ప్రాంతీయ భద్రతా సవాళ్లను (ముఖ్యంగా చైనా నుండి) ఎదుర్కోవడానికి ఉద్దేశించబడింది తప్ప, పాకిస్తాన్ పై దాడి చేయడానికి కాదు.దక్షిణ ఆసియాలో స్థిరత్వం కోరుకునే అమెరికా, యుద్ధాన్ని ప్రోత్సహించకుండా, ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తుంది. భారత్ పరిమిత సైనిక చర్యలు (సర్జికల్ స్ట్రైక్స్ వంటివి) చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, అమెరికా నేరుగా సైనిక మద్దతుతో పూర్తిస్థాయి దాడికి దిగడం ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో అసాధ్యంగా చెప్పొచ్చు.

# నవచిత్ర



## హిట్ 3 హెచ్ డీ ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్.. టెన్షన్ పడుతున్న నిర్మాతలు

ఈ మధ్య సినీ పరిశ్రమకి పైరసీ పెనుభూతంగా మారింది. సినిమా రిలీజ్ అయిందో లేదో మూవీ వెంటనే ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తుంది. నిర్మాతలు ఎంత జాగ్రత్తలు తీసుకున్నా కూడా పైరసీ భూతం నుండి తప్పించుకోలేకపోతున్నారు. పెద్ద సినిమాలతో పాటు మీడియం బడ్జెట్ సినిమాలు కూడా పైరసీకి గురవుతుండడం నిర్మాతలకి కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. అయితే ఈ వారం హిట్ 3 సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా హిట్ సాధించింది. తొలి రోజు హిట్ 3కి బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు వస్తున్నాయి. అయితే హిట్ 3 మంచి టాక్ దక్కించుకోవడంతో నిర్మాతలు ఫుల్ హ్యాపీగా ఉన్నారు.అదే సమయంలో పెద్ద షాక్ తగిలింది. హిట్ 3 థియేటర్లలోకి వచ్చి 24 గంటలైనా గడవక ముందే ఒరిజినల్ ఆడియోతో హెచ్ డీ ప్రింట్ ఆన్‌లైన్‌లో లీకైంది. దీంతో మూవీ టీంతో పాటు నాని ఫ్యాన్స్, సినీ ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ఎన్ని చర్యలు తీసుకున్నా కూడా ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటుండడంతో ప్రభుత్వాలు పైరసీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతానికి దీనిపై చిత్ర నిర్మాతలు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక హిట్ 3 విషయానికి వస్తే ఈ మూవీ మే 1న థియేటర్స్‌లో విడుదలైంది. ఫస్టాఫ్‌లో ఇన్వెస్టిగేషన్‌పై ఫోకస్ చేసి.. సెకండాఫ్‌లో చాలా ఎట్రాక్షన్స్‌తో నింపాడు. చాలా కేమియోలు ఆడియెన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చాయి.ఎప్పటి మాదిరిగానే నాని తన పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టాడు. ఈ సినిమాని చిన్న పిల్లలు ఎందుకు చూడకడదు అని సినిమా ముందుకు చెప్పారో మూవీ చూశాక అర్థమైంది.



## శ్రీనిధి మొత్తానికి కొట్టేసిందిగా..!



హీరోయిన్ గా ఛాన్స్ రావడం ఒక ఎత్తైతే కెరీర్ ని సక్సెస్ పాత్ లో నడిపించడం అనేది చాలా ఇంపార్టెంట్. ఈ క్రమంలో కొందరు భామలు ఎంత ఊపు మీద వచ్చారో అదే ఊపులో బయటకు వెళ్తారు. ఐతే కెరీర్ ని కన్ సిస్టెంట్ సక్సెస్ లను మెయిన్ టైన్ చేయాలంటే చాలా ఫోకస్ గా ఉండాలి. ఒకటి రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇష్టం వచ్చినట్టుగా చేస్తే జనాలు కూడా పట్టించుకోవడం మానేస్తారు. ఫ్లాప్ పడిన తర్వాత ఎప్పుడెప్పుడు సక్సెస్ వస్తుందా అనే హోప్ తో పనిచేస్తుంటారు. పాన్ ఇండియా హిట్ కొట్టినా సరే ఒక ఫ్లాప్ పడితే మాత్రం రిస్క్ లో పడినట్టే. తిరిగి హిట్ కొట్టేదాకా కాస్త కంగారు ఉంటుంది. ఐతే అలాంటి ఒక సందర్భం నుంచి హిట్ తో ట్రాక్ లోకి వచ్చింది శ్రీనిధి శెట్టి. కె.జి.ఎఫ్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ అమ్మడు ఆ సినిమాల్లో క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కె.జి.ఎఫ్ 1, 2 హిట్ తర్వాత వెంటనే ఐదారు ఛాన్స్ లు పట్టేస్తుందని అనుకున్నారు. కానీ అది కుదరలేదు. బహుశా అమ్మడే కావాలని తనకు నచ్చిన కథ కోసం వెయిట్ చేసి ఉండొచ్చు. ఐతే కె.జి.ఎఫ్ తర్వాత ఏరి కోరి చియాన్ విక్రమ్ తో కోబ్రా సినిమా చేసింది శ్రీనిధి శెట్టి. ఆ సినిమా ఫలితం అమ్మడికి షాక్ ఇచ్చింది. సూపర్ హిట్ కథలను వదిలి విక్రం సినిమా అయితే వర్క్ అవుట్ అవుతుంది అనుకున్న అమ్మడికి మైండ్ బ్లాక్ అయ్యింది. అందుకే మళ్లీ డైలమాలో పడింది. ఐతే తెలుగు నుంచి ఇదివరకు వచ్చిన ఛాన్స్ లు కాదన్న ఈ బ్యూటీ సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాకు ఓకే చెప్పింది. ఆ సినిమా టైంలోనే నాని హిట్ 3 కి సెలెక్ట్ అయ్యింది. విచిత్రం ఏంటంటే తెలుసు కదా ఇంకా రిలీజ్ కాలేదు కానీ హిట్ 3 రిలీజై సక్సెస్ టాక్ సొంతం చేసుకుంది. నాని ఈమధ్య ఏ సినిమా చేసినా కూడా అదిరిపోతుంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ 3 అంటూ మరో విధ్వంసం సృష్టించాడు నాని. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శ్రీనిధి శెట్టికి లక్ కలిసి వచ్చింది. మొత్తానికి కోబ్రా తో షాక్ తిన్న శ్రీనిధి హిట్ 3 తో హిట్ ట్రాక్ ఎక్కింది.

## బేబీ నెక్స్ట్ స్టెప్ ఏంటి..?



షార్ట్ ఫిలిమ్స్ తో మెప్పించిన వైష్ణవి చైతన్య ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చింది. బేబీ సినిమాతో అమ్మడు లీడ్ రోల్ ఛాన్స్ అందుకోగా అది కాస్త సూపర్ హిట్ అయ్యింది. బేబీ హిట్ పడటంతో వైష్ణవికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. ఆశీష్ తో లవ్ మీ సినిమా చేసిన అమ్మడు ఆ సినిమా ఫెయిల్ అవ్వడంతో కాస్త కంగారు పడింది. ఐతే సిద్ధుతో జాక్ సినిమా ఒడున పడేస్తుందని భావించగా అది కూడా తుస్సుమన్నది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కిన జాక్ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేసిన వైష్ణవి చైతన్య మరో ఫెయిల్యూర్ సినిమా తన ఖాతాలో వేసుకుంది. లవ్ మీ సినిమా పోయినా జాక్ తనను కాపాడుతుందని భావించిన వైష్ణవి చైతన్యకు పెద్ద షాక్ తగిలినట్టు అయ్యింది. వరుసగా రెండు సినిమాలు నిరాశ పరిస్తే ఎంత పెద్ద స్టార్ హీరోయిన్ కైనా ఛాన్స్ లు రావడం కష్టం అలాంటిది వైష్ణవి చైతన్యకు ఇక మీదట అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. ముఖ్యంగా అమ్మడు ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా అన్నట్టు కాకుండా పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు చేస్తే బెటర్ అని ఆడియన్స్ భావిస్తున్నారు. అలాంటి సినిమాల వల్లే కొన్నాళ్లు కెరీర్ సాఫీగా వెళ్లే ఛాన్స్ ఉంటుంది. అలా కాకుండా అవకాశం రావడమే ఎక్కువ అనుకుంటూ ఏ సినిమా పడితే ఆ సినిమా చేస్తే మాత్రం ఇలానే కెరీర్ బ్రేకులు పడుతూ వస్తుంది. వైష్ణవి చైతన్య నెక్స్ట్ హిట్ పడే వరకు కాస్త జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. సినిమాలు ఎలాగు లేట్ అవుతున్నాయని వైష్ణవి చైతన్య ఈమధ్య సోషల్ మీడియాలో జోరు పెంచింది. తన టీం తో తన ఫోటో షూట్స్ ని ఎప్పటికప్పుడు ట్రెండ్ చేస్తూ ఫాలోవర్స్ ని మెప్పిస్తుంది అమ్మడు. తెలుగు అమ్మాయిగా ముందు యూట్యూబ్ సీరీస్ లు సినిమాల్లో సైడ్ రోల్స్ చేసిన వైష్ణవి చైతన్య బేబీతో మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసినా కూడా ఆ తర్వాత చేసిన రెండు సినిమాలు నిరాశపరచడంతో అమ్మడి నెక్స్ట్ సినిమాలు ఆమె కెరీర్ డిసైడింగ్ ఫ్యాక్టర్స్ గా మారాయి.



బుట్ట బొమ్మ పూజా హెగ్డే టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్ గా కొనసాగింది ఐతే రాధే శ్యాం తర్వాత సడెన్ గా ఆమెకు ఛాన్సులు రాకుండా పోయాయి. తెలుగులో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ కి సినిమాలు చేస్తే వర్క్ అవుట్ అవుతుంది కానీ ఒక్కటంటే ఒక్క ఆఫర్ కూడా ఆమెకు రాలేదు. గుంటూరు కారం సినిమా నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడం కూడా పూజా హెగ్డే తెలుగు ఆఫర్లు రాకపోవడానికి కారణమని అంటారు. ఐతే తెలుగులో పరిస్థితి ఇలా ఉంటే కోలీవుడ్ లో అరకొర అవకాశాలతో నెట్టుకొస్తుంది పూజా హెగ్డే. ఓ పక్క బాలీవుడ్ లో కూడా సినిమాలైతే చేస్తుంది కానీ అక్కడ సక్సెస్ రేటు చాలా తక్కువ ఉంది. సల్మాన్ తో చేసిన సినిమా ఫ్లాప్ అవగా రీసెంట్ గా వచ్చిన షాహిద్ కపూర్ దేవ్ కూడా నిరాశ మిగిల్చింది. నెక్స్ట్ అమ్మడు వరుణ్ ధావన్ తో సినిమాకు రెడీ అవుతుందని తెలిసింది. ఐతే లేటెస్ట్ గా అమ్మడు కోలీవుడ్ హీరో సూర్యతో ఒక సినిమా చేసిన విషయం తెలిసిందే. తమిళ్ లో క్రేజీగా తెరకెక్కిన ఈ సినిమా తెలుగులో కూడా రిలీజైంది. ఐతే ఆ సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న పూజా హెగ్డే తీరా రిజల్ట్

### ఇప్పుడు బుట్ట బొమ్మ పరిస్థితి ఏంటి..?

చూశాక డిజప్పాయింట్ అయ్యింది. సూర్య వింటేజ్ లుక్స్, మాస్ యాక్షన్ ఇవన్నీ ఉన్నా కేవలం కొద్దిమందికి అది కూడా కార్తీక్ సుబ్బరాజ్ స్టైల్ సినిమాలను ఇష్టపడే వారికే ఈ మూవీ నచ్చుతుంది. అందులోనూ పూజా హెగ్డే డీ గ్లామర్ లుక్ ఆమెకు అసలు సూటవ్వలేదు. పూజా బేబీ సినిమాలో ఉంది అంటే గ్లామర్ షో నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది.' అదే ఎక్స్ పెక్టేషన్స్ తో సినిమాకు వెళ్లిన వారు నిరాశ చెందుతున్నారు. పూజా హెగ్డే కూడా ఇక మీదట ఇలాంటి సినిమాలే చేయాలని అనుకుంటున్నా అంటూ చెప్పగా అమ్మడు ఈ సినిమా రిజల్ట్ తో షాక్ అయ్యే ఉంటుంది. కొంతమంది హీరోయిన్స్ డీ గ్లామర్ లుక్, నో మేకప్ లుక్ తో తమ అభినయంతో మెప్పిస్తారు. కానీ పూజా హెగ్డేకి గ్లామర్ పరంగానే క్రేజ్ ఉంది. సో తప్పకుండా అమ్మడు ఈ టైప్ రోల్స్ చేస్తే ఆమె కెరీర్ కి హెల్ప్ అవ్వడం సంగతి అటుంచితే ఉన్న ఇమేజ్ కూడా పోయి అసలు ఏ ఛాన్స్ లు రాకుండా ఉంటాయి. పూజా హెగ్డే మాత్రం ఈసారి తన నటనతో ఆడియన్స్ ని మెప్పిస్తా అని అనుకోగా రియాక్షన్ మాత్రం ఆమెను షాక్ అయ్యేలా చేస్తుందని చెప్పొచ్చు.

## ప్రభాస్ అభిమానులు టెన్షన్ వద్దు.. గుడ్



కల్కి చిత్రం తర్వాత ప్రభాస్ నుండి ఎలాంటి సినిమా రాలేదు. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న రాజాసాబ్ ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటుండగా, ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభాస్ లిస్ట్‌లో ఇప్పుడు చాలానే సినిమాలు ఉన్నాయి. డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్?లో ఓ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ ప్రాజెక్ట్ తర్వాత ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో సలార్ 2, నాగ్ అశ్విన్‌తో కల్కి 2 చేయనున్నాడు. మధ్యలో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లోను ప్రభాస్ ఓ చిత్రం చేయనున్నాడు. స్పిరిట్ అనే టైటిల్‌కి ఈ చిత్రానికి పెట్టారు.సందీప్ రెడ్డి వంగా కొద్ది రోజుల క్రితం యానిమల్ సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు 'యానిమల్' మూవీకి సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' తెరకెక్కనుంది. అయితే, ఈ మూవీ తర్వాతే ప్రభాస్ 'స్పిరిట్' వస్తుందని.. దాని వలన స్పిరిట్ మరింత ఆలస్యం కానుందంటూ ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మూవీ నిర్మాత భూషణ్.. ప్రభాస్ మూవీ షూటింగ్ త్వరలోనే మొదలు కానుందని తెలియజేశారు. 2, 3 నెలల్లోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం అవుతుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 2027లో రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్ తో కలిసి ఓ పవర్ పోలీస్ యాక్షన్ డ్రామాను రూపొందించనున్నారు. ఇందులో ప్రభాస్ పోలీస్ అవతారంలో చాలా పవర్ ఫుల్‌గా కనిపించనున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లాల్సి ఉంది. రాజాసాబ్ తర్వాత ప్రభాస్ స్పిరిట్ సినిమా కాకుండా ప్రశాంత్ వర్మతో చేయబోయే సినిమాలో జాయిన్ అవుతాడని జోరుగా ప్రచారాలు కూడా జరిగాయి. తాజాగా నిర్మాత క్లారిటీతో వీటన్నింటికి చెక్ పడ్డట్టు అయింది. 2027లో స్పిరిట్ సినిమా రిలీజ్ చేస్తామని నిర్మాత భూషన్ కుమార్ ప్రకటనతో ఫ్యాన్స్ మురిసిపోతున్నారు. ప్రస్తుతం ఇటలీలో ఉన్న ప్రభాస్ ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత రాజాసాబ్ మూవీ కంప్లీట్ చేసి ఆ తర్వాత స్పిరిట్ మొదలు పెట్టనున్నట్టు సమాచారం.

## ఆసక్తి కలిగిస్తున్న 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్



ప్రముఖ కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు 'భకాసుర రెస్టారెంట్'. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.%కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్దమైంది.ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్‌ను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది.నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు

## ముంబై సిక్సర్.. రాణించిన రికల్టన్, రోహిత్ రాజస్థాన్ రాయల్స్ ఔట్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్-18లో వరుస విజయాలతో అదరగొడుతున్న ముంబై ఇండియన్స్ మరోసారి సత్తాచాటింది. గురువారం జైపూర్‌లోని సవాయ్‌మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను 117 పరుగుల తేడాతో ఓడించింది. పూర్తి ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో మొదట బ్యాట్‌తో ఆ తర్వాత బంతితోనూ రాణించిన ముంబైకి ఈ సీజన్‌లో ఇది వరుసగా ఆరో విజయం. ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక గెలవాల్సిన పోరులో రాజస్థాన్ సమిష్టిగా విఫలమై ఆడిన 11 మ్యాచ్‌లకు గాను ఎనిమిదింటిలో ఓడి ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. రికెల్టన్ (38 బంతుల్లో 61, 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), రోహిత్ శర్మ (36 బంతుల్లో 53, 9 ఫోర్లు), సూర్యకుమార్ యాదవ్ (23 బంతుల్లో 48 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 48 నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 217/2 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో రాజస్థాన్ 16.1 ఓవర్లలో 117 పరుగులకే కుప్పకూలింది. ముంబై బౌలర్లలో కర్ణ్‌శర్మ(3/23), బౌల్ట్(3/28), బుమ్రా (2/15) రాయల్స్‌ను కుప్పకూల్చారు. లీగ్‌లో 8వ ఓటమితో రాజస్థాన్ అధికారికంగా ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించగా, ముంబై టాప్‌లోకి దూసుకొచ్చింది.

క్యూ కట్టారు..ఛేదనలో రాజస్థాన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ నుంచే ఆటుపోట్లకు గురైంది. ముంబై పేసర్ల జోరుతో రాయల్స్ బ్యాటింగ్ లైనప్ కుదేలైంది. టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్‌లో ఒక్కరంటే ఒక్క బ్యాటర్ కూడా కనీసం 15 బంతులను ఎదుర్కోకుండానే పెవిలియన్‌కు క్యూ కట్టారు. గత మ్యాచ్‌లో సెంచరీతో ఆకట్టుకున్న వైభవ్ సూర్యవంశీ.. దీపక్ చాహర్ తొలి ఓవర్ నాలుగో బంతికి విల్ జాక్స్‌కు క్యాచ్ ఇవ్వడంతో రాయల్స్ వికెట్ల పతనం మొదలైంది. బౌల్ట్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు కొట్టిన జైస్వాల్ (13).. నాలుగో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.


## టీ20ల్లో కొత్త మైలురాయి.. ట్రెంట్ బౌల్ట్ ఖాతాలో 300 వికెట్లు



**జైపూర్-నవభూమి:** ముంబై ఇండియన్స్ పేస్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ టీ20 క్రికెట్‌లో 300 వికెట్లు తీసిన ప్లేయర్‌గా నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆ మైలురాయిని దాటేశాడు. న్యూజిలాండ్‌కు చెందిన బౌల్ట్ కు.. టీ20ల్లో ప్రత్యేక బౌలర్‌గా గుర్తింపు ఉన్నది. పవర్‌ప్లేలో వికెట్ టేకింగ్ మెషీన్‌గా పేరున్నది. ఆర్ఆర్‌తో మ్యాచ్‌లో అతను 28 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీశాడు.ట్రెంట్ బౌల్ట్ ఇప్పటి వరకు 257 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 25.10 సగటుతో అతను 302 వికెట్లు తీసుకున్నాడు. 300 వికెట్లు తీసిన న్యూజిలాండ్ బౌలర్లలో అతను మూడోవాడు. కివీస్ బౌలర్లు టిమ్ సౌథీ 343, ఇష్ సోథీ 310 వికెట్లు తీసుకున్నారు.ప్రస్తుతం ఐపీఎల్‌లో బౌల్ట్ టాప్ ఫామ్‌లో ఉన్నాడు. గత 5 మ్యాచుల్లో అతను 11 వికెట్లు తీసుకున్నాడు. పర్పుల్ క్యాప్ రేసులో మూడవ స్థానంలో ఉన్నాడు. గురువారం జరిగిన మ్యాచ్‌లో ఆర్ఆర్ జట్టు 100 రన్స్ తేడాతో ఓటమి పాలైంది. ఇక ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ముంబై జట్టు ఏడు విజయాలు, నాలుగు ఓటమిలతో టాప్‌లో ఉన్నది. ఆ జట్టుకు14 పాయింట్లు ఉన్నాయి. ఆర్ఆర్ ప్లేఆఫ్ రేసు నుంచి తప్పుకున్నది.

# నవక్రీడ

## ప్రేమలో కొత్త ఇన్నింగ్స్..ప్రియురాలిని పరిచయం చేసిన ధావన్



**న్యూఢిల్లీ-నవభూమి:** శిఖర్ ధావన్...ఈ పేరు వినగానే డాషింగ్ బ్యాటింగ్, గబ్బర్ సింగ్ స్టైల్ సెలబ్రేషన్స్ గుర్తొస్తాయి. కానీ ఇప్పుడు అతని పేరు క్రికెట్ కంటే ఎక్కువగా లవ్ స్టోరీ కారణంగా చర్చల్లో నిలిచాడు. ఇటీవల శిఖర్ తన సోషల్ మీడియా ఖాతాలో సోఫీ షైన్ అనే యువతితో ఒక ఫోటోను షేర్ చేశాడు. ఆ ఫోటోకు క్యాప్షన్‌గా ఒక సింపుల్ హార్ట్ ఎమోజీని యాడ్ చేశాడు. అంతేకాదు మై లవ్ అని పేర్కొన్నాడు. ఇది చూసిన అభిమానులు విషెస్ తెలియజేస్తున్నారు. ఈ పోస్ట్‌తో ఒక్కసారిగా సోషల్ మీడియా హోరెత్తిపోయింది. ఈ క్రమంలో మరికొంత మంది అభిమానులు, నెటిజన్లు ఈ ఫోటో గురించి, సోఫీ షైన్ గురించి వెతకడం మొదలుపెట్టారు.శిఖర్ గర్ల్ ఫ్రెండ్..2025 చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా వైరల్ అయిన ఒక ఫోటోలో శిఖర్ ధావన్ ఒక 'మిస్టరీ ఉమన్'తో కనిపించాడు. ఆ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. అనేక మీడియా సంస్థలు ఆ మహిళ సోఫీ షైన్ అని, ఆమె ఐర్లాండ్‌కు చెందిన యువతి అని పేర్కొన్నాయి. అయితే, శిఖర్ మాత్రం ఈ విషయంపై క్లారిటీ ఇవ్వలేదు. కానీ ఇటీవల ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడిన క్రమంలో కీలక విషయాలను ప్రస్తావించారు. యాంకర్ శిఖర్ గర్ల్‌ఫ్రెండ్ గురించి అడిగినప్పుడు, మొదట అతను సమాధానం చెప్పడానికి సంకోచించాడు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**